ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు

బుధవారం 5 జూన్ 2024





ఎగిరిన పసుపు జెండా..

జిల్లాలో పసుపు జెండా రెపరెపలాడింది. ఫ్యాన్ రెక్కలను జిల్లా ప్రజలు విరిచేసి సైకిల్‌ను ఉరకలెత్తించారు. అధికార పార్టీ అరాచకాలు, అక్రమాలకు చరమగీతం పాడుతూ జిల్లా ప్రజలు కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. ఒకటి కాదు..రెండు కాదు.. జిల్లాలోని ఆరు అసెంబ్లీ స్థానాలలో మూడింట తెలుగుదేశం, ఒక స్థానంలో జనసేన జెండాను ఎగురేశారు. దీంతో ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనకు తెరపడింది. కేవలం రెండు స్థానాలలో మాత్రమే వైసీపీ గెలుపొందింది. అద్భుతమైన ఈ విజయం పట్ల తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నాయి.



- ఫ్యాన్ రెక్కలు విరిచేసిన జనం
- జిల్లాలో ఆరింట నాలుగు స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలుపు
- చరిత్ర తిరగరాసిన జనం
- రాయచోటి, పీలేరు, మదనపల్లెల్లో టీడీపీ, రైల్వేకోడూరులో జనసేన గెలుపు
- రాజంపేట, తంబళ్లపల్లెతో సరిపెట్టుకున్న వైసీపీ
- మిన్నంటిన సంబరాలు
- రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి



అరవ శ్రీధర్
(రైల్వేకోడూరు-జనసేన)





పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి
(తంబళ్లపల్లె - వైసీపీ)

కలకలలో అభిమానుల మధ్య పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

ఈ విజయం కార్యకర్తలకే అంకితం.. : నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

ఈ ఎన్నికల్లో తనకు లభించిన విజయం పూర్తిగా కార్యకర్తలకే చెందుతుందని పీలేరు ఎమ్మెల్యేగా విజయం సాధించిన నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కౌంటింగ్ పూర్తయిన అనంతరం స్వగ్రామం నగిరిపల్లెకు చేరుకున్న ఆయన మాట్లాడుతూ అరాచక పాలన పైన, అక్రమాల పైన తాను నిరంతరం చేసిన పోరాటానికి టీడీపీ కార్యకర్తలు, నాయకులే విజయసారథులని స్పష్టం చేశారు. ఎలాంటి ప్రతిఫలం ఆశించక, కేసులకు భయపడకుండా తనతో నడిచిన వారందరికీ రుణపడి వుంటానని స్పష్టం చేశారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం, సంక్షేమ కార్యక్రమాల్లో అమల్లో బాధ్యత తీసుకుంటూ సేవా భావంతో పనిచేయడమే తన లక్ష్యంగా వివరించారు. తన పైన తన కుటుంబీకుల పైన ప్రజలు చూపించిన ఆదరణ వెలకట్టలేనిదని చెప్పారు. పీలేరు రాజకీయ చరిత్రలో అత్యంత భారీ మెజారిటీని సాధించి పెట్టేందుకు అలుపెరుగని పోరాటం చేసిన వారందరికీ అన్ని విధాలా అండగా నిలబడేందుకు ప్రాధాన్యతనిస్తానని కిశోర్‌కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.



జగన్‌ను ఓటర్లు పంపేశారు..

రాష్ట్రానికి అయిదేళ్లలో జగన్ చేసింది అరాచకం తప్ప అభివృద్ధి ఎక్కడా లేదు. మంచి జరగలేదు. అందుకే ఆయనను ఓటర్లు చీదరించుకున్నారు. అవసరం లేదని ప్రజలు ఇంటికి పంపేశారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చరిష్మాతో రాష్ట్రంలో కూటమి విజయభేరి మోగింది. అలాగే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన తనయుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలు రాజంపేట పార్లమెంటు, మదనపల్లెలో చేసిన అభివృద్ధి ఏమీ లేదు. పుంగనూరు ఓట్లతో కలసి ఎలాగో బయటపడ్డారు. నా విజయాన్ని నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలకు అంకితం చేస్తున్నా.

- ఎం.షాజహాన్‌బాషా, మదనపల్లె ఎమ్మెల్యే



కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్

(రాయచోటి- ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో అనుకున్నట్లుగానే జరిగింది. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రజలు తమ ఓటు రూపంలో చూపించారు. వైసీపీ దిమ్మ తిరిగే షాక్ ఇచ్చి ఫ్యాన్ రెక్కలు ఊడగొట్టారు. పీలేరు నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి తన సమీప ప్రత్యర్థి చింతల రామచంద్రారెడ్డిపైన 25,081 మెజార్టీతో గెలుపొందారు. పోలైన మొత్తం 1,93,741 ఓట్లలో నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి 2446 పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి 1,05,582 ఓట్లు సాధించారు. వైసీపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి 1003 పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి 80,501 సాధించారు. నోటాకు 1869 ఓట్లు వచ్చాయి. రాజంపేట నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథరెడ్డి 7016 ఓట్లతో సమీప టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంపైన గెలిచారు. పోలైన మొత్తం 1,81,823 ఓట్లలో 863 పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి 92,609 సాధించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం 1809 పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి 85,593 ఓట్లు సాధించారు. ఇక్కడ నోటా కింద 1605 ఓట్లు వచ్చాయి. రైల్వేకోడూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ 11,101 ఓట్లతో వైసీపీ అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులపైన గెలుపొందారు. పోలైన మొత్తం 1,52,366 ఓట్లలో 893 పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి 78,594 ఓట్లు సాధించారు. వైసీపీ అభ్యర్థి పోస్టల్ ఓట్లు 1439తో కలిపి 67,493 ఓట్లు సాధించారు. ఇక్కడ నోటాకు 1112 ఓట్లు వచ్చాయి.

తంబళ్లపల్లె నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తన సమీప టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డిపైన 10,103 ఓట్లతో గెలుపొందారు. పోలైన 1,85,482 ఓట్లలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 720 కలుపుకుని 94,856 ఓట్లు సాధించారు. జయచంద్రారెడ్డి 1086 పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి 85,119 ఓట్లు సాధించారు. ఇక్కడ నోటా కింద 2384 ఓట్లు పోలయ్యాయి. రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి వైసీపీ అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డిపైన 2495 ఓట్లతో విజయం సాధించారు. ఇక్కడ వరసగా నాలుగు పర్యాయాలు గెలిచిన శ్రీకాంత్ రెడ్డిని మట్టి కరిపించారు. మొదటి రౌండు నుంచి నువ్వా నేనా అని సాగిన ఈ పోరులో చివరికి రాంప్రసాద్‌రెడ్డిని విజయలక్ష్మి వరించింది. పోలైన మొత్తం 1,96,800 ఓట్లలో 2089 పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి రాంప్రసాద్‌రెడ్డి 95,925 ఓట్లు సాధించారు. 949 పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో శ్రీకాంత్‌రెడ్డి 93,430 ఓట్లు సాధించారు. నోటా కు 1578 మంది ఓటేశారు. మదనపల్లె నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి షాజహాన్‌బాష వైసీపీ అభ్యర్థి నిస్సార్ అహ్మద్‌ను 5500 ఓట్ల తేడాతో ఓడించారు. పోలైన మొత్తం 1,99,616 ఓట్లలో షాజహాన్‌బాష 97,980 ఓట్లు సాధించారు. నిస్సార్ అహ్మద్ 92,471 ఓట్లు సాధించారు. నోటాకు 1759 మంది ఓటు వేశారు.

అంబరాన్నంటిన సంబరాలు

ఐదు సంవత్సరాల అరాచక వైసీపీ పాలనకు చరమగీతం పాడుతూ రాష్ట్రంలో 164 సీట్లు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి సాధించిన ఈ అద్భుత విజయంతో ఊరూవాడల్లో సంబరాలు అంబరాన్ని తాకాయి. ఎన్నికల సంఘం ఆంక్షలు ఉన్నప్పటికీ దాదాపు ప్రతి పల్లె, వీధిలోనూ జనం బాణాసంచా పేలుస్తూ.. స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వెల్లువెత్తిన ఈ సునామిలో వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్ల సైతం ఓటమిని చవిచూశారు. రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందారు. అప్పటి నుంచి 2012 ఉప ఎన్నిక, 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. అయితే రాయచోటి ప్రజలు ఈసారి తిరస్కరించారు. మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డికి పట్టం కట్టారు. అదేవిధంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోనూ.. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన కొరముట్ల శ్రీనివాసులు 2012 ఉప ఎన్నికలో గెలుపొందారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. ఇప్పుడు అక్కడి ప్రజలు జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌ను గెలిపించారు. పీలేరు నియోజకవర్గంలో నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి 25 వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందారు. ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నారని స్పష్టంగా తేలిపోయింది.

తొలి రౌండు నుంచే తెలుగుదేశం జోరు

జిల్లా కేంద్రంలోని శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు మొదలైంది. గెలుపొందిన నాలుగు నియోజకవర్గాలలో తొలి రౌండు నుంచే తెలుగుదేశం పార్టీ జోరు కనిపించింది. ప్రతి రౌండులోనూ మెజార్టీ కొనసాగుతూనే వచ్చింది. తంబళ్లపల్లె నియోజకవర్గంలో సైతం మొదటి ఐదు రౌండ్లు తెలుగుదేశం పార్టీ మెజార్టీ కొనసాగింది. ఏ దశలోనూ అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోలుకోలేదు. పోస్టల్ బ్యాలెట్ల నుంచి ఈవీఎంలలోనూ.. టీడీపీ. జనసేనలు జోరు కొనసాగించాయి. పార్లమెంటు స్థానంలో మాత్రం అధికార వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి మిథున్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిపైన తన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తున్నారు.

రాజంపేట పార్లమెంట్‌లో మిథున్‌రెడ్డి విజయం

రాజంపేట పార్లమెంటు స్థానానికి ఓట్ల లెక్కింపులో అధికార వైసీపీ, బీజేపీల మధ్య పోరు హోరాహోరీగా సాగింది. చివరకు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి 76071 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మిథున్‌రెడ్డి 2 లక్షల మెజార్టీ సాధించారు. అయితే ఈసారి మిథున్‌రెడ్డికి ప్రత్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి బరిలో నిలిచారు. దీంతో ఇరువురి మధ్య పోటీ రసవత్తరంగా సాగింది. తొలి రౌండు నుంచి కిరణ్‌కుమార్‌రెడ్డి గట్టి పోటీ ఇచ్చారు. కొన్ని రౌండ్లలో కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధిక్యత ప్రదర్శించారు. మిథున్‌రెడ్డికి మొత్తం 6,44,844 ఓట్లు రాగా నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి 5,68,773 ఓట్లు వచ్చాయి. దీంతో మిథున్‌రెడ్డి 76,071 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు.



మదనపల్లెలో తెలుగుతమ్ముళ్ల సంబరాలు



చంద్రబాబుకు వేమన సతీష్ శుభాకాంక్షలు

రాజంపేట, జూన్ 4 : సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయాన్ని సాధించిన సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడును మంగళవారం కలిసి తానా మాజీ అధ్యక్షుడు వేమన సతీష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు ఇంత భారీ విజయాన్ని చూడలేదని, చంద్రబాబు హయాంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

ఐదేళ్లలో ఎంత తేడా ?

- అప్పట్లో అన్నీ వైసీపీకే!
- నేడు కూటమికే జనం జేజేలు



(రాయచోటి-ఆంధ్రజ్యోతి): ఓడలు బండ్లు.. బండ్లు ఓడలు కావడం అంటే ఇదేనేమో? ఐదేళ్ల కిందట జిల్లాలోని అన్ని స్థానాలూ అధికార వైసీపీ కైవసం చేసుకుంది. తంబళ్లపల్లె, మదనపల్లె, పీలేరు, రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు అన్ని స్థానాల్లోనూ.. వైసీపీ అభ్యర్థులు బ్రహ్మాండమైన మెజార్టీతో గెలుపొందారు. ఈ ప్రభావంతో స్థానిక సంస్థల ఎన్నికల సంగతి సరేసరి. జిల్లాలోని దాదాపు అన్ని ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాలనూ వైసీపీ ఏకగ్రీవం చేసుకుంది. మున్సిపాలిటీలను ఏకగ్రీవాలుగానే చేజిక్కించుకుంది. సర్పంచ్ స్థానాలనూ కైవసం చేసుకుంది. దీంతో జిల్లాలో వైసీపీకి అడ్డే లేకుండా పోయింది. దీంతో గత ఐదేళ్లలో వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు అవినీతి, అక్రమాలకు తెర లేపారు. ఇసుకను అక్రమంగా పక్కరాష్ట్రాలకు తరలించి వందల కోట్లు జేబుల్లో వేసుకున్నారు. పేదల భూమలు ఆక్రమించారు. వందల ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేశారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలపై ఉక్కుపాదం మోపారు. అక్రమ కేసులతో జైలుపాలు చేశారు. అవినీతి, అక్రమాలను ప్రశ్నించిన వారిపైన దాడులకు తెగపడ్డారు. ఎవరైతే బాధితులు ఉంటారో వారిపైనే అక్రమ కేసులు బనాయించారు. జిల్లాలో వందల సంఖ్యలో ఎస్సీ, ఎస్టీ కేసులు, హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. నవరత్నాల పేరుతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో కూడా లబ్ధిదారుల ఎంపికలో ప్రజలను మభ్యపెట్టారు. కరెంటు బిల్లులు ఎక్కువగా వచ్చాయనో..? కార్లు ఉన్నాయనో?. సొంత ఇల్లు ఉందనో? కారణంతో.. అమ్మఒడి, పెన్షన్లు వంటి వాటికి అర్హులను దూరం చేశారు. 50 ఇళ్లకు ఒక వలంటీరును పెట్టి ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించారు. ఉద్యోగులను నానా ఇబ్బందులకు గురి చేశారు. అక్రమ కేసులు బనాయించి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును 53 రోజుల పాటు జైలులో నిర్బంధించారు. యువగళం పేరిట నారా లోకేశ్ చేపట్టిన పాదయాత్రకు అడుగడుగునా ఆటంకాలు కల్గించారు. వీటన్నింటి నేపథ్యంలో ప్రజల్లో అధికార పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన వైసీపీ నాయకులను పలు చోట్ల నిలదీశారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి బ్రహ్మరథం పట్టారు. ప్రచారానికి వచ్చిన కూటమి నాయకులకు సాదర స్వాగతం పలికారు. అధికార పార్టీ ఓటుకు ఎంత డబ్బు పంచినా.. డబ్బు తీసుకున్నప్పటికీ కూటమికే జై కొట్టారు. కొత్త చరిత్రను రాస్తూ జిల్లాలోని ఆరు అసెంబ్లీ స్థానాలలో నాలుగింటిలో కూటమికి పట్టం కట్టారు.

రైల్వేకోడూరును కానుకగా ఇస్తామని చెప్పి ఇచ్చాం..

మొదటి నుంచి చెప్పిన విధంగానే రైల్వేకోడూరులో విజయం సాధించి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లకు బహుమతిగా ఇస్తామని హామీ ఇచ్చి నేరవేర్చుకున్నామని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీడీపీ రైల్వేకోడూరు ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డిలు తెలిపారు. మంగళవారం ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో దాడులు, పన్నులు, దౌర్జన్యాలు, ప్రతిపక్షాలపై కేసులు, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు తదితరవి జరిగాయని దీంతో ప్రజలు విసుగు చెందారన్నారు. రైల్వేకోడూరులో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ విజయానికి ఐదు మండలాలకు చెందిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అందరూ చేసిన కృషికి ఫలితంగా విజయం సాధించామని తెలిపారు. ప్రజా తీర్పునకు లోబడి రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని పోతామన్నారు. ప్రజలకు తప్పకుండా రుణం తీర్చుకునే అవకాశం కల్పించారని, రైల్వేకోడూరును అభివృద్ధి పథంలోకి తీసుకునిపోతామని తెలిపారు. రైల్వేకోడూరు జనసేన అడ్డాగా మారిందన్నారు.

- అరవ శ్రీధర్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే



మీడియాతో మాట్లాడుతున్న రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి

ఇది ప్రజల విజయం..

రాయచోటిలో తెలుగుదేశం పార్టీ విజయం నాది కాదు. ఇది నియోజకవర్గ ప్రజలదని విజయం సాధించిన టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. విజయం సాధించి కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ నా విజయానికి సహకరించిన రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నా విజయంలో ముఖ్య కారకులైన ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. గత ఐదు సంవత్సరాల్లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులను రాచి రంపాన పెట్టిందని, అందుకే వారు మంచి పాలన కోసం తెలుగుదేశం పార్టీని ఆదరించారని చెప్పారు. ఉద్యోగులు చేసిన మేలును నేను ఎప్పటికీ మరిచిపోనని, నేను అసెంబ్లీకి వెళ్లిన మొదటి రోజు ఉద్యోగస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధితో పాటు రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు మరో 20 సంవత్సరాల పాటు పార్టీ బలంగా ఉండేలా పనిచేస్తానని తెలిపారు.

- మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే



డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిలో టీడీపీ జెండా రెపరెపలు



- మండిపల్లి విజయంతో వాడవాడలా సంబరాలు

రాయచోటిటౌన్, జూన్ 4: గత నాలుగు పర్యాయాలుగా (2009 నుండి 2024) వరకు ఓటమి ఎరుగని రాయచోటి నియోజకవర్గ వైసీపీ కంచుకోటను టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బద్దలు కొట్టారు. 2024 సార్వత్రిక ఎన్నికలు మే 13న జరుగగా ఆ ఎన్నికల కౌంటింగ్ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంలోని 2 లక్షల 55 వేల 168 ఓట్లకు గానూ ఒక లక్షా 97 వేల 463 ఓట్లు పోలయ్యాయి. అందులో 96 వేల 426 పురుషుల ఓట్లు పోలు కాగా, ఒక లక్షా 1031 మహిళా ఓట్లు పోలయ్యాయి. ఈ ఓట్ల లెక్కింపుకు గానూ జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో మంళవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు జరిగిన 21 రౌండ్ల కౌంటింగ్‌లో ప్రారంభం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి లక్కిరెడ్డిపల్లె, రామాపురం, రాయచోటిటౌన్, రాయచోటిరూరల్ ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపు సందర్భంగా సుమారు 7 వేలు పైచిలుకు మెజారీతో కొనసాగారు. అయితే మధ్యాహ్నం అనంతరం గాలివీడు, చిన్నమండెం, సంబేపల్లె మండలాల ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే శ్రీకాంత్‌రెడ్డి మెజార్టీ క్రమేణా తగ్గుతూ 20వ రౌండు పూర్తి అయ్యేసరికి టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి 871 ఓట్లతో ఆధిక్యంలోకి వచ్చారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపు చేపట్టడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డికి 941 ఓట్లు రాగా ఉద్యోగస్తులంతా అత్యధికంగా 2089 మంది టీడీపీ అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి వైపు మొగ్గుచూపారు. దీంతో కౌంటింగ్ పూర్తయ్యే సరికి 2655 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.
ప్రారంభం నుంచి అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన కౌంటింగ్ ప్రక్రియలో అటు అభ్యర్థులతో పాటు ఇటు ఏజెంట్లకు నరాలు తెగిపోయేంత టెన్షన్‌లో కౌంటింగ్ ప్రక్రియ ముగిసింది. చివరికి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విజయం సాధించడంతో ఒక్కసారిగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఏజెంట్లు, అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు. దీంతో రాయచోటి పట్టణంతో పాటు మండల పరిధిలో వాడవాడలా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చుతూ కేక్ కటింగులు చేసి సంబరాలు చేసుకున్నారు.

ఇది ప్రజల విజయం: మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిలో తెలుగుదేశం పార్టీ విజయం నాది కాదు. ఇది నియోజకవర్గ ప్రజలందరిది అని సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. కౌంటింగ్ అనంతరం విజయం సాధించి కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తన విజయంలో ముఖ్య కారకులైన ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాచి రంపాన పెట్టించిందని, అందుకే వారు మంచి పాలన కోసం టీడీపీని ఆదరించారని చెప్పారు. ఉద్యోగులు చేసిన మేలును తాను ఎప్పటికీ మరిచిపోనని, తాను అసెంబ్లీకి వెళ్లిన మొదటి రోజు ఉద్యోగస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధితో పాటు రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు మరో 20 సంవత్సరాల పాటు పార్టీ బలంగా ఉండేలా పని చేస్తానన్నారు.



గెలుపు అనంతరం రాయచోటి పురవీధుల్లో విజయోత్సవ ర్యాలీలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి





ప్రభంజనం

వైసీపీ కోట బద్దలు

- కూటమి నాయకులు, కార్యకర్తల సమష్టి కృషితో జనసేన అభ్యర్థి గెలుపు
- సంబరాలు జరుపుకున్న కూటమి శ్రేణులు
- చివరి రౌండ్ ఉండగానే ఓట్ల లెక్కింపు కేంద్రం నుంచి వెనుదిరిగిన కొరముట్ల



రైల్వేకోడూరులో సంబరాలు జరుపుకుంటున్న కూటమి శ్రేణులు

రైల్వేకోడూరు, జూన్ 4: రైల్వేకోడూరు వైసీపీ కోటను కూటమి నేతలు బద్దలు కొట్టారు. మంగళవారం జిల్లా కేంద్రమైన రాయచోటిలో జరిగిన ఓట్ల లెక్కింపులో కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ స్థానిక ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసు లుపై ఘన విజయం సాధించారు. దీంతో కూటమి నాయకులు, కార్య కర్తలు ప్రతి గ్రామీణ ప్రాంతంలోనూ సంబరాలు జరుపుకున్నారు. 1983 నుంచి రైల్వేకోడూరు ఎస్సీ నియోజక వర్గంలో టీడీపీ విజయం సాధిస్తూ వచ్చింది. 2004 నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున రెండు సార్లు కొరముట్ల గెలిచారు. తర్వాత 2012లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంతో ఉప ఎన్నికలు జరిగాయి. అప్పుడు వైసీపీ తరఫున పోటీ చేసిన కొరముట్ల శ్రీనివాసులు మళ్లీ విజయం సాధించారు. 2014, 2019లో జరిగిన ఎన్నికల్లోనూ వైసీపీయే గెలిచింది.

ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకోవడంతో వైసీపీ కోటలు బద్దలు అయి జనసేన రికార్డు కొట్టింది. కూటమి నాయకులు, కార్యకర్తల సమష్టి కృషితో జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ విజయం సాధించారు. రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు మండలాలలో ఎక్కడ జనసేనకు మెజార్టీ తగ్గకుండా ముందుకు సాగింది. రైల్వేకోడూరులో కొత్తగా టీడీపీకి ఇన్‌ఛార్జ్ పదవి చేపట్టిన ముక్కా రూపానందరెడ్డి తనదైన శైలిలో నియోజకవర్గంలో అందరిని కలుపుకుని విజయానికి కారణమయ్యారు. అదే కాకుండా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథనాయుడు, జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలసికట్టుగా పని చేయడంతో విజయం సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు వన్‌సైడు కావడంతో వైసీపీకి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. అహంకారానికి సామరస్య ధోరణికి మధ్య జరిగిన ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకోవడంతో వైసీపీ కోటలు బీటలు వారాయి. రైల్వేకోడూరులో వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన దాడులు, దౌర్జన్యాలు, భూ ఆక్రమణలు, కేసులు తదితర కారణాలతో వైసీపీ ఓటమికి కారణాలుగా స్పష్టంగా కనిపిస్తున్నాయి. అన్ని వర్గాల వారు కూటమికే తమ ఓట్లను వేయడంతో అరవ శ్రీధర్ గెలుపు సులభంగా మారింది. అదే కాకుండా 2004 నుంచి రైల్వేకోడూరులో టీడీపీ ఓటమి చవి చూసింది. ఈ సారి టీడీపీకి కాకుండా జనసేనకు కూటమి బలపరిచి టిక్కెట్టు ఇచ్చింది. 2004 నుంచి పెనగలూరు మండలం రైల్వేకోడూరులో చేరడంతో ఇటు కాంగ్రెస్‌కు అటు వైసీపీకి కలసి వచ్చింది. అయితే ప్రస్తుత ఎన్నికల్లో పెనగలూరుతో సహా వైసీపీని బోల్తా కొట్టించింది. కంచుకోటగా ఉన్న ఓబులవారిపల్లె, పుల్లంపేటల్లో కూడా వైసీపీకి చుక్కెదురైంది. చిట్వేలి మండలంలో కూడా ఎప్పుడు కాంగ్రెస్, వైసీపీలకు మెజార్టీ వచ్చేది. ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీని ఓడించేందుకు సిద్ధపడింది. రైల్వేకోడూరు మండలం గతంలో అటు ఇటుగా ఉన్నా ఈ సారి ఎన్నికల్లో ఏకంగా కూటమికే బలం చేకూర్చింది. నియోజకవర్గం ఓట్ల లెక్కింపులో 18 రౌండ్లు ఉండగా 17వ రౌండుకే తాను ఓడిపోతున్నానని తెలుసుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసులు ఓట్ల లెక్కింపు కేంద్రం నుంచి తిరుగుపయనం పట్టారు. కాగా కూటమి నేతలు సంబరాల్లో మునిగిపోయారు. ఇదిలా ఉండగా కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి శ్రీధర్‌కు ముక్కావారిపల్లె సర్పంచ్ పదవి మొదటగా లభించింది. బీటెక్ చదువుకున్నా రాజకీయాల్లోకి రూపానందరెడ్డి ఆశీస్సులతో వచ్చారు. తర్వాత రైల్వేకోడూరు జనసేన పార్టీ అభ్యర్థిగా టిక్కెట్టు లభించింది. దీంతో ఎమ్మెల్యేగా విజయం సాధించారు.రూపానందరెడ్డి వ్యూహం ఫలించడం అన్ని సామాజిక వర్గాలు కూడగట్టుకుని పనిచేయడంతో గెలుపు సాధ్యమైందని కూటమి శ్రేణులు భావిస్తున్నారు.



చివరి రౌండు ఉండగానే ఓట్ల లెక్కింపు కేంద్రం నుంచి వెళ్లిపోతున్న వైసీపీ కోడూరు అభ్యర్థి శ్రీనివాసులు

పీలేరులో టీడీపీ చింత(ల) తీరింది!

- పాతికేళ్ల తరువాత సైకిల్‌కు పట్టం కట్టిన పీలేరు ప్రజలు
- టీడీపీని విజయతీరాలకు చేర్చిన నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి
- పీలేరులో అంబరాన్నంటిన సంబరాలు

పీలేరు, జూన్ 4: విజయం కోసం పాతికేళ్లుగా ఎదురు చూసిన పీలేరు టీడీపీ శ్రేణుల నిరీక్షణకు మంగళవారం మధుర ప్రతిఫలం లభించింది. పాతికేళ్ల నిరీక్షణకు తగ్గట్లుగా వారి నాయకుడు, పీలేరు టీడీపీ అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సరిగ్గా పాతిక వేల మెజార్టీతో గెలుపొందారు. అటు పాత వాయల్పాడు నియోజకవర్గంలోనూ, ఇటు పాత పీలేరు నియోజకవర్గంలోనూ 1994 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. ఆ తరువాత జరిగిన 1999, 2004, 2009, 2014, 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు పరాజయం పాలయ్యారు. వరుస పరాజయాలతో తీవ్రమైన అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొన్న శ్రేణులకు తనివితీరా స్వాంతన లభించేలా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి మంగళవారం సైకిల్‌ను విజయతీరాలకు చేర్చారు. రాయచోటిలో మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో పోస్టల్ బ్యాలెట్ల నుంచి చివరి రౌండు లెక్కింపు వరకు ఆధిపత్యం ప్రదర్శించిన కిశోర్‌కుమార్‌రెడ్డి తన చిరకాల ప్రత్యర్థి అయిన చింతల రామచంద్రారెడ్డిపై 25,081 ఓట్ల మెజార్టీతో విజయబావుటా ఎగురవేశారు. దీంతో మంగళవారం సాయంత్రం నుంచి పీలేరు నియోజకవర్గమంతటా టీడీపీ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. ఎన్నికల సంఘం నిబంధనలు, పోలీసుల ఆంక్షలను తోసిరాజని మరీ సంబరాలు చేసుకున్నారు. తమ అభిమాన నేత గెలవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

తొలి రౌండు నుంచి కిశోర్ ఆధిక్యం

పీలేరు అసెంబ్లీకి మే 13న జరిగిన పోలింగ్‌లో నియోజకవర్గంలోని 1,90,212 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆ ఓట్ల లెక్కింపు కోసం అధికారులు 21 రౌండ్ల పోలింగ్‌ను నిర్దేశించారు. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, తన ప్రత్యర్థి చింతల రామచంద్రారెడ్డిపై మొదటి రౌండు నుంచి ఆధిక్యం ప్రదర్శిస్తూ వచ్చారు. తొలి రౌండులో 1945 ఓట్ల మెజారిటీ సాధించిన ఆయన రౌండు రౌండుకూ తన మెజార్టీని పెంచుకుంటూ ఆఖరి రౌండు ముగిసే సమయానికి 23,638 మెజార్టీ సాధించారు. కౌంటింగ్ జరిగిన 21 రౌండ్లలోనూ ఆయన ఎక్కడా వెనుకంజ వేయలేదు. దీంతో ఆయన విజయం గతంలో ఆంధ్రజ్యోతి చెప్పినట్లు నల్లేరుపై నడకలా సాగిపోయింది.





విలేకర్లతో మాట్లాడుతున్న కిశోర్‌కుమార్‌రెడ్డి, (ఇన్‌సెట్లో) కిశోర్‌కు హారతి ఇస్తున్న దృశ్యం

పోస్టల్ బ్యాలెట్లలోనూ టీడీపీ హవా

పోస్టల్ బ్యాలెట్‌లలోనూ సైకిల్ హవా కొనసాగింది. పీలేరు నియోజకవర్గంలో 3509 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. వారిలో 2446 మంది సైకిల్‌ను ఆదరించగా 1003 మంది వైసీపీకి వేశారు. దీంతో వాటిలో కూడా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి 1443 ఓట్ల మెజార్టీ సాధించారు. 60 ఓట్లు చెల్లకుండా పోయాయి.

నోటాకు 1857 ఓట్లు

పీలేరు అసెంబ్లీకి జరిగిన లెక్కింపులో 1857 మంది తమకు ఎన్నికల్లో నిలబడిన ఏ అభ్యర్థి నచ్చలేదని తీర్పునిచ్చారు. వారందరూ నోటాకు ఓటు వేశారు. కౌంటింగ్‌లోని 7వ రౌండులో అత్యధికంగా నోటాకు 148 ఓట్లు పడగా అత్యల్పంగా 17వ రౌండులో 50 ఓట్లు పడ్డాయి.

మూడో ప్రయత్నంలో విజయం

గడిచిన రెండు ఎన్నికల్లో చింతల చేతిలో పరాజయం పాలైన నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, ముచ్చటగా మూడవ సారి పోటీపడి ఈ ఎన్నికల్లో ఆయనపై విజయం సాధించారు. 2014లో తొలిసారిగా ఎన్నికల బరిలో నిలిచిన కిశోర్, ఆ ఎన్నికల్లో 15,500 ఓట్ల తేడాతో, 2019 ఎన్నికల్లో 6,500 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఆ లెక్కలన్నింటినీ సరిచేస్తూ మంగళవారం కిశోర్‌కుమార్‌రెడ్డి 25,081 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ కిశోర్‌కు ప్రజల నుంచి ఆదరణ లభించింది. చివరకు చింతల రామచంద్రారెడ్డి స్వంత మండలం వాల్మీకిపురంలోనూ కిశోర్ ఆధిక్యత ప్రదర్శించారు. తన స్వంత మండలమైన కలికిరిలో కిశోర్ తన పట్టును గణనీయంగా పెంచుకున్నారు. కలికిరిలో కిశోర్‌కు సుమారు 10 వేల మెజారిటీ లభించింది. ఇక కలకడ, గుర్రంకొండ, కేవీపల్లె, పీలేరు మండలాల ప్రజలు కూడా కిశోర్‌ను ఆదరించారు. గత రెండు ఎన్నికల్లో ఓడిపోయాడన్న సానుభూతి, ప్రభుత్వ వ్యతిరేకత, వైసీపీ నాయకుల భూకబ్జాలు, దౌర్జన్యాలపై ఆయన పోరాడిన తీరుతో కిశోర్‌పై ప్రజల్లో ఎన్నికల ముందు నుంచే పాజిటివ్ టాక్ ప్రారంభమై దాని పర్యావసానం ఓట్ల రూపంలో ప్రతిఫలించింది.

మదనపల్లెలో షాజహాన్‌బాషా విజయం

- అసెంబ్లీ చరిత్రలో రెండుసార్లు ఎమ్మెల్యేగా..
- మదనపల్లెలో ఎన్నికైన.. మూడో వ్యక్తిగా రికార్డు



మదనపల్లె, జూన్ 4: మదనపల్లె ఉమ్మడి అభ్యర్థి ఎం.షాజహాన్‌బాషా విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఎస్.నిసార్‌అహ్మద్‌పై 5509 ఓట్ల మెజార్టీతో అనూహ్య రీతిలో ఎమ్మెల్యే స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఇందులో షాజహాన్‌బాషాకు 97,980 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి నిసార్ అహ్మద్‌కు 92,471 ఓట్లు పోలయ్యాయి. మొదటి నుంచి హోరాహోరీగా సాగిన పోటీలో చివరకు విజయం షాజహాన్‌బాషానే వరించింది. దీంతో ఆయన రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం మదనపల్లె చరిత్రలో మూడో వ్యక్తిగా చెప్పాలి. నియోజకవర్గం ఏర్పడిన 1952 నుంచి ఇప్పటి 2024 వరకూ 16 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇందులో ముఖ్యంగా ఇప్పటి వరకు 1952, 1962లలో సీపీఐ నుంచి దొడ్డా సీతారామయ్య, 1967, 1972లలో కాంగ్రెస్ నుంచి గట్టు నరసింగారావులు విజయం సాధించారు. ఆ తర్వాత 2009 వరకూ ఎవరూ రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నిక కాలేదు. అనంతరం 2009లో కాంగ్రెస్ నుంచి ఎం.షాజహాన్‌బాషా ఎన్నిక కాగా, 2024లో అనూహ్యంగా రెండోసారి ఆయన అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకుని రికార్డు సృష్టించారు. అప్పటి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో 2004లో షాజహాన్‌బాషాకు కాంగ్రెస్ టికెట్ దక్కినా.. సాంకేతిక కారణాలతో స్క్రూటినీలో తిరస్కరణకు గురైంది. అధిష్ఠానం జారీ చేసిన బీ-ఫారంలో అప్పటి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి గులాంనబీ ఆజాద్ సంతకం లేకపోవడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నామినేషన్‌ను తిరస్కరించారు. తర్వాత 2009లో మరో సారి అవకాశం తలుపుతట్టడంతో శాసనసభకు ఎన్నికయ్యారు. తర్వాత రాష్ట్ర విభజన అనంతరం 2014, 2019లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓటమిచెందారు. అనంతరం గతేడాది మార్చి 4న యువగళం పాదయాత్రలో భాగంగా మదనపల్లెకు వచ్చిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. చివరకు కూటమి అభ్యర్థిగా టికెట్ సాధించిన షాజహాన్‌బాషా విజయం సాధించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి, ఎన్నికల్లో ఓటర్లకు డబ్బు పంపిణీ తమను గట్టెక్కిస్తుం దనుకున్న వైసీపీ అంచనాలు తారుమారయ్యాయి. వాస్తవంగా చెప్పుకుంటే.. నియోజక వర్గంలో 2.77 లక్షల ఓటర్లు ఉంటే వైసీపీ రెండులక్షల పైచిలుకు ఓటర్లకు రూ.రెండు వేలు పంపిణీ చేసింది. అది కూడా పోలింగ్‌కు వారంరోజులు ముందుగానే ఓటర్లకు చేరవేశారు. కానీ కూటమి అభ్యర్థి కనీసం 30శాతం ఓటర్లకు కూడా డబ్బులు చేర్చలేదు. కొన్ని చోట్ల అక్కడక్కడ చేరినా ఓటుకు రూ.1000, రూ.1500 ఇచ్చారు. డబ్బు పంపిణీలో వెనుక ఉన్నారని తెలుసుకున్న వైసీపీ నాయకులు వార్డులు, గ్రామాల్లో రెండోసారి కూడా మిగిలిన ఓటర్లకు సొమ్ములు చేర్చారు. షాజహాన్ బాషాకు ఉన్న చరిష్మా.. మాస్ ఫాలోయింగ్ ముందు అవేమీ పని చేయలేదని ఎన్నికల ఫలితాలను బట్టి స్పష్టమవుతోంది.

అక్బర్ సాహెబ్ కుటుంబానికి మరో అవకాశం

మదనపల్లె ఎమ్మెల్యేగా రెండోసారి ఎన్నికైన ఎం.షాజహాన్‌బాషా కుటుంబానికి మరోసారి అవకాశం లభించింది. ఎలాంటి రాజకీయ చరిత్రలేని మహమ్మద్ అక్బర్ సాహెబ్ కుటుంబంలో అన్నదమ్ముళ్లిద్దరూ శాసన సభకు ఎన్నికయ్యారు. ఈ కుటుంబానికి నాలుగుసార్లు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కగా, అందులో 2009, 2024లో షాజహాన్‌బాషా, ఆయన తమ్ముడు ఎం.నవాజ్ బాషా 2019లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో 2009లో కాంగ్రెస్ నుంచి ఎం.షాజహాన్‌బాషా, వైఎస్ తనయుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హయాంలో 2019లో వైసీపీ నుంచి తమ్ముడు ఎం.నవాజ్‌బాషా గెలుపొందారు.
తాజాగా 2024 ఎన్నికల్లో నారా చంద్రబాబు ఆశీస్సులతో షాజహాన్‌బాషాకు మరోసారి అవకాశం రావడం చెప్పుకో దగిన అంశమే. పట్టణంలో ముస్లిం సామాజిక వర్గానికి చెందిన మహమ్మద్ అక్బర్‌సాహెబ్‌కు గల నలుగురు కుమారుల్లో వీరిద్దరూ అన్నదమ్ముళ్లు. మొదటిసారిగా 2004లోనే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వచ్చినా.. కొన్ని సాంకేతిక కారణాలతో షాజహాన్‌బాషా తన అభ్యర్థిత్వాన్ని కోల్పోవాల్సి వచ్చింది. తర్వాత 2009లో అన్న, 2019లో తమ్ముడు, తిరిగి 2024లో అన్న ఇలా.. మూడుసార్లు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు ఎమ్మెల్యేలుగా ఎన్నిక కావడం గమనార్హం. ప్రధానంగా రాజకీయ కుటుంబ నేపథ్యం, రాజకీయ అండదండలు ఏమాత్రం లేకపోయినా మూడు సార్లు ఆ అవకాశం రావడంపై స్థానికంగా చర్చ జరుగుతోంది. ఆది నుంచీ ప్రైవేటు బస్సుల ఆపరేట్ చేస్తున్న ఈ కుటుంబానికి ప్రజలతో పెద్దగా చెప్పు కునేంత స్థాయిలో సంబంధాలు కూడా లేవు. అయితే ఉన్నదల్లా.. ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వారే కావడమే ఇక్కడ ప్రధానాంశం. 2004 కాంగ్రెస్ నుంచి ఇప్పటి టీడీపీ వరకూ కుల, సామాజిక అంశాల ప్రతిపాదికనే టికెట్లు కేటాయించారనడంలో ఎలాంటి సందేహం లేదు.


ఓడించిన వ్యక్తే .. గెలిపించాడు..!

మదనపల్లె ఆది నుంచీ టీడీపీకి కంచుకోటగా ఉండేది. ఈ క్రమంలో 1952లో ఏర్పడిన నియోజకవర్గానికి ఇప్పటి వరకూ 16 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరగగా, ఇందులో కాంగ్రెస్ ఆరుసార్లు, టీడీపీ ఆరుసార్లు, సీపీఐ రెండుసార్లు, వైసీపీ రెండుసార్లు విజయం సాధించాయి. దొడ్డా సీతారామయ్య, గట్టు నరసింగారావు, రాటకొండ నారాయణ రెడ్డితో పాటు తాజాగా ఎన్నికైన ఎం.షాజహాన్‌బాషాలు రెండుసార్లు చొప్పున ఎన్నికయ్యారు. అయితే 1983, 1985లలో రాటకొండ నారాయణరెడ్డి, 1994లో రాటకొండ సాగర్‌రెడ్డి, 1999లో రాటకొండ శోభలు టీడీపీ నుంచి గెలుపొందారు.
అలాగే 2004లో టికెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా దొమ్మలపాటి రమేష్ విజయం సాధించారు. అనంతరం టీడీపీలో చేరిన ఆయన ఇప్పటి వరకూ కొనసాగుతున్నారు. ఈ క్రమంలో 2009లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఎం.షాజహాన్‌బాషా, టీడీపీ అభ్యర్థి రాటకొండ సాగర్‌రెడ్డిని ఓడించారు. తర్వాత 2014లో వైసీపీ నుంచి దేశాయ్ తిప్పారెడ్డి, 2019లో వైసీపీ నుంచి ఎం.నవాజ్‌బాషాలు గెలుపొందారు. మూడు పర్యాయాలు అధికారానికి దూరంగా ఉన్న టీడీపీని.. అదే షాజహాన్ బాషా తాజాగా అదే పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. దీంతో అధికారానికి దూరం చేసిన వ్యక్తే... తిరిగి అదే పార్టీని అధికారానికి దగ్గర చేసినట్లయింది. ఇదంతా కాకతాళీయంగా జరిగినా.. ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

కలిసిరాని సెంటిమెంటు

- జిల్లా చేస్తామన్నా టీడీపీకి రాజంపేటలో ఓటమి
- టీడీపీ స్వయంకృతాపరాధమే ఓటమికి కారణం

రాజంపేట, జూన్ 4: ఈ ఎన్నికల్లో రాజంపేట, రాయచోటి గురించి ఒకసారి ఆలోచిస్తే సెంటిమెంటు బలం ఏమాత్రం ఉపయోగపడలేదనే చెప్పవచ్చు. అసెంబ్లీ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు రాజంపేటలో ఎవరు గెలిస్తే రాష్ట్రంలో ఆ పార్టీ గెలుపొందడం నాటి నుంచి ఆనవాయితీగా వస్తోంది. అందువల్లే ప్రతి ఎన్నికల్లోనూ ఈ సెంటిమెంటును నాయకులు ఉపయోగిస్తారు. ఈ ఎన్నికల్లో రాజంపేటలో మమ్మల్ని గెలిపించండని, రాష్ట్రంలో అధికారం చేపడతాం అంటూ వైసీపీ, టీడీపీ నేతలు ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సెంటిమెంటు అటుంచితే.. తమను గెలిపిస్తే రాజంపేటను జిల్లా చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చినా ప్రజలు సుగవాసిని ఓడించారు. అదే క్రమంలో అనూహ్యంగా జగన్ ప్రభుత్వం ఒక రెవెన్యూ డివిజన్ కూడా కాని రాయచోటిని ఏకంగా జిల్లా చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అక్కడ జిల్లా సెంటిమెంటు ఏ మాత్రం వైసీపీ గెలుపుకు దోహదపడలేదు. వైసీపీని రాయచోటిలో కూడా అదే పద్ధతిలో ఓడించారు. ప్రజలు ఎటువైపు మొగ్గు చూపుతారో అన్నది ఎవరికీ అంతు పట్టదు అనడానికి ఈ రెండు అంశాలే ప్రధాన ఉదాహరణ. రాజంపేట నియోజకవర్గ విషయానికి వస్తే ఇక్కడ రాష్ట్రంలో జరిగిన అనూహ్య విజయానికి ప్రతికూలంగా ప్రతిపక్ష పార్టీ వైసీపీని గెలిపించారు. ఇక్కడ అందరూ టీడీపీ విజయం సాధిస్తుందని అనుకున్నారు. అయితే స్థానికంగా వున్న నాయకులకు కానీ, అయిదేళ్లుగా పార్టీకి కృషి చేసిన వారికి టికెట్ ఇవ్వకపోవడం ఒక ప్రధాన కారణం. అదేవిధంగా ఒకరికొకరు పోటీపడి ఎవరికి ఇష్టానుసారంగా పార్టీ కార్యక్రమాలను నిర్వహించి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుని పార్టీ పరువును తీయడం ఇంకో కారణం. నెల రోజుల క్రితం కొత్త అభ్యర్థిని ప్రకటించడం.. ఆ అభ్యర్థికి సమయం లేకపోవడం.. ఓటర్లను కలవ లేకపోవడం.. టీడీపీకి ఓటు వేయండని అడిగే సమయం కూడా లేకపోవడం మరో ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కూటమి ప్రభంజనం వీస్తే రాజంపేటలో మాత్రం ప్రతికూల గాలి వీయడానికి ఓటర్లను తమవైపు తిప్పుకోలేకపోవడంలో టీడీపీ స్వయం కృతాపరాధమే అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఉమ్మడి కడప జిల్లాలో ఆది నుంచి టీడీపీకి రాజంపేటలో విజయం సాధిస్తుందని అనుకున్నారు. అటువంటిది నాయకత్వ లోపం, నేతల్లో పోటీ, ఆధిపత్య పోరుకు సంబంధించి విభేదాలు టీడీపీని ముంచాయని చెప్పవచ్చు. జిల్లా కేంద్రం సెంటిమెంటు బలంగా వుంటుందనుకున్న రాజంపేట పట్టణం, రూరల్, నందలూరు మండలంలో కూడా టీడీపీ ఆధిపత్యాన్ని చెలాయించలేక పోయింది. టీడీపీకి బలమైన ఓటు బ్యాంకు కలిగిన సుండుపల్లె, నందలూరు, సిద్దవటం మండలాల్లో కూడా టీడీపీకి అనుకున్న ఓట్లను సాధించ లేకపోయింది. దీనికంతా కారణం టీడీపీ ఎన్నికల ముందు ఏ నాయకత్వం లేకుండా డజను మంది నాయకులను సృష్టించుకుని తమకు తామే ఓటమి పాలైందనే అపవాదును టీడీపీ మూటగట్టుకుంది.



నియోజకవర్గంలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తే..

నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల్లో 1,81,823 ఓట్లు పోలయ్యాయి. 2734 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వచ్చాయి. అటూ ఇటూ కాకుండా నోటాకు 1605 ఓట్లు పడ్డాయి. వైసీపీ అభ్యర్థి అమర్‌నాథ్‌రెడ్డికి 92609 ఓట్లు, బ్యాలెట్ ద్వారా 863 ఓట్లు వచ్చాయి. 50.18 శాతాన్ని అమర్‌నాథ్‌రెడ్డి దక్కించుకున్నారు. బాల సుబ్రమణ్యంకు 83784 ఓట్లను ఈవీఎంల ద్వారా, బ్యాలెట్ ద్వారా 1809 ఓట్లు వచ్చాయి. మొత్తం 85593 ఓట్లు సాధించి 46.38 శాతం ఓట్లను పొందారు. దీంతో ఓటమి పాలయ్యారు.

స్పోర్ట్స్

అయ్యో.. జొకో

గాయంతో ఫ్రెంచ్ ఓపెన్ నుంచి అవుట్

సెమీస్‌కు గాఫ్, స్వియటెక్



పారిస్: ఫ్రెంచ్ ఓపెన్‌లో అనూహ్య పరిణామం. 25వ గ్రాండ్‌స్లామ్ వేటలోనున్న పురుషుల డిఫెండింగ్ చాంప్, వరల్డ్ నెంబర్‌వన్ నొవాక్ జొకోవిచ్ టోర్నీ నుంచి వైదొలిగాడు. కుడి మోకాలి గాయం కారణంగా జొకో క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్ ఆడడం లేదని నిర్వాహకులు మంగళవారం ప్రకటించారు. ఫ్రాన్సిస్కోతో జరిగిన ప్రీక్వార్టర్స్ పోరును అతికష్టమ్మీద నెగ్గిన జొకోవిచ్.. ఆ మ్యాచ్‌లో పలుమార్లు ఇబ్బందిపడ్డాడు. ఈ క్రమంలో నొప్పితోనే ఆ మ్యాచ్‌ను కొనసాగించిన జొకో.. చివరకు ఐదుసెట్ల పాటు పోరాడి గట్టెక్కాడు. మ్యాచ్ తర్వాత ఎమ్ఆర్ఐ స్కానింగ్ తీయించగా, గాయమైనట్టు బయటపడింది. దీంతో జొకోతో క్వార్టర్‌ఫైనల్స్‌లో తలపడాల్సిన కాస్పర్ రూడ్ వాకోవర్‌తో నేరుగా సెమీఫైనల్ చేరాడు. క్వార్టర్స్‌కు ముందే నిష్క్రమించడంతో జొకోవిచ్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో తన నెంబర్‌వన్ స్థానాన్ని రెండోసీడ్ జానిక్ సిన్నర్‌కు కోల్పోనున్నాడు. ఇక, సిన్నర్ 6-2, 6-4, 7-6(3)తో దిమిత్రోవ్‌ను చిత్తుచేసి సెమీఫైనల్‌కు దూసుకెళ్లగా.. జ్వెరెవ్ 4-6, 6-1, 5-7, 7-6(2), 6-2తో హోల్గర్ రూన్‌ను ఓడించి క్వార్టర్స్ చేరాడు. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్ స్వియటెక్, మూడోసీడ్ కొకొ గాఫ్ సెమీఫైనల్లో అమీతుమీకి సిద్ధమయ్యారు. క్వార్టర్‌ఫైనల్స్‌లో స్వియటెక్ 6-0, 6-2తో ఐదోసీడ్ వొంద్రుసోవాను ఓడించగా.. గాఫ్ 4-6, 6-2, 6-3తో 8వ సీడ్ జెబ్యూర్‌పై విజయం సాధించింది.

వేటకు వేళాయె!

టీ20 ప్రపంచకప్‌లో తొలి పోరుకు భారత్ సై

నేడు ఐర్లాండ్‌తో ఢీ

రాత్రి 8 గం. నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..



రోహిత్

న్యూయార్క్: భారత క్రికెట్ అభిమానులంతా ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న తరుణం రానేవచ్చింది. టీ20 ప్రపంచకప్ గ్రూప్ 'ఎ'లో భాగంగా బుధవారం తమ తొలి మ్యాచ్‌ను ఐర్లాండ్‌తో ఆడనుంది. 2007లో తొలి ప్రపంచ కప్‌ను అందుకున్నాక భారత జట్టుకు ఈ మెగా టోర్నీ ఊరిస్తూనే ఉంది. కెప్టెన్ రోహిత్, విరాట్ కోహ్లీలాంటి అనుభవజ్ఞులు.. సూర్యకుమార్, పంత్, బుమ్రాలాంటి యువ ఆటగాళ్ల సహకారంతో ఈసారైనా కప్‌ను ఖాతాలో వేసుకోవాలనుకుంటోంది. ఇక తాజా టోర్నీలో చిన్న జట్లు అద్భుతంగా పోరాడుతున్న సమయంలో ఐర్లాండ్‌ను తక్కువగా అంచనా వేయడానికి లేదు. అలాగే ఈ జట్టుకు గతంలో పెద్ద జట్లకు షాకిచ్చిన అనుభవం కూడా ఉంది. ఆసీస్‌లో జరిగిన చివరి వరల్డ్‌కప్‌లో ఈ జట్టు ఇంగ్లండ్‌ను ఓడించింది. అలాగే ఇటీవల పాక్‌ను కూడా మట్టికరిపించింది. బల్బిర్నీ, స్టిర్లింగ్, వికెట్ కీపర్ టక్కర్‌లతో పాటు పేసర్ జోషువా లిటిల్ జట్టులో కీలక ఆటగాళ్లు. అటు స్థానిక నసౌ కౌంటీ క్రికెట్ స్టేడియంలో డ్రాప్ ఇన్ పిచ్ ఎలా స్పందిస్తుందనేది ఇరు జట్లకు సవాల్‌గా మారింది. ఐపీఎల్ మాదిరి ఇక్కడ బ్యాటర్లు చెలరేగుదామనుకుంటే బోర్లా పడక తప్పదు. మంగళవారం దక్షిణాఫ్రికా-శ్రీలంక మధ్య జరిగిన మ్యాచ్ ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఐర్లాండ్‌తో ఆడిన ఏడు టీ20ల్లోనూ భారత్ గెలిచింది.

ఓపెనింగ్ ఎవరో?: ఈ టోర్నీలో భారత్ ఓపెనర్లుగా ఎవరిని బరిలోకి దింపుతారనేది చర్చనీయాంశంగా మారింది. కోచ్ ద్రవిడ్ ఈ విషయమై స్పష్టత ఇవ్వకపోయినా.. రోహిత్‌కు జతగా కోహ్లీని ఆడించే అవకాశం ఉంది. అలా జరిగితే జైస్వాల్ బెంచీకే పరిమితమవుతాడు. ఐపీఎల్ ఫామ్‌ను విరాట్ ఇక్కడా కొనసాగిస్తే జట్టుకు లాభమే. వికెట్ కీపర్‌గా పంత్ ఆడడం ఖాయమే. సూర్యకుమార్‌తో పాటు శివమ్ దూబే, హార్దిక్ మిడిలార్డర్‌లో రానున్నారు. ఇక్కడి పిచ్ స్పిన్‌కు అనుకూలించనుండడంతో లెఫ్టామ్ స్పిన్నర్లు జడేజా, అక్షర్‌లతో పాటు కుల్దీప్‌ను సైతం ఆడించనున్నారు. అయితే బుమ్రాకు జతగా రెండో పేసర్‌గా సిరాజ్, అర్ష్‌దీప్‌లలో ఎవరిని ఎంపిక చేయాలనే డైలమాలో టీమ్ మేనేజ్‌మెంట్ ఉంది. హార్దిక్ మూడో పేసర్‌గా సేవలందించనున్నాడు.



స్టిర్లింగ్

తుది జట్లు (అంచనా)

భారత్: రోహిత్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, పంత్, సూర్యకుమార్, దూబే, హార్దిక్, జడేజా, అక్షర్, కుల్దీప్, బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్.

ఐర్లాండ్: బల్బిర్నీ, స్టిర్లింగ్ (కెప్టెన్), టక్కర్, టెక్టర్, కాంఫర్, డాకెరెల్, డిలానీ, అడెయిర్, మెక్‌కార్తి, యంగ్, లిటిల్.

పిచ్, వాతావరణం: పిచ్ స్పందనపై అనిశ్చితి కొనసాగుతోంది. చివరి మ్యాచ్‌లో శ్రీలంక 77 పరుగులకు కుప్పకూలింది. అటు సఫారీలు కూడా ఇబ్బందిపడ్డారు. స్పిన్, పేస్‌కు కూడా అనుకూలించడం సానుకూలాంశం.

ప్రణయ్‌కు రజావత్ షాక్

'ఇండోనేసియా'లో గాయత్రి జోడీ ముందంజ

జకార్తా: ఇండోనేసియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత స్టార్ హెచ్ఎస్ ప్రణయ్‌కు చుక్కెదురైంది. భారత్‌కే చెందిన యువ ఆటగాడు ప్రియాన్షు రజావత్ 21-17, 21-12తో మాజీ వరల్డ్ నెంబర్‌వన్ ప్రణయ్‌కు షాకిచ్చి రెండోరౌండ్ చేరాడు. మరో ఆరంభ రౌండ్ పోరులో లక్ష్యసేన్ 21-12, 21-17తో కెంటా సునెయామ (జపాన్)ను ఓడించాడు. ఇతర భారత షట్లర్లలో మహిళల డబుల్స్ ద్వయం గాయత్రి/ట్రీసా జాలీ, మిక్స్‌డ్ జోడీ సుమిత్/సిక్కి రెడ్డి ప్రత్యర్థులపై గెలిచి రెండోరౌండ్లో ప్రవేశించారు.

విహారికి ఎన్ఓసీ!

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రంజీ జట్టు ఎంపికపై ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ)-క్రికెటర్ హనుమ విహారి మధ్య గత సీజన్‌లో జరిగిన వివాదం గుర్తుందిగా! అప్పటి నుంచి తాను వేరే రాష్ట్రానికి ఆడతానని, ఇందుకోసం ఎన్ఓసీ (నిరభ్యంతర పత్రం) ఇవ్వాలంటూ రెండు నెలల్లో విహారి నాలుగుసార్లు ఈమెయిల్స్ పంపించినా స్పందించని ఏసీఏ.. ఏపీలో ఎన్నికల ఫలితాల్లో వైసీపీ పార్టీ ఘోరంగా ఓడడంతో ఒక్కసారిగా దిగొచ్చింది. ఈనెల 3వ తేదీన ఎన్ఓసీ జారీ చేసినట్టు లేఖ తయారు చేసి, విహారికి పంపించింది. కాగా, ఏపీ ఎన్నికల్లో గెలిచిన ఎన్డీఏ కూటమికి 'ఎక్స్'లో అభినందనలు తెలిపిన విహారి.. 'కర్మ ఎవరినీ ఉపేక్షించదు' అని పోస్ట్ చేయడం గమనార్హం.

ఐదేసిన ఫరూఖీ


- అఫ్ఘానిస్థాన్ శుభారంభం
- 125 పరుగులతో ఉగాండా చిత్తు



ప్రావిడెన్స్ (గయానా): టీ20 వరల్డ్ కప్‌ను అఫ్ఘానిస్థాన్ ఘన విజయంతో ఆరంభించింది. రహ్మనుల్లా గుర్బాజ్ (76), ఇబ్రహీం జద్రాన్ (70) అర్ధ శతకాలతోపాటు పేసర్ ఫజల్‌హక్ ఫరూఖీ (5/9) ఐదు వికెట్లతో విజృంభించడంతో.. గ్రూప్-సిలో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో అఫ్ఘాన్ 125 పరుగుల తేడాతో ఉగాండాను చిత్తు చేసింది. తొలుత అఫ్ఘాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 183 పరుగులు చేసింది. కాస్మాస్, మసాబా చెరో 2 వికెట్లు పడగొట్టారు. ఛేదనలో ఉగాండా 16 ఓవర్లలో 58 పరుగులకే కుప్పకూలింది. రాబిన్సన్ ఒబుయా (14), రియాజత్ అలీ షా (11) మాత్రమే డబుల్ డిజిట్ స్కోర్లు చేశారు. రషీద్, నవీనుల్ చెరో 2 వికెట్లు తీశారు.

బిజినెస్

మదుపరి షాక్.. సూచీలు షేక్



'పోల్' పంచ్‌కు రక్తమోడిన దలాల్‌స్ట్రీట్

- ఒకదశలో 6,234 పాయింట్లు పతనమై 70,000 స్థాయికి జారుకున్న సెన్సెక్స్
- చివరికి 4,390 పాయింట్ల నష్టంతో 72,079 స్థాయి వద్ద ముగిసిన సూచీ
- ఇంట్రాడేలో నిఫ్టీ దాదాపు 2,000 పాయింట్లు డౌన్
- చివర్లో 1,379 పాయింట్ల నష్టంతో 21,885 వద్ద క్లోజ్
- గడిచిన నాలుగేళ్లలో ఇదే అతిపెద్ద మార్కెట్ పతనం
- ఒకదశలో దాదాపు రూ.40 లక్షల కోట్ల సంపద ఉఫ్
- రూ.31 లక్షల కోట్ల నష్టంతో రూ.394.83 లక్షల కోట్లకు పడిపోయిన బీఎస్ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్

మోదీ సర్కారు హయాంలో నిఫ్టీ అతిపెద్ద నష్టాలు

తేదీ	నష్టం	
	పాయింట్లు	శాతం
2024 జూన్ 4	1,379.40	5.93
2022 ఫిబ్రవరి 22	531.95	3.06
2021 నవంబరు 26	509.80	2.91
2021 ఏప్రిల్ 12	524.05	3.53
2021 ఫిబ్రవరి 26	568.20	3.76
2020 మార్చి 23	1,135.20	12.98
2020 మార్చి 16	757.80	7.61
2020 మార్చి 12	868.25	8.30
2020 మార్చి 9	538.00	4.90

ముంబై: లోక్‌సభ ఎన్నికల ఫలితాలు స్టాక్ మార్కెట్‌ను భారీగా కుదిపేశాయి. ఎన్‌డీఏకు సీట్లు 300 కంటే తగ్గడంతోపాటు బీజేపీకి పూర్తి మెజారిటీ లభించకపోవడం మార్కెట్ వర్గాలను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఇన్వెస్టర్లు అమ్మకాలు పోటెత్తించడంతో మంగళవారం సూచీలు కుప్పకూలాయి. నాలుగేళ్లలో అతిపెద్ద నష్టాన్ని చవిచూశాయి. దాంతో ఎగ్జిట్ పోల్స్ జోష్‌తో సోమవారం ఆర్జించిన లాభాలన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. బీఎస్ఈ సెన్సెక్స్ ఒకదశలో 6,234.35 పాయింట్ల (8.15 శాతం) వరకు క్షీణించి దాదాపు 5 నెలల కనిష్ఠ స్థాయి 70,234.43 వద్దకు పడిపోయింది. ఆ తర్వాత కాస్త కోలుకున్న సూచీ.. చివరికి 4,389.73 పాయింట్ల (5.74 శాతం) నష్టంతో రెండు నెలలకు పైగా కనిష్ఠ స్థాయి 72,079.05 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈలో నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 1,982.45 పాయింట్లు (8.52 శాతం) పతనమై 21,281.45 వద్దకు పడిపోయింది. ట్రేడింగ్ నిలిచేసరికి సూచీ 1,379.40 పాయింట్ల (5.93 శాతం) నష్టంతో 21,884.50 వద్ద స్థిరపడింది. కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం లాక్‌డౌన్ విధించడంతో 2020 మార్చి 23న సెన్సెక్స్, నిఫ్టీ 13 శాతం మేర క్షీణించాయి. ఆ తర్వాత సూచీలకు ఇదే అతిపెద్ద ఒక్కరోజు నష్టం. అమ్మకాల సునామీలో ఈక్విటీ మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.31 లక్షల కోట్లకు పైగా హరించుకుపోయి రూ.394.83 లక్షల కోట్లకు (4.73 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. ఒకదశలోనైతే మార్కెట్ సంపద దాదాపు రూ.40 లక్షల కోట్ల మేర ఆవిరైంది.

మరిన్ని ముఖ్యాంశాలు..

- ఎన్నికల ఫలితాలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా లేకపోవడంతో ఇన్వెస్టర్లు ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు, పవర్, యుటిలిటీస్, ఎనర్జీ, ఆయిల్ అండ్ గ్యాస్, క్యాపిటల్ గూడ్స్ షేర్లలో భారీగా లాభాల స్వీకరణకు పాల్పడ్డారు. పలు ప్రభుత్వ రంగ షేర్లు పరిమితికి మించి పతనమవడంతో వాటిల్లో ట్రేడింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చింది.
- సెన్సెక్స్‌లోని 30 లిస్టెడ్ కంపెనీల్లో 27 నష్టపోయాయి. ప్రభుత్వ రంగ ఎన్‌టీపీసీ షేరు 15 శాతానికి పైగా క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. ఎస్‌బీఐ, ఎల్ అండ్ టీ, పవర్‌గ్రిడ్ సైతం రెండంకెల స్థాయిలో నష్టపోయాయి. ఎఫ్ఎంసీజీ రంగ దిగ్గజం హెచ్‌యూఎల్ మాత్రం 6 శాతం లాభపడి సెన్సెక్స్ టాప్ గెయినర్‌గా నిలిచింది. నెస్లే ఇండియా 3 శాతానికి పైగా పెరిగింది.
- బీఎస్ఈలోని మిడ్‌క్యాప్ సూచీ 8.07 శాతం క్షీణించగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 6.79 శాతం నష్టపోయింది. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా రంగాల సూచీలన్నీ నేలచూపులు చూశాయి. యుటిలిటీస్ 14.40 శాతం, పవర్ 14.25 శాతం పతనమవగా.. ఆయిల్ అండ్ గ్యాస్ 13.07 శాతం, సర్వీసెస్ 12.65 శాతం, క్యాపిటల్ గూడ్స్ 12.06 శాతం, ఎనర్జీ 11.62 శాతం నష్టపోయాయి.
- బీఎస్ఈలో 3,934 కంపెనీల షేర్లు ట్రేడవగా.. 3,349 కంపెనీల స్టాక్ నష్టాలు చవిచూశాయి. 488 మాత్రం లాభపడ్డాయి. 97 యథాతథంగా ముగిశాయి. కాగా, 292 కంపెనీల షేర్లు ఏడాది కనిష్ఠ స్థాయికి పడిపోగా.. 139 ఏడాది గరిష్ఠాన్ని చేరాయి.
- ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 37 పైసలు క్షీణించి 83.51 వద్ద ముగిసింది. ఈక్విటీ మార్కెట్లో అమ్మకాలు పోటెత్తడంతో పాటు అంతర్జాతీయంగా డాలర్ బలపడటం ఇందుకు కారణమైంది.

అదానీ షేర్లు ఢమాల్: నరేంద్ర మోదీకి అత్యంత సన్నిహిత కార్పొరేట్ ప్రముఖుడిగా పేరున్న గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ షేర్లు మహా పతనాన్ని చవిచూశాయి. ఇంట్రాడేలో అదానీ పోర్ట్స్ 25 శాతం వరకు క్షీణించింది. పలు కంపెనీల షేర్లు లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. దాంతో గ్రూప్‌లోని 10 లిస్టెడ్ కంపెనీల మార్కెట్ సంపద ఒక్కరోజులోనే రూ.3.64 లక్షల కోట్లు తగ్గి రూ.15.78 లక్షల కోట్లకు పడిపోయింది.

పీఎస్‌యూ స్టాక్స్ పరేషాన్: ప్రభుత్వ రంగ సంస్థలు(పీఎస్‌యూ), ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల(పీఎస్‌బీ) షేర్లు భారీగా కుదేలయ్యాయి. ఆర్ఈసీ షేరు ఏకంగా 24.07 శాతం క్షీణించగా.. పీఎఫ్‌సీ 21.62 శాతం, కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 19.43 శాతం, భారత్ ఎలక్ట్రానిక్స్ 19.21 శాతం, ఓఎన్‌జీసీ 16.23 శాతం, కోల్ ఇండియా 13.54 శాతం, ఎన్‌టీపీసీ 14.52 శాతం నష్టపోయాయి. దాంతో నిఫ్టీ పీఎస్ఈ ఇండెక్స్ 16.38 శాతం పతనమై 9,475 స్థాయికి జారుకుంది. పీఎస్‌బీలదీ అదే పరిస్థితి. యూనియన్ బ్యాంక్ 17.65 శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 15.15 శాతం చొప్పున నష్టపోయాయి. కెనరా బ్యాంక్ 13.45 శాతం, ఎస్‌బీఐ 13.37 శాతం తగ్గాయి. దాంతో నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 15.14 శాతం దిగజారి 6,794.25 వద్దకు పడిపోయింది. పీఎస్‌బీలతోపాటు ప్రైవేట్ బ్యాంక్‌లూ భారీ నష్టాలను చవిచూశాయి. దాంతో నిఫ్టీ బ్యాంక్ సూచీ 7.95 శాతం క్షీణించి 46,928.60 వద్దకు జారుకుంది.



బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	72,870 ▲	66,800 ▲	98,500 ▲
ముంబై	71,969 ▲	65,924 ▲	88,837 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



5వ తేదీ			
హైదరాబాద్	480	విజయవాడ	450
వరంగల్	482	గోదావరి	445
చిత్తూరు	563	విశాఖపట్నం	450
		డజను గుడ్లు రూ. 72	

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	147	విజయవాడ	149
వరంగల్	147	గుంటూరు	149
కరీంనగర్	147	ఒంగోలు	149
మహబూబ్‌నగర్	147	చిత్తూరు	142
కర్నూలు	147	నెల్లూరు	142
విశాఖపట్నం	135	అనంతపురం	149
గోదావరి	149		



పవన్‌కల్యాణ్‌కు సినీ ప్రముఖుల అభినందనలు

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమితో పొత్తు కుదుర్చుకున్న పవన్ కల్యాణ్.. పిఠాపురంలో ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాలలోనూ(21) జయకేతనం ఎగురవేశారు. ఈ నేపథ్యంలో పవన్‌కు పలువురు టాలీవుడ్ సెలబ్రిటీల నుంచి అభినందలు వెల్లువెత్తాయి. "ఎవ్వరికీ అందదు అతని రేంజ్.. రెప్ప తెరిచేను రగిలే రివెంజ్" అని పేర్కొంటూ.. 'ఓజీ' టైమ్ బిగిన్స్ అనే ఓ సినిమా పోస్టర్‌ను నిర్మాణ సంస్థ డీవీవీ మూవీస్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. "ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, హీరోలు బాలకృష్ణ, పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకురాలు దగ్గుబాటి పురందేశ్వరికి హృదయపూర్వక అభినందనలు" అని తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ నిర్మాతల మండలి పేర్కొంది. మరోవైపు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడికి మోహన్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. "ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతటి ఘనవిజయం అందుకున్న నారా చంద్రబాబునాయుడుకు నా హృదయపూర్వక అభినందనలు. మీ పాలనలో రాష్ట్రం ప్రగతిపథంలో పయనిస్తుందని .. ఉన్నత శిఖరాలను చేరుకుంటుందని విశ్వసిస్తున్నాను" అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

ఒక అన్నగా గర్వంగా ఉంది



"డియర్ కల్యాణ్ బాబూ ..ఎక్కడ నెగ్గాలో, ఎక్కడ తగ్గాలో తెలిసిన నిన్ను, తగ్గావని ఎవరు అనుకున్నా అది ప్రజలని గెలిపించటానికే అని నిరూపించిన నిన్ను చూస్తుంటే ఒక అన్నగా గర్వంగా వుంది. నువ్వు గేమ్‌చేంజర్‌వి మాత్రమే కాదు, 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'వి కూడా అని అందరూ నిన్ను కొనియాడుతుంటే నా హృదయం ఉప్పొంగుతోంది.

- చిరంజీవి

హృదయపూర్వక శుభాకాంక్షలు

చిరస్మరణీయమైన విజయం అందుకున్న పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రజలకు నిరంతరం సేవ చేయాలన్న మీ కృషి, అంకితభావం, నిబద్ధత హృదయాన్ని హత్తుకునేలా ఉంటాయి. మీ కొత్త రాజకీయ ప్రయాణానికి అంతా మంచే జరగాలని కోరుకుంటున్నాను.

- అల్లుఅర్జున్

మీ గెలుపు స్ఫూర్తిదాయకం

రీల్ లైఫ్‌లోనూ.. రియల్ లైఫ్‌లోనూ అసలు సిసలు హీరో అయిన పవన్ కల్యాణ్‌కు అభినందనలు. ఈ గెలుపు కోసం మీరు చేసిన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకంగా.. ఓ పాఠంలా ఉంది. మీరు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.

- నాని

చరిత్రను సృష్టించారు

ఓ అభిమానిగా.. ఓ సోదరుడిగా నాకు ఇప్పుడు చాలా సంతోషంగా ఉంది. ఎన్నికల్లో చరిత్రను సృష్టించారు. మీ సత్తాతో కూటమిని నిలబెట్టారు. ఈ విజయానికి మీరు అర్హులు. మీరెప్పటికీ మా పవర్‌స్టారే.

- నితిన్

తగిన ప్రతిఫలం దక్కింది

శుభాకాంక్షలు పవన్ కల్యాణ్. మీ కృషికి, అంకితభావానికి తగిన ప్రతిఫలం దక్కింది.

- కాజల్ అగర్వాల్

ఓం బిర్లా రికార్డ్

» స్పీకర్‌గా చేసి మళ్లీ ఎంపీగా ఎన్నిక

న్యూఢిల్లీ, మే 4: లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన స్పీకర్ ఓం బిర్లా ఓ రికార్డ్ సాధించారు. స్పీకర్‌గా చేసి మళ్లీ లోక్‌సభకు ఎన్నికైన నేతగా నిలిచారు. గత 20 ఏళ్లలో ఈ ఘనత సాధించింది ఓం బిర్లానే. గతంలో కాంగ్రెస్‌కు చెందిన పీఏ సంగ్మా 1996లో లోక్‌సభ స్పీకర్‌గా చేసి, 1998లో మేఘాలయా రాష్ట్రంలోని తురా నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత ఈ ఫీట్ సాధించింది ఓం బిర్లానే. 1999లో ఏపీలోని అమలాపురం నుంచి టీడీపీ తరఫున గెలిచిన జీఎంసీ బాలయోగి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అనంతరం 2002లో హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. బాలయోగి అనంతరం స్పీకర్‌గా ఎన్నికైన శివసేన నేత మనోహర్ జోషి.. 2004లో ముంబై నార్త్ సెంట్రల్ నియోజకవర్గం నుంచి పోటీచేసి.. కాంగ్రెస్ అభ్యర్థి ఎక్‌నాథ్ గైక్వాడ్ చేతిలో ఓడిపోయారు. 2004లో బోల్‌పూర్ నియోజకవర్గం నుంచి గెలిచిన సీపీఎం నేత సోమ్‌నాథ్ చటర్జీ లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అనంతరం 2009లో సీపీఎంతో విభేదాలు రావడంతో ఆయన రాజకీయాల నుంచి నిష్క్రమించారు. 2009లో బిహార్‌లో ససరామ్ నియోజకవర్గం నుంచి గెలిచిన కాంగ్రెస్ సభ్యురాలు మీరా కుమార్ 15వ లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆమె ఓడిపోయారు. 2014లో స్పీకర్‌గా ఎన్నికైన బీజేపీ నాయకురాలు సుమిత్రా మహాజన్.. 2019 ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆ తర్వాత 2019లో స్పీకర్‌గా ఎన్నికైన ఓం బిర్లా.. ఇప్పుడు మళ్లీ ఎంపీగా గెలిచి రికార్డు సృష్టించారు.

ఇండియా కొంప ముంచిన స్నేహపూర్వక పోటీ!

లేకుంటే కాంగ్రెస్ ఖాతాలో మరికొన్ని సీట్లు

- » ఉమ్మడి అభ్యర్థులున్న చోట ఘన విజయం
- » హిందీబెల్ట్‌లో ఫలించిన కాంగ్రెస్ వ్యూహం
- » మిత్రుల పోటీతో పంజాబ్, బెంగాల్‌లో నష్టం



సురేష్ గోపి

"బీజేపీని దెబ్బతీయాలంటే.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలి. మనలో మనం పోటీ పడకూడదు." గత ఏడాది జూలై 17న బెంగళూరులో జరిగిన ఇండియా కూటమి(40 పార్టీలు) సమావేశంలో సూత్రప్రాయంగా తీసుకున్న నిర్ణయం ఇది.! ఆ తర్వాత ఆగస్టు 31, సెప్టెంబరు 1 తేదీల్లో ముంబైలో జరిగిన సమావేశంలోనూ ఇదే అంశంపై చర్చ జరిగింది.! క్షేత్రస్థాయిలో మాత్రం కొన్ని రాష్ట్రాల్లో ఇది సాధ్యం కాలేదు. 'స్నేహపూర్వక పోటీ'ని కూటమి పక్షాలు ప్రకటించుకున్నాయి. ఇప్పుడు ఆ స్నేహపూర్వక పోటీలే కూటమి కొంప ముంచాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మిత్రుల మధ్య పోటీతో నష్టం

ఇండియా కూటమిలోని వంచిత్ బహుజన్ ఆఘాడీ వంటి పలు చిన్న పార్టీలు కొన్ని చోట్ల కాంగ్రెస్‌పై తమ అభ్యర్థులను నిలిపాయి. వీటి ద్వారా కొంత మేర నష్టం జరగ్గా.. కేరళ, పశ్చిమబెంగాల్, పంజాబ్‌లలో మాత్రం పూడ్చలేని నష్టం వాటిల్లింది. 'ఉమ్మడి అభ్యర్థి' నిబంధనకు కట్టుబడి ఉంటే.. కాంగ్రెస్ కూటమికి ఈ మూడు రాష్ట్రాల్లో అదనంగా 11-16 సీట్లు వచ్చి ఉండేవని తాజా ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ స్నేహపూర్వక పోటీ పంజాబ్‌లో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు విజయాన్ని కట్టబెట్టింది. ఖదూర్‌సాహిబ్ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థికి 3.76 లక్షల ఓట్లు రాగా.. అక్కడి ఆప్-కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్ల మొత్తం 5.25 లక్షలకు పైనే.! ఫరీద్‌కోటాలో కూడా 2.96 లక్షలతో ఇండిపెండెంట్ అభ్యర్థి అగ్రస్థానంలో నిలవగా.. అక్కడ కాంగ్రెస్, ఆప్‌కు వచ్చిన ఓట్ల మొత్తం 3.8 లక్షలు. బఠిండాలో శిరోమణి అకాలీదళ్ 3.75లక్షలతో విజయం సాధించగా.. అక్కడ కూడా ఆప్-కాంగ్రెస్‌లకు వచ్చిన ఓట్ల సంఖ్య 5.25 లక్షలు. పశ్చిమ బెంగాల్‌లో ఇండియా కూటమిలోని టీఎంసీ, కాంగ్రెస్, సీపీఎం పరస్పర పోటీ వల్ల 8-10 సీట్లలో బీజేపీ పాగా వేసింది. ఇక్కడ కూడా బీజేపీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లతో పోలిస్తే.. విడివిడిగా కూటమికి వచ్చిన ఓట్ల సంఖ్య చాలా ఎక్కువ కావడం గమనార్హం.! కేరళలోని త్రిషూర్ నియోజకవర్గం నుంచి నటుడు, బీజేపీ అభ్యర్థి సురేశ్‌గోపీ ఘనవిజయం సాధించారు. అక్కడ కమ్యూనిస్టులకు, కాంగ్రెస్‌కు వచ్చిన మొత్తం ఓట్ల కంటే.. సురేశ్‌గోపీ సాధించిన ఓట్లు దాదాపు 2.06 లక్షల మేర తక్కువ కావడం గమనార్హం. కేరళలో కాంగ్రెస్ గెలిచిన స్థానాల్లో చాలా వరకు కమ్యూనిస్టులే రెండో స్థానంలో ఉన్నారు. అక్కడ విడివిడిగా పోటీచేయకుండా ఉండిఉంటే.. భారీ మెజారిటీ వచ్చేదనేది నిర్వివాదాంశం.

ఆ రాష్ట్రాల్లో గ్రాండ్ సక్సెస్..!

ప్రీపోల్ సర్వేలు మొదలు.. ఎగ్జిట్ పోల్స్ దాకా ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ హవా అంటూ ఫలితాలొచ్చాయి. మంగళవారం నాటి ఫలితాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. 80 స్థానాలున్న యూపీలో ఇండియా కూటమిదే పైచేయి అయ్యింది. 2014లో 77, 2019లో 62 సీట్లను సాధించిన బీజేపీ ఈ సారి 33 స్థానాలకే పరిమితమైంది. ఇందుక్కారణం.. 'ఉమ్మడి అభ్యర్థి' నిబంధనకు కట్టుబడి ఉండడమే.! బీజేపీ అధికారంలో ఉన్న యూపీలో ఈ ప్రయోగంతో గ్రాండ్ సక్సెస్ అయినట్లే. అంతే కాదు.. మహా వికాస్ ఆఘాడీ పేరుతో ముందు నుంచి కూటమిగా ఉన్న కాంగ్రెస్, ఎన్‌సీపీ(శరద్ వర్గం), శివసేన(ఉద్ధవ్ వర్గం) 48 లోక్‌సభ స్థానాలున్న మహారాష్ట్రలోనూ 'ఉమ్మడి' ధర్మాన్ని పాటించాయి. ఫలితంగా 29 స్థానాల్లో ఘనవిజయం సాధించాయి. రాజస్థాన్, ఝార్ఖండ్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లోనూ ఈ ప్రయోగం ఫలించింది. హిందీబెల్ట్‌లో ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్ మినహా.. ఇండియా కూటమి మంచి ఫలితాలను సాధించింది. గత ఎన్నికల్లో ఈ బెల్ట్‌లో బీజేపీ ఏకపక్ష హవా కొనసాగిన విషయం తెలిసిందే.!

- సెంట్రల్ డెస్క్

భారీగా పుంజుకున్న కాంగ్రెస్

2014, 2019 ఎన్నికలతో పోలిస్తే.. కాంగ్రెస్ ఈసారి పుంజుకుంది. తాజా ఎన్నికల్లో ఆ పార్టీ ఒంటరిగా 99 స్థానాల్లో విజయం సాధించింది. నిజానికి 2014లో 44 సీట్లు.. 2019లో 52 స్థానాలను మాత్రమే సాధించిన కాంగ్రెస్.. లోక్‌సభలో విపక్ష పార్టీ హోదాను కూడా దక్కించుకోలేదు. ఓ దశలో బీజేపీ దూకుడుతో క్రమంగా కాంగ్రెస్ కనుమరుగవుతోందా? అనే అనుమానాలు రాజకీయవర్గాల నుంచి వ్యక్తమైన నేపథ్యంలో.. రాహుల్‌గాంధీ రెండుసార్లు చేపట్టిన 'భారత్ జోడో యాత్ర'లు ప్రజల్లో మళ్లీ ఆదరణను తెచ్చిపెట్టాయి. ముఖ్యంగా దక్షిణాదిన కేరళలో తిరిగి తన సత్తాను చాటుకోగా.. హిందీబెల్ట్‌లో ఆశించిన స్థాయిలో పురోగతిని నమోదు చేసుకుంది. వచ్చే ఎన్నికల్లోగా ఆ పార్టీ మరింత వేగంగా పుంజుకుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

లోక్‌సభకు రామాయణ్ రాముడు.. రచన.. కంగన..

ఎన్నికల్లో వివిధ పార్టీల తరఫున మెరిసిన తారలు



న్యూఢిల్లీ, జూన్ 4: లోక్‌సభ ఎన్నికల్లో తారలు తళుక్కుమన్నారు. రామానంద్ సాగర్ రామాయణ్‌లో శ్రీరాముడి పాత్రధారి, బాలీవుడ్ నటుడు అరుణ్ గోవిల్ తొలిసారిగా చట్టసభలో అడుగుపెట్టనున్నారు. యూపీలోని మేరఠ్ నుంచి పోటీచేసిన ఆయన ఎస్పీ అభ్యర్థి సునీతా వర్మపై 9,366 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రముఖ సినీనటి, తెలుగులో 'కన్యాదానం', 'మావిడాకులు', 'నేను ప్రేమిస్తున్నాను' వంటి చిత్రాల్లో నటించిన రచనా బెనర్జీ టీఎంసీ తరఫున విజయం సాధించారు. బెంగాల్‌లోని హుగ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆమె 74,048 ఆధిక్యాన్ని సాధించారు. బెంగాల్‌లోని జాదవ్‌పూర్ నుంచి టీఎంసీ నుంచే బరిలో నిలిచిన బెంగాలీ సినిమా, టీవీ నటి సయానీ ఘోష్ 2.50 లక్షల ఓట్ల ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థిపై గెలుపొందారు. ఇప్పటికే ఓసారి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన ప్రముఖ మలయాళీ నటుడు సురేశ్ గోపీ కేరళలోని త్రిషూర్‌లో విజయం సాధించి, లోక్‌సభలో అడుగుపెట్టనున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి స్థానం నుంచి బీజేపీ నుంచి రేసులో నిలిచిన బాలీవుడ్ నటి కంగనా రనౌత్ 74,755 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈశాన్య ఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీచేసిన భోజ్‌పూరి నటుడు మనోజ్ తివారీ సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి కన్హయ్య కుమార్‌పై 1,22,135 ఓట్ల ఆధిక్యాన్ని సాధించారు. బెంగాల్‌లోని అసన్సోల్ స్థానం నుంచి పోటీ చేసిన సిటింగ్ ఎంపీ, ఈసారి కాంగ్రెస్ తరఫున పోటీచేసిన బాలీవుడ్ సీనియర్ నటుడు శతృఘ్న సిన్హా, బీజేపీ అభ్యర్థి సురేంద్రజీత్‌పై విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి హేమామాలిని యూపీలోని మథుర స్థానం నుంచి 2.91లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రముఖ నటుడు, యూపీలోని గోరఖ్‌పూర్ సిటింగ్ ఎంపీ, రేసుగుర్రం సినిమాలో ప్రతినాయకుడు రవికిషన్(రవీంద్ర శుక్లా).. ఎస్పీ అభ్యర్థి కాజల్ నిషాద్‌పై లక్ష పైచిలుకు ఓట్లతో గెలుపొందారు. బెంగాల్‌లోని ఘటల్ నుంచి పోటీ చేసిన తృణమూల్ సిటింగ్ ఎంపీ, సినీనటుడు దీపక్ అధికారి బీజేపీ అభ్యర్థి హిరణ్మయి చటోపాధ్యాయపై 1.75 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అయితే భోజ్‌పురీ నటుడు, నేపథ్య గాయకుడు పవన్ సింగ్‌కు బిహార్‌లోని కరాకట్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి, ఓటమిపాలయ్యారు. యూపీలోని ఆజంఘడ్ నుంచి భోజ్‌పురీ నటుడు దినేశ్ లాల్ యాదవ్ ఎస్పీ అభ్యర్థి ధర్మేంద్రయాదవ్ చేతిలో 1.6 లక్షల ఓట్ల తేడాతో ఓడిపోయారు. టీవీ నటిగా, మోడల్‌గా గుర్తింపు పొంది రాజకీయాల్లోకి అడుగుపెట్టిన స్మృతీ ఇరానీ.. అమేఠీ నుంచి పోటీ చేసి, కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో 1.62 లక్షల ఓట్లతో ఓడిపోయారు. తమిళనాడులోని విరుద్‌నగర్ నుంచి బీజేపీ తరఫున పోటీచేసిన నటి రాధిక, అమరావతి నుంచి పోటీ చేసిన నవనీత్‌కౌర్ ఓడిపోయారు.

సందేశ్‌ఖాలీలో బీజేపీ ఓటమి

కోల్‌కతా, మే 4: సందేశ్‌ఖాలీ.. గత కొన్ని రోజులుగా వార్తల్లో విపరీతంగా వైరల్ అయిన స్థానం.. బెంగాల్ బీజేపీ నేతలు ఎక్కువగా ప్రస్తావించిన పేరిది.. ఈ నియోజకవర్గానికి చెందిన ఓ మహిళను టీఎంసీ నాయకులు లైంగికంగా వేధించారంటూ బీజేపీ పలు ఆందోళనలు చేసింది. కానీ, ఇవేవీ లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లను రాల్చలేదు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన బశీర్‌హాట్ లోక్‌సభ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో సందేశ్‌ఖాలీ కూడా ఒకటి. ఈ నియోజకవర్గంలో బీజేపీ దారుణ పరాజయాన్ని చవిచూసింది. బీజేపీ అభ్యర్థి రేఖా పాత్రను టీఎంసీ అభ్యర్థి, ఆ పార్టీ సీనియర్ నాయకుడు హాజీ నూరుల్ ఇస్లాం దాదాపు రెండు లక్షల ఓట్ల తేడాతో ఓడించారు. ఈ సందర్భంగా హాజీ నూరుల్ ఇస్లాం మాట్లాడుతూ.. "నా విజయంతో సందేశ్‌ఖాలీ గురించి ప్రచారం చేసినవన్నీ అబద్ధాలేనని తేలిపోయింది. ప్రజలెవరూ వాటిని నమ్మలేదు. వైరల్ చేసిన వీడియోల వెనుక బీజేపీ పాత్ర ఉందని వారు భావించారు. అందుకే బీజేపీ పన్నిన కుట్రకు నా విజయంతో చక్కటి సమాధానం చెప్పారు" అని అన్నారు.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

పదును చూపిన ప్రజల విజ్ఞత

ఉత్కంఠకు, ఆకాంక్షలకు తగ్గట్టుగానే, ఎన్నికల ఫలితాలు సంభ్రమాశ్చర్యాలు కలిగించాయి. ఉక్కుపాదాల నుంచి, ఉక్కపోతల నుంచి, దుష్పరిపాలనల నుంచి ఉపశమనం కలిగించాయి. ఆగ్రహానికి, నిరాదరణకు పాత్రులైన నాయకులను, వారి ప్రభుత్వాలను నిర్దాక్షిణ్యంగా ప్రజా రంగం నుంచి నెట్టివేశాయి. తిరుగులేని, ఎదురులేని నాయకులనుకున్న వారి ఒడ్డూపొడుపూ కత్తిరించి బుద్ధి చెప్పాయి. 2024 ప్రజల తీర్పు భారత రాజకీయరంగాన్ని తిరిగి సంచలనశీలంగా మార్చింది. పదేళ్ల ఏకపక్ష పాలన స్థానంలో తిరిగి సంకీర్ణ రాజకీయాలను ప్రవేశపెట్టింది. జాతీయ రంగస్థలం మీద తెలుగువారి ప్రమేయానికి పట్టం కట్టింది.

భారతీయ జనతాపార్టీకి మెజారిటీ బహుదూరంలోనే నిలిచిపోయింది. ఎన్‌డీఏలోని భాగస్వామ్యపక్షాల సహకారంతో మాత్రమే తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి సాగనంపారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి కనీవినీ ఎరుగని ఘనవిజయం సాధించింది. కేంద్రంలోని కొత్త ప్రభుత్వంలో తెలుగుదేశం, ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించనున్నారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్‌కు నిరుత్సాహకరమైన ఫలితాలు వచ్చాయి. గత లోక్‌సభలో నాలుగు స్థానాలు పొందిన తెలంగాణ బీజేపీ తన బలాన్ని రెట్టింపు చేసుకుంది. గత సభలో మూడు స్థానాల బలమే ఉన్నప్పటికీ, ఇటీవల రాష్ట్రంలో అధికారం పొందినందున, మెరుగైన ఫలితాలు సాధించవలసిన కాంగ్రెస్ తన సంఖ్యను ఎనిమిదికి మించి పెంచుకోలేకపోయింది.

వైసీపీ ప్రభుత్వం ఘోరపరాజయం పూర్తిగా స్వయంకృతం. ప్రత్యర్థులు ఎన్నికల ప్రచారంలో ఏకరువు పెట్టిన జగన్ ప్రభుత్వ దుర్మార్గాలకంటే, ప్రజల అనుభవంలోకి వచ్చినవి కొన్ని రెట్లు ఎక్కువ అని ఈ ఫలితాలు చెబుతున్నాయి. వైసీపీ ని అనేక జిల్లాలనుంచి ఏకమొత్తంగానూ తుడిచిపెట్టారంటే, దుష్పరిపాలన తీవ్రత ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. రెండంకెల సంఖ్యకు కూడా చేరుకోలేక కునారిల్లుతూ, ప్రతిపక్ష స్థాయి కూడా దక్కనంత స్వల్పమైన ఉనికి మిగిలిన ఆ పార్టీ తన దుస్థితికి కారణాలను సమీక్షించుకుని సుదీర్ఘ కాలం నిరీక్షించవలసిందే.

కూటమి 21 లోక్‌సభ స్థానాలను సాధించగా, అందులో తెలుగుదేశం సొంతంగా 16 స్థానాలు సంపాదించింది. కేంద్రంలో మెజారిటీ కొరవడిన బీజేపీకి టీడీపీ ఇప్పుడు అత్యంత అవసరమైన, కీలకమయిన భాగస్వామి. బీజేపీ తరువాత అత్యధిక స్థానాలు సాధించిన ఎన్‌డీఏ భాగస్వామి తెలుగుదేశమే. గత రెండు పదవీకాలాల్లో కూడా పేరుకు ఎన్‌డీఏ ప్రభుత్వమే అయినా, తనకు సొంతంగా మెజారిటీ ఉన్నందున నామమాత్రపు సంకీర్ణంగా మాత్రమే వ్యవహరించిన బీజేపీ, ఈసారి అనివార్యంగా భాగస్వామిక రాజకీయాలను అంగీకరించవలసి వస్తుంది. తెలుగుదేశంపార్టీకి, బిహార్‌కు చెందిన జనతాదళ్ యునైటెడ్‌కు వాస్తవ అర్థంలో తగినప్రాధాన్యం విధిగా ఇవ్వవలసి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి విషయంలో అలక్ష్యం చూపుతున్నందుకు, బీజేపీ ఇతర విధానాలపై నిరసనగాను గతంలో ఎన్‌డీఏ ప్రభుత్వం నుంచి వెలుపలికి వచ్చిన తెలుగుదేశం పార్టీకి, ప్రస్తుత విజయాలు మంచి సానుకూలతను సమకూర్చాయి. రాజధాని, పోలవరం వంటి అభివృద్ధి అంశాల మీద కేంద్రం నుంచి తగిన స్పందనను రాబట్టగలిగే శక్తి టీడీపీకి ఇప్పుడున్నది. చంద్రబాబు నాయుడుకు ఉన్న అపారమైన అనుభవం, కార్యదక్షత వల్ల జాతీయ రంగంలో కూడా ఆయన క్రియాశీల బాధ్యతలు నిర్వహించగలరని, బీజేపీ ప్రభుత్వం దూకుడుకు కళ్లెం వేయగలిగేది కూడా చంద్రబాబేనని ఆశాభావాలు వ్యక్తమవుతున్నాయి.

బీజేపీ ఎనిమిది విజయాలను, బీఆర్ఎస్ సున్నా స్కోర్‌తో కలిపి చూస్తేనే తెలంగాణ ఫలితాలు అర్థమవుతాయి. గత ఏడాది చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పరాజిత బీఆర్ఎస్‌కు వచ్చిన సుమారు 37 శాతం ఓట్లు పార్లమెంటు ఎన్నికలలో ఎవరికి మళ్లుతాయన్న చర్చ జరుగుతూ వచ్చింది. గణనీయభాగం బీజేపీకి పోయినట్టు అర్థమవుతోంది. కేంద్రంలో మహాబలంతో బీజేపీ ప్రభుత్వం ఉండి ఉంటే, ఈ గెలుపులు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇబ్బందులు కలిగించి ఉండేవి. ఇప్పుడు, పరిమిత బలం కలిగిన కేంద్రమే ఉంటుంది కాబట్టి, తక్షణ ప్రమాదం లేదు కానీ, పరిస్థితిని మెరుగుపరుచుకోకపోతే కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు కూడా ఇబ్బందులే ఎదురవుతాయి.



తెలుగు రాష్ట్రాల పరిణామాలకు మించిన ప్రాధాన్యం కలిగినవి, దేశ రాజకీయాల గతినే మార్చగలిగేవి పదిహేడో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు. తెలంగాణలో బీజేపీ, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించాయి కానీ, జాతీయస్థాయిలో బీజేపీకి తీవ్రమైన ఎదురుదెబ్బలు తగిలాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలో ఆ పార్టీ కొత్తగా అధికారంలోకి రాగలుగుతోంది, మధ్యప్రదేశ్, గుజరాత్, ఒడిశా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలోనూ ఘనవిజయాలు సాధించింది. కేరళ వంటి రాష్ట్రంలో ఒక స్థానం గెలవగలిగింది. ఈ విజయాలన్నిటి కంటె, మెజారిటీ ఎదురైన కొరతే బీజేపీకి అతి పెద్ద నష్టం. గత లోక్‌సభలో 303 స్థానాల బలమున్న బీజేపీ, కొత్త లోక్‌సభలో 240 దరిదాపుల్లో సంతృప్తిపడవలసి వచ్చింది. మైనారిటీ ప్రభుత్వాన్ని నడపడం బీజేపీకి కొత్త కాదు. 1999 ఎన్నికలలో బీజేపీ 182 స్థానాలు మాత్రమే గెలుచుకుంది. అయినా మిత్రపక్షాలతో కలిసి ఒకటో ఎన్‌డీఏ ప్రభుత్వం నడిపింది. కానీ, 2014లో 282, 2019లో 303 స్థానాలను గెలుచుకుని సంకీర్ణ ప్రభుత్వాల పేరుతో తన సొంత ప్రభుత్వాలనే నడిపింది. ఈ సారి, సొంతంగా 370 స్థానాలు గెలవాలని, మిత్రులతో కలిసి 400 గెలవాలని ఆశించింది. అవి కేవలం సంఖ్యలు కావు. మూడింట రెండు స్థానాల మెజారిటీ కోసం 370, కాంగ్రెస్ 1984 రికార్డును అధిగమించడం కోసం 400 అంకెలను ఎంచుకున్నారు. అధిక మెజారిటీ కోరుకున్నది రాజ్యాంగ సవరణలకు వెసులుబాటు కోసమే కావచ్చు. ప్రతిపక్ష 'ఇండియా' కూటమికి అదే ఆయుధంగా మారింది. రాజ్యాంగాన్ని మార్చబోతున్నారని, రాజ్యాంగం అట్టడుగు వర్గాలకు కల్పించిన ప్రత్యేక రక్షణలను తొలగించబోతున్నారని ప్రతిపక్షం చేసిన ఆరోపణ ఓటర్ల మీద తీవ్రంగా ప్రభావం చూపినట్టు, సామాజికవర్గాల వారీ ఓటింగ్ శాతాలు సూచిస్తున్నాయి.

పదిహేనేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని దాదాపు రెట్టింపు చేసుకోగలగడానికి ఆ పార్టీ మిత్రపక్షాలతో చూపించిన సర్దుబాటు వైఖరి, రాహుల్ జోడో యాత్రలు, విస్పష్టమైన విధానాలతో వైఖరుల రూపకల్పన ముఖ్యమైన కారణాలు. బీజేపీ విస్తరణను అడ్డుకోగలిగిన మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రేలను ప్రధానంగా చెప్పుకోవాలి. ప్రతిపక్ష పార్టీలను, మాజీ మిత్రపక్షాలను చీలికల ద్వారా బలహీనపరచాలనే ఆలోచనను ప్రజలు సమ్మతించరని మహారాష్ట్ర నిరూపించింది. ద్రవిడ వాదానికి తాను పెట్టనికోటనని తమిళనాడు మరోసారి నిరూపించుకుంది. దేశంలోని ఈ నాయక బాహుళ్యం ఎక్కడికక్కడ ఆత్మరక్షణ చేసుకోవడంతో పాటు, అవాంఛనీయమైన అధిక మెజారిటీలను నిరోధించగలిగింది. పాపం, నవీన్ పట్నాయక్ బీజేపీని సొంతంగా ఢీకొని, నష్టపోయారు.

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటికి, బీజేపీ ఘనవిజయమే ఖాయమన్న అభిప్రాయం దేశంలో నెలకొని ఉన్నది. అధికారపక్షం తగిన రాజకీయ నినాదాలతో సర్వసన్నద్ధంగా ఉన్నట్టు కనిపించింది. మొదటి రెండు దశల ప్రచారంలో సాధారణ అంశాలే వినిపించగా, మూడోదశనుంచి ప్రధాని మాటలో తీవ్రత, విభజనవాదం పెరిగాయి. ప్రధానిహోదాను కూడా ఖాతరు చేయకుండా, ఊహించని రీతిలో నరేంద్రమోదీ మాట్లాడసాగారు. ఆయన అట్లా మాట్లాడడానికి, ఓటర్లలో కనిపిస్తున్న అనాసక్తి కారణమన్న విశ్లేషణలు మొదలయ్యాయి. తక్కిన అన్నిదశలలోను, చివరి రోజుతో సహా, నరేంద్రమోదీ వివాదాస్పదమైన అంశాలే మాట్లాడుతూ వచ్చారు. మోదీ రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటున్నారని ఇండియా కూటమి, కాంగ్రెస్ కూటమి బీసీ, ఎస్సీల రిజర్వేషన్లు తగ్గించి ముస్లిములను ఇవ్వాలనుకుంటున్నదని మోదీ పరస్పర ఆరోపణలు సంధించుకున్నారు. మోదీ విభజన వాదానికి పెద్దగా ఆమోదం లభించలేదని ఫలితాలు సూచిస్తున్నాయి. అంతేకాదు, రామమందిర ప్రతిష్ఠను, రాజకీయాలను ప్రజలు వేరువేరుగానే పరిగణించారని తెలుస్తోంది. అయోధ్య (ఫైజాబాద్) స్థానంలో బీజేపీ ఓడిపోయిందంటే అర్థం ఏమిటి?

ఉమ్మడి పౌరస్మృతి, రాజ్యాంగం నుంచి సెక్యులర్ పదం తొలగింపు, ఒకే దేశం–ఒకే ఎన్నిక, నియోజకవర్గాల పునర్విభజన, జీఎస్టీ పరిధిలోకి పెట్రో ఉత్పత్తులు వంటి అనేక అంశాలు బీజేపీ ఎజెండాలో ఉన్నాయి. ఈ అంశాలపై ప్రతిపక్షాలకు, ప్రాంతీయ పార్టీలకు భిన్నాభిప్రాయాలు, సొంత ప్రతిపాదనలు ఉన్నాయి. వీటికి సొంతంగా అధిక మెజారిటీ కావాలి, రాష్ట్రాలలో కూడా సొంతప్రభుత్వాలు ఉండాలి. ప్రాంతీయ పార్టీలను సాధ్యమైనంతగా అప్రధానం, బలహీనం చేయాలన్నది మోదీ నాయకత్వంలోని బీజేపీ ఆశయం. తమ ప్రభుత్వాలు ఉన్నచోట తప్ప, ఇతర ప్రభుత్వాలు ఉన్న చోట, ముఖ్యంగా ప్రాంతీయపార్టీలు ఉన్న ప్రభుత్వాలు ఉన్నచోట నిధుల పంపకంలో గానీ, గవర్నర్‌ల జోక్యంతో కానీ ఇబ్బందులు కల్పించడం గత పదేళ్లుగా చూస్తూ ఉన్నదే. అయితే, అనుకున్నంత బలం సమకూరదేమోనన్న భయం ఏ మూలో ఉండడంతో బీజేపీ ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయపార్టీలతో కూటమిలోకి వచ్చింది.

ఎవరిమీదా ఆధారపడనక్కరలేని స్థితిలో, కేంద్రప్రభుత్వ దర్యాప్తు ఏజెన్సీలను ప్రతిపక్షాల మీద ప్రయోగించడానికి, రాజకీయనేతలను జైళ్లలో పెట్టడానికి బీజేపీ ప్రభుత్వానికి వెసులుబాటు లభించింది. రాష్ట్రాల అధికారాలను కుదించే అనేక నిర్ణయాలను కూడా గత పదేళ్లలో యథేచ్ఛగా తీసుకోగలిగారు. సంకీర్ణ ప్రభుత్వాలను నడిపేవారు ఏకాభిప్రాయ సాధనలో నిమగ్నం కావలసి ఉంటుంది. అందుకు వాజపేయి, మన్మోహన్ సింగ్‌కు ఉన్నటువంటి మృదు స్వభావం అవసరం. నరేంద్ర మోదీ తానే మూడోసారి ప్రధాని కాదలచుకున్నట్టు, మంగళవారం సాయంత్రం ఢిల్లీలో పార్టీ కార్యక్రమంలో ఇచ్చిన సందేశం సూచిస్తోంది. ప్రస్తుత విజయాన్ని ఎన్డీఏ విజయంగానే చెబుతున్నారు, రాబోయే ప్రభుత్వాన్ని ఎన్‌డీఏ ప్రభుత్వంగానే సంబోధించారు. అవినీతిపై చండశాసనంలో తగ్గేదే లేదని, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో ముందుకే వెడతామని ఆయన గట్టిగా చెప్పారు. 2019 నాటి సంబరాలతో పోల్చినప్పుడు, ఇప్పటి పార్టీ కార్యక్రమం నీరసంగానే కనిపించింది.

లోక్‌సభ ఫలితాలు మోదీ పరాజయాన్నే సూచిస్తున్నాయని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. బీజేపీ ఎన్నికల ప్రచారం అంతా మోదీ వ్యక్తి ప్రతిష్ఠచుట్టూ జరిగినందున, మెజారిటీ పొందలేకపోవడం మోదీ వ్యక్తిగత అపజయంగా పరిగణించడంలో తప్పేమీ లేదు. మోదీ, అమిత్ షా ఇద్దరే మొత్తం పరిపాలనాచక్రాన్ని, రాజకీయచక్రాన్ని ఇంత కాలం తిప్పుతూ వచ్చినందున, సంప్రదింపులు, సమన్వయం అవసరమైన నూతన ప్రభుత్వాన్ని వారు సౌకర్యంగా నిర్వహించగలరా అన్న అనుమానం రావడం సహజం. తాను తప్పుకుంటానని మోదీ పార్టీ ముఖ్యుల ముందు ప్రస్తావించారేమో తెలియదు కానీ, ప్రస్తుతానికి పాత నాయకద్వయమే అగ్రపీఠాలపై కొనసాగుతారనిపిస్తోంది.

ఇండియా కూటమి నుంచి చంద్రబాబు నాయుడుకు, నితిశ్ కుమార్‌కు సూచనలు వెళ్లాయని చెబుతున్నారు కానీ, వారు అందుకు అంగీకరించే అవకాశం లేదు. ఈ తరుణంలో వారు తమ భాగస్వాములను మార్చుకోవడం నైతికం కాదు. కాకపోతే, ప్రజాస్వామిక సంప్రదాయాలను అనుసరించేట్టు, విభేదించేవారితోనూ విపక్షాలతోనూ వేధింపు ధోరణిలో వ్యవహరించకుండా బీజేపీని మిత్రపక్షాలు కట్టడి చేయగలిగితే బాగుండునని ప్రజాస్వామికవాదులు ఆశిస్తున్నారు.

ఈ ఎన్నికలు నిరూపించిన మరొక ముఖ్యమైన అంశం, మతం పేరుతో, జాతీయత పేరుతో ఎంతటి ఉద్వేగాలను వ్యాపింపజేసినా, అవి దైనందిన జీవన సమస్యల నుంచి ప్రజలను ఎంతోకాలం దృష్టి మళ్లించలేవు. ఈ ఎన్నికలఫలితాలు గ్రామీణ భారతంలోని సంక్షోభపరిస్థితులను సూచిస్తున్నాయని, ప్రజలు స్పష్టంగా ఒక సంకేతం పంపించారని విశ్లేషకులు చెబుతున్నారు.

ప్రజాప్రతినిధుల అరాచక హింసోన్మాదాన్ని, అవినీతిని ఓటు ఆయుధంతో తిప్పి కొట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు, తమ కొత్త ప్రభుత్వం ద్వారా విభజనానంతర సమస్యల పరిష్కరించుకుంటారని, అన్ని హంగుల రాజధానితో సహా అభివృద్ధి ఆకాంక్షలన్నిటిని సాధించుకుంటారని ఆశిద్దాం. ●

బాబు నాయకత్వానికి, కూటమి దక్షతకు పట్టం

చంద్రబాబు పాలనలో 2014–19 మధ్య అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాలు లబ్ధిపొందాయి. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం సమపాళ్లలో జరిగింది. ప్రజాస్వామ్యయుతంగా పాలన నడిచింది. 2019–24 మధ్య జగన్ పాలన చంద్రబాబు పాలనకు పూర్తి విరుద్ధంగా నడిచింది. ఆ తేడాను ప్రజలు అనుభవపూర్వకంగా అర్థం చేసుకున్నారు. జగన్‌ను గెలిపించి మోసపోయామని ప్రజలు బాధపడుతున్న సమయంలో అక్రమ కేసులతో చంద్రబాబును 53 రోజులు జైల్లో నిర్బంధించారు. భువనేశ్వరిని శాసనసభలో అవమానపరచడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. లోకేష్ ప్రజాగళాన్ని అడ్డుకోవడం, పవన్‌కళ్యాణ్ వ్యక్తిత్వంపై దాడి చేయడం ప్రజలకు కోపాగ్ని రగిల్చింది. అంతిమ నిర్ణేతలు ప్రజలే గాని నిర్బంధాలు, మద్యం పీపాలు కాదని ఈ ఎన్నికలు రుజువు చేశాయి.

ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఇది అతిపెద్ద ప్రజా తీర్పు. జగన్‌కు ప్రతిపక్ష హోదాను కూడా ప్రజలు ఇవ్వలేదు. విధ్వంసం నుండి రాష్ట్రాన్ని చంద్రబాబు పాలన మాత్రమే గట్టెక్కించగలదని ప్రజలు భావించి ఇచ్చిన తీర్పు ఇది. మోసపోయిన పేదలు ఇచ్చిన తీర్పు. భవిత కోసం యువత ఇచ్చిన తీర్పు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఇచ్చిన తీర్పు. తమ ఆస్తులు, ప్రాణాలు కాపాడుకోవడానికి సకల జనులు ఇచ్చిన తీర్పు. ప్రజాస్వామ్య పరిరక్షణకు మేధావులు ఇచ్చిన తీర్పు. మోదీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నాయకత్వాలకు ప్రజలు పట్టం కట్టిన తీర్పు.

ఈ అధికారం చంద్రబాబుకు పూలబాట కాదు. రూ. 13 లక్షల కోట్లు అప్పుతో ఏడాదికి రూ.50 వేల కోట్ల వడ్డీ, అసలు వాయిదాల చెల్లింపు భారం మోయాల్సి వుంది. వివిధ వర్గాలకు జగన్ పెట్టిన బకాయిలు రూ.2 లక్షల కోట్ల చెల్లింపులు చేయాల్సి వుంది. మేనిఫెస్టో హామీలు అమలు చేయాలి. పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేయాల్సి వుంది. అమరావతి నిర్మాణం చేసి ఉద్యోగాలు, సంపద సృష్టి చేయాల్సి ఉంది. నీలి మీడియా, జగన్ మాఫియా దుష్ప్రచారాలు, దాడులు ఎదుర్కోవాల్సి వుంటుంది. ఈ విజయంతో కూటమి శ్రేణులు నమ్రత పెంచుకుని ప్రజాభిమానాన్ని మరింత పెంచుకోవాలి.



2004లో చంద్రబాబు ఓడిపోకుండా వుంటే నేడు ప్రతి జిల్లా కేంద్రం మరో సైబరాబాద్ అయి వుండేది. 2019లో ఓడిపోకుండా వుంటే నేటికి 175 నియోజకవర్గ కేంద్రాలు ఉపాధి కల్పనా కేంద్రాలుగా అభివృద్ధి అయి వుండేవి. రాష్ట్రానికి జగన్ విధ్వంసం వల్ల కలిగిన నష్టాన్ని అధిగమించాలి. అందుకు చంద్రన్న నాయకత్వమే తగినదని ప్రజలు నిర్ణయించారు. అందుకే, క్లాసు, మాసు ఒక్కటై బందిపోట్ల ముఠాను చిత్తుచిత్తుగా ఓడించాయి. జగన్ అండ్ కో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపాడు. విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది పేదల ఆరోగ్యాలను పాడు చేశాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, అగ్రవర్ణ పేదల అసైన్‌మెంట్ భూములు 10 లక్షల ఎకరాలు కొల్లగొట్టారు. లక్ష కోట్ల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించాడు. పంచాయతీలు, మున్సిపాలిటీల నిధులు దారిమళ్లించి స్థానిక పాలనను నిర్వీర్యం చేశారు. పోలవరాన్ని గండికొట్టి కరువుకోరలకు ప్రజల్ని బలిపెట్టాడు. విశాఖ భూ కబ్జాల కోసం అమరావతిపై నిందలు మోపి ఉద్యోగాలు, సంపద సృష్టించే రాజధాని లేకుండా చేశాడు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం మాఫియాగా మారి రూ.10 లక్షల కోట్లు విలువ గల ప్రకృతి వనరుల్ని, ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టారు. ప్రయివేట్ ఆస్తుల్ని, భూముల్ని కబ్జా చేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. ప్రశ్నించిన పౌరుల్ని, మీడియాను, మేధావుల్ని, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో తోయించాడు. చిన్నాన్న హంతకుల్ని కూడా కాపాడే దుర్మార్గ స్థితికి దిగజారాడు. తన నేరాలు, ఘోరాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి కుల, మత, ప్రాంతీయ విద్వేషాల్ని రెచ్చగొట్టాడు. పదిచ్చి వంద గుంజుకొన్న వైనాన్ని పేదలు అర్థం చేసుకున్నారు. తన స్వార్థ రాజకీయం కోసం 30 మందికి పైగా పింఛన్‌దారుల ప్రాణాలు పోగొట్టి శవ రాజకీయం చేశాడు. గులకరాయి దాడి కథ నడిపి ఓ బీసీ బిడ్డను 45 రోజులు జైలుపాలు చేశాడు. కోడికత్తి డ్రామాతో దళిత యువకుణ్ణి ఐదేళ్లు జైలుపాలు చేశాడు. పేదల్ని ఇలా కాల్చుకు తిని పేదల మనిషిగా కపట ప్రేమ ఒలకబోశాడు. పేదల ద్రోహి జగన్ అని, పేదల పెన్నిధి చంద్రన్న అని గుర్తించి నైకాపాకు పేదలు తగిన శాస్తి చేశారు. అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాలు కూటమికి అఖండ విజయం చేకూర్చాయి. రాష్ట్ర చరిత్రలో ప్రతిపక్ష నాయకత్వ హోదా కోల్పోయింది జగన్ ఒక్కడే.

– గురజాల మాల్యాద్రి
టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి

మోదీ మ్యాజిక్ ఏమయింది?

'రాసిన అక్షరం కన్నా ఉపన్యాసాలే జనాన్ని ప్రభావితం చేస్తాయని నాకు తెలుసు. మహా మహా రచయితలు సాధించలేని మార్పు ఈ భూమిపై గొప్ప వక్తలే సాధించారు' అని జర్మనీ నియంత హిట్లర్ తన ఆత్మకథ 'మెయిన్ కాంఫ్' (ఆంగ్లంలో 'మై స్ట్రగుల్') ముందు మాటలో రాశారు. కాని నేతలు ఎంత గొప్ప వక్తలైనా వారి మాటల్లో నిజాయితీ లేకపోతే, రోజుకో రకంగా మాట్లాడితే, మాట్లాడిన మాటల్లో అబద్ధాలున్నాయని తేలితే ప్రజలు ఆ మాటల్ని విశ్వసించరని ఎవరికి ఎప్పుడు ఎలా బుద్ధి చెప్పాలో వారికి బాగా తెలుసని మంగళవారం నాడు వెల్లడైన 18వ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఈ ఫలితాలను సువర్ణ ఘట్టంగా భావించవచ్చు.

ఒక దశాబ్ద కాలం (2014–24)లో దేశంలో అన్ని వ్యవస్థలపై పట్టు సాధించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ తానేమి చేసినా ప్రజలు హర్షిస్తారని, కేవలం తన ప్రచారంతోనే వారు మైమరిచిపోయి బీజేపీకి పట్టం కడతారని ఆశించినట్లు అర్థమవుతోంది. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా ఆయన దాదాపు 200 ఎన్నికల సభల్లో ప్రసంగించారు. వివిధ భాషల్లో కనీసం 50 టీవీ చానెల్స్‌కు ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఎన్నికలు లేనప్పుడు కూడా ఆయన నెలకు కనీసం 20 ప్రసంగాలు చేశారు. టీవీ చానెల్స్, సోషల్ మీడియా యుగం కనుక తన హావభావాలతోనూ, ధ్యానముద్రలతోనూ కూడా జనాన్ని ఆయన ప్రభావితం చేయాలనుకున్నారు. తన పేరును తానే వందలసార్లు ఉచ్చరించారు. బీజేపీకి స్టార్ క్యాంపెయినర్లు ఎంతో మంది ఉన్నప్పటికీ మోదీయే అసలైన స్టార్ క్యాంపెయినర్‌గా వ్యవహరించారు. నూతన పార్లమెంట్ భవనం ప్రారంభం నుంచి రాముడి ప్రాణప్రతిష్ఠ వరకు తానొక్కడే అన్నట్లుగా వ్యవహరించారు. పదే పదే ఒకే మాట చెబితే జనం నమ్ముతారేమోనని భావించి చార్ సౌ పార్ (400కు పైగా) సీట్లు సాధిస్తామని చెప్పుకున్నారు. కాంగ్రెస్ ఈ సారి 50 సీట్లు కూడా దాటదని చెప్పారు. తానేది చెబితే జనం అది నమ్ముతారని పరిపూర్ణంగా విశ్వసించిన మోదీ ప్రతిపక్షాలు ప్రజల వనరులను ముస్లింలకు పంచిపెడతారని చెప్పేందుకు కూడా వెనుకాడలేదు. మహాత్ముడిపై రిచర్డ్ అటెన్ బరో సినిమా తీయక ముందు గాంధీ ఎవరో లోకానికి తెలియదని చెప్పేందుకు కూడా ఆయన తెగించారు!

రోజురోజుకూ ఒక వ్యక్తి కేంద్రీకృత వ్యవస్థగా మారిన భారతీయ జనతా పార్టీకి మోదీ తిరుగులేని నాయకుడే కావచ్చు, ఆయన నాయకత్వానికి ఆయనే ముగ్ధుడై తనది కారణ జన్మ అని, దేవుడే తనను పంపించాడని చెప్పుకున్నారు. పూరీ జగన్నాథుడే మోదీ భక్తుడని బీజేపీ అధికార ప్రతినిధి ఒకరు వాక్రుచ్చారు. మోదీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ నిర్మాణపరంగా ఎంతో ఎదిగిపోయిందని, దానికి ఆర్ఎస్ఎస్ వంటి సంస్థ అవసరం ఇక ఏ మాత్రం లేదని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డాయే ప్రకటించారు. గంటకు పైగా ఇంటర్వ్యూలు చేయడం తప్ప ప్రజల మనసుల్లో ఉన్న ప్రశ్నలను లేవనెత్తాలని జర్నలిస్టుల రూపంలో వచ్చిన టీవీ ప్రతినిధులు కూడా అనుకోలేదు. ఏమైతేనేం దాదాపు 80 రోజులుగా జరిగిన ఎన్నికల ఘట్టంలో ఎన్నో నాటకీయ దృశ్యాలు, భావోద్వేగ ప్రసంగాలు, ఉత్కంఠభరితమైన సన్నివేశాలు చూసే అవకాశం కలిగింది. అంతిమంగా ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన దాదాపు డజన్ సంస్థలు ఎన్డీఏకు 350కి పైగా స్థానాలు లభిస్తాయని, మోదీ అన్నట్లుగా 400 దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదని ప్రకటించడంతో ఈ దేశంలో మీడియా సంస్థల ధైర్యం ఎంత దిగజారిపోయిందో, ఎందుకు వారు భయోత్పాతానికి గురయ్యారో అర్థం అవుతుంది. కేవలం షేర్ మార్కెట్ పతనం కాకుండా ఉండేందుకే వారు అలా చేశారా అన్న అనుమానాలూ లేకపోలేదు.

నిజానికి మోదీని ఢీకొనడం అంత సులభం కాదని, ఆయన ఏ విధంగానైనా తాను అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని అనుకున్నవారే ఎక్కువగా ఉన్నారు. చండీగఢ్‌లో మేయర్ ఎన్నికల్లో బ్యాలట్ పేపర్లలో మార్పులు చేయడం, సూరత్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పేరును ప్రతిపాదించినవారు రిటర్నింగ్ అధికారి వద్దకు రాలేకపోవడం, ఇండోర్‌లో నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి చివరి నిమిషంలో నామినేషన్ ఉపసంహరించుకోవడం, ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ఇద్దరు ముఖ్యమంత్రులు అరెస్టు కావడం వంటి ఘట్టాల తర్వాత ఇక మోదీ ఘన విజయాన్ని ఎవరు ఆపగలరులే అని చాలా మంది భావించారు. ఈడీ, సిబిఐ వంటి సంస్థలు సృష్టించిన భయోత్పాతం అంతా ఇంతా కాదు. పార్లమెంట్‌లో చర్చలు లేకుండా, ప్రతిపక్షాలు లేకుండా బిల్లులు ఆమోదించడంతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందనిపించింది. ఎన్నికల బాండ్లపై సుప్రీం తీర్పుతో బీజేపీ అక్రమ నిధుల వసూళ్ల గురించి జనానికి తెలిసినా పెద్దగా పట్టించుకోలేరేమో అనిపించింది. కాని ఆశ్చర్యకరంగా ఎన్నికల ఫలితాలను చూస్తే మోదీ మాయాజాలం చాలా మటుకు మాయమైపోయినట్లు అర్థమవుతోంది.



■ ఎ. కృష్ణారావు
ఇండియాగేట్

నిజానికి ఈ ఎన్నికల్లో ప్రతిపక్షాలు అవసరమైనంత



> నిజానికి బీజేపీ నుంచి గెలిచిన వారిలో ఒరిజినల్ బీజేపీ నేతలకన్నా బయటి పార్టీల నుంచి వచ్చిన వారు చెప్పుకోదగ్గ సంఖ్యలోనే ఉన్నారు. మోదీ మూలంగానే బీజేపీకి ప్రాభవం ఏర్పడిందని చెప్పడానికి వీల్లేదు. 2014లో కొన్ని సామాజిక, చారిత్రక, ఆర్థిక కారణాల వల్ల బీజేపీకి ప్రజలు పట్టం కట్టారు. పుల్వామా, బాలాకోట్ సంఘటనలు జరగకపోతే 2019లో బీజేపీకి మెజారిటీ వచ్చేది కాదేమో? కేవలం మోదీ పేరును మార్మోగిస్తే సరిపోదని 2024లో తేలిపోయింది.

సంఘటితంగా పనిచేయలేదు. ఇండియా కూటమి ఏర్పాటైన కొద్ది రోజుల్లోనే ఆ పార్టీలో సీనియర్ నాయకుడు నితీశ్ కుమార్ ప్లేటు ఫిరాయించి మరోసారి బీజేపీతో చేతులు కలిపారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమత బెనర్జీ పశ్చిమ బెంగాల్‌లో ఇండియా కూటమి సభ్యులకు తగినన్ని సీట్లు ఇచ్చేది లేదని చెప్పేశారు. పంజాబ్‌లో కూడా కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చింది. కాంగ్రెస్ ఖాతాలను స్తంభింపచేయడంతో ఆ సంస్థ ఆర్థికంగా బలహీనపడింది. మధ్యప్రదేశ్, హర్యానాలాంటి చోట్ల బలమైన కాంగ్రెస్ నేతల్ని బీజేపీ తన వైపునకు తిప్పుకుంది. పశ్చిమ బెంగాల్‌లో ప్రతిపక్ష పార్టీలను నిలువునా చీల్చారు. ఎన్నో బలహీనతలు, సమస్యలు, వనరుల లోపాల మధ్య కొట్టుమిట్టాడుతూ ప్రతిపక్షాలు ప్రచారాన్ని నిర్వహించాయి. మోదీ, ఆయన దళం చేసిన భారీ ప్రచారం ముందు ప్రతిపక్షాల ప్రచారం వెలవెలబోయినట్లు కనిపించింది. అయినప్పటికీ ఇవాళ బీజేపీ గత రెండు ఎన్నికల్లో మాదిరి మెజారిటీ సీట్లు సాధించలేకపోవడం, ఇండియా కూటమికీ, ఎన్డీఏకు మధ్య సీట్ల వ్యత్యాసం బాగా తగ్గిపోవడం మోదీ ఏకచత్రాధిపత్యాన్ని జనం కోరుకోవడం లేదని అనుకోవడానికి ఆస్కారం కలిగిస్తుంది.

ఉత్తరప్రదేశ్ లాంటి బీజేపీ కంచుకోటలో సగానికి సగం సీట్లు కోల్పోవడం, అయోధ్య భాగంగా ఉన్న ఫైజాబాద్‌లోనే బీజేపీ అభ్యర్థి ఓడిపోవడం దేనికి సంకేతం? గతంలో కూడా బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత జరిగిన నాలుగు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ పరాజయం పాలైంది. అయోధ్యలో నాడు కూడా బీజేపీ అభ్యర్థి ఓటమి పాలయ్యారు. ఇప్పుడు రామమందిర నిర్మాణం తర్వాత కూడా యూపీలో బీజేపీ ప్రాభవం తగ్గిపోవడం ఏ సంకేతాలు పంపిస్తున్నాయి? రామమందిర నిర్మాణం కల్పించిన భావోద్వేగాలు పొంగే కాని, వాపు కాదని, ఈ దేశంలో మతాన్ని రాజకీయాలతో సమ్మిళితం చేయడాన్ని రాజ్యాన్ని ప్రజలు విశ్వసించడం లేదని అనుకోవాలా? లేక ప్రధానమంత్రి నరేంద్రమోదీ మతాన్ని తన స్వంత రాజకీయాలకు ఉపయోగించుకోవడాన్ని జనం హర్షించడం లేదని భావించాలా? నిజానికి మోదీ వన్ మాన్ షోను కొందరు ఆర్ఎస్ఎస్ నేతలే హర్షించలేదు. ఈ ఎన్నికల్లో మోదీకి సంపూర్ణ మెజారిటీ రాకపోతేనే మంచిదని, వస్తే తమను కూడా లెక్కచేయరని అనుకున్న ఆర్ఎస్ఎస్ పెద్దలు కూడా ఉన్నారు. ఎందుకో నాగపూర్ కూడా ఈ సారి అన్యమనస్కంగానే వ్యవహరించింది. ఆర్ఎస్ఎస్ పూర్తిగా బీజేపీని వదిలేస్తే ఈ 240 సీట్లు కూడా వచ్చేవి కావని అనుకునేవారు ఉన్నారు.

నిజానికి బీజేపీ నుంచి గెలిచిన వారిలో ఒరిజినల్ బీజేపీ నేతలకన్నా బయటి పార్టీ నుంచి వచ్చిన వారు చెప్పుకోదగ్గ సంఖ్యలోనే ఉన్నారు. ఉదాహరణకు తెలంగాణలో బీజేపీ నుంచి గెలిచిన వారిలో సగానికి పైగా ఇతర పార్టీల నుంచి వచ్చినవారే. కేరళలో సినీనటుడు సురేష్ గోపి బీజేపీ బలంతో కన్నా తన వ్యక్తిగత ఆకర్షణ ఆధారంతో గెలిచారనవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం మద్దతు లేకపోతే బీజేపీకి అసెంబ్లీలో కాని, పార్లమెంట్‌లో కాని ఒక్క సీటు కూడా వచ్చే అవకాశం లేదు. అందువల్ల మోదీ మూలంగానే బీజేపీకి ప్రాభవం ఏర్పడిందని చెప్పడానికి వీల్లేదు. 2014లో కొన్ని సామాజిక, చారిత్రక, ఆర్థిక కారణాల వల్ల భారతీయ జనతా పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. పుల్వామా, బాలాకోట్ సంఘటనలు జరగకపోతే 2019లో కూడా బీజేపీకి మెజారిటీ వచ్చేది కాదని చెప్పేవారు కూడా లేకపోలేదు. 2024లో కేవలం మోదీ పేరును మార్మోగిస్తే సరిపోదని తేలిపోయింది.

ఏమైతేనేం పది సంవత్సరాల తర్వాత దేశంలో మళ్లీ సంకీర్ణ రాజకీయాలు ప్రారంభమయ్యాయి. రెండుసార్లు అఖండమైన మెజారిటీతో బీజేపీని గెలిపించినప్పటికీ మోదీ మళ్లీ దేశం సంకీర్ణ యుగంలోకి వెళ్లకుండా చేయలేకపోయారు. ఇది కూడా మంచి పరిణామమే. రాష్ట్రాల ఆకాంక్షలను విస్మరించకుండా ఉండేందుకు ఇది తోడ్పడుతుంది. నిజానికి ఈ పదేళ్ల ప్రజాస్వామికంగా, ఏకాభిప్రాయ సాధనతో పరిపాలన సాగించి ఉంటే, ప్రతిపక్షాలనూ విశ్వాసంలోకి తీసుకుని ఉంటే, అన్ని వ్యవస్థల్నీ నియంత్రణలోకి తీసుకోకుండా వాటిని పారదర్శకంగా స్వేచ్ఛగా పని చేయించి ఉంటే, ఏడాదికి కనీసం ఒక్క విలేఖరుల సమావేశమైనా నిర్వహించి అరమరికలు లేకుండా మాట్లాడి ఉంటే, ప్రతిపక్షాలను అణచివేయాలన్న ఆలోచనను వదిలిపెట్టి ఉంటే మోదీ మళ్లీ భారీ మెజారిటీతో తిరిగి వచ్చేవారేమో. ఒక బలమైన వ్యవస్థ, బలమైన భావజాలం ఉన్నప్పటికీ అవి ఒక వ్యక్తి చుట్టూ తిరిగితే విజయవంతం కాలేవని ఈ ఎన్నికలు స్పష్టం చేశాయి.

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

స్వచ్ఛమైన పర్యావరణమే గొప్ప వారసత్వ ఆస్తి!

భూమిపై ఉన్న అన్ని జీవులకు పర్యావరణం ప్రాథమిక జీవన సహాయక వ్యవస్థ. ఇది సహజ, మానవ నిర్మిత భాగాల కలయిక. సహజ భాగాలలో గాలి, నీరు, భూమి, జీవులు ఉన్నాయి. రోడ్లు, పరిశ్రమలు, భవనాలు మొదలైనవి మానవ నిర్మిత భాగాలు. సహజ వాతావరణాన్ని నాలుగు ప్రధాన భాగాలుగా విభజించవచ్చు – బయోస్పియర్, లిథోస్పియర్, హైడ్రోస్పియర్, అట్మాస్పియర్. భూమిపై పొరను లిథోస్పియర్ అని పిలుస్తారు. ఇది రాళ్ళు, ఖనిజాలతో చేసిన నేల పలుచని పొర. హైడ్రోస్పియర్ సముద్రాలు, మహాసముద్రాలు, నదులు, సరస్సులు, చెరువులు మొదలైన నీటి వనరులను కలిగి ఉంటుంది. నీటి ఆవిరి, వాయువులు, ధూళి కణాలతో కూడిన వాతావరణం భూమిని చుట్టుముట్టే గాలి పొర. మానవులు, మొక్కలు, జంతువులతో కూడిన జీవ ప్రపంచం జీవగోళాన్ని ఏర్పరుస్తుంది. పర్యావరణాన్ని తయారు చేయడంలోనూ, విచ్ఛిన్నం చేయడంలోనూ మానవులు భారీ పాత్ర పోషిస్తున్నారు. భూమిపై అత్యున్నత మేధోశక్తిగా, మానవులు పర్యావరణ క్షేమాన్ని చాలావరకు ప్రభావితం చేస్తారు. అన్ని జీవులపై పర్యావరణ ప్రభావం మానవులు పర్యావరణంతో వ్యవహరించే విధానానికి నేరుగా అనులోమానుపాతంలో వుంటుంది. గాలి, నీరు లేదా భూమి లేకుండా ఎలాంటి ఉనికి సాధ్యం కాదు.

భూమిపై సంచరించే అన్ని రకాల ప్రాణుల ఉనికికి పర్యావరణమే ప్రాథమిక మూలం. అయితే, నేడు పర్యావరణం విపరీతంగా దోపిడీ చేయబడుతోంది, దీని కారణంగా పర్యావరణ పరిస్థితులు రోజురోజుకు అధ్వాన్నంగా మారుతున్నాయి. గాలి, నీరు మరియు భూమి కాలుష్యం, మైనింగ్, పారిశ్రామికీకరణ, ఆధునిక పట్టణీకరణ, అటవీ నిర్మూలన, రసాయన వ్యర్థాల విడుదల వంటివి పర్యావరణం క్రమంగా క్షీణించడానికి కారణమయ్యే కొన్ని ప్రధాన కారకాలు.

పర్యావరణపు వేగవంతమైన క్షీణతను తగ్గించడానికి ప్రపంచ నాయకులు కృషి చేస్తున్నారు. అలాగే ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలు పర్యావరణ సమస్యలను అరికట్టడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి, చర్యలు తీసుకోవడానికి చొరవతో ముందుకు వచ్చాయి. ఈ కార్యక్రమాల్లో కొన్ని 2019 సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ సమ్మిట్, 2019 క్లైమేట్ యాక్షన్ సమ్మిట్, సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ కోసం 2030 ఎజెండా, పారిస్ ఒప్పందం, ఇంకా నదుల సంరక్షణ, అటవీ పెంపకం, తీర నిర్వహణ, చిత్తడి నేల పరిరక్షణ మొదలైన అనేక ఇతర కార్యక్రమాలు చేపట్టాయి. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మొక్కుబడి కార్యక్రమాలు చేస్తున్నాయి. ప్రచార ఆర్భాటంగా పర్యావరణ దినోత్సవం రోజున కొన్ని మొక్కలు నాటుతున్నాయి. నాయకుల పర్యటనల సందర్భంగా అవి అడ్డుగా ఉంటున్నాయని అధికారులు కొన్ని చెట్లను నరికేస్తున్నారు. ఇలాంటి విధానాలకు స్వస్తి చెప్పాలి. చిత్తశుద్ధితో మొక్కలు నాటి, వాటి పోషణ భారాన్ని కూడా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో స్వీకరించాలి. కవులు, రచయితల నుండి పర్యావరణ సాహిత్యాన్ని ఆహ్వానించి, ప్రోత్సహించి పుస్తకాలుగా అచ్చేసి రేపటితరానికి అందించాలి. పర్యావరణం కేంద్రంగా పాఠ్యపుస్తకాలను రూపొందించాలి.

వన్యప్రాణులు, వివిధ జాతుల మనుగడ కోసం పర్యావరణాన్ని పరిరక్షించడం అవసరం. వాతావరణ మార్పుల వినాశకరమైన వేగంతో, కాలుష్యం – పర్యావరణ దోపిడీ ఫలితంగా, పర్యావరణానికి మరింత నష్టం జరగకుండా రక్షించే మార్గాలను కనుగొనడం మొదటి ప్రాధాన్యతగా వుండాలి. పర్యావరణాన్ని మానవ దోపిడీకి ముందున్న పూర్వ స్థితికి తీసుకురావడం చాలా ముఖ్యమైన, ఏకైక పరిష్కారం.

కొందరు తమ స్వార్థం కోసం కొండల్ని పిండి చేస్తున్నారు, చెట్లన్నీ నేల కూలుస్తున్నారు, నీటి నిల్వల్ని పీల్చేస్తున్నారు, జంతువుల్ని వేటాడి చంపుకు తింటున్నారు, పక్షుల్ని కాల్చుకు తింటున్నారు. మొత్తం పర్యావరణాన్ని దోచేసి ఆర్థిక నిల్వల్ని పెంచుకుంటున్నారు. రేపటి తరానికి అసలు పర్యావరణ పచ్చదనపు ఆనవాలు లేకుండా చేస్తున్నారు. మంచి గాలి, నీరు, భూమి, ఆహ్లాదం లేకుండా రేపటితరం ఎలా జీవించగలుగుతుంది? ఆస్తులుంటే సరిపోతుందా? పీల్చేందుకు ఆక్సిజన్ అవసరం లేదా? పర్యావరణ పరిరక్షణంతా ప్రభుత్వ బాధ్యతగానే భావించకుండా ప్రజలు కూడా తమవంతుగా కృషి చేయాల్సిన అవసరం వుంది. పచ్చని పర్యావరణాన్ని కొల్లగొట్టడం మాని, మనిషికొక మొక్కయినా నాటాలి. ఆ కోట్లాది మొక్కలు నేలపై తల ఎత్తుకు నిలబడి, మన ఆరోగ్యాన్ని అనారోగ్యం వైపునకు వాలిపోకుండా నిలబెడతాయి.

– కలిమిశ్రీ, నవ్యాంధ్ర రచయితల సంఘం
(నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం)

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన చిరునామా ఎడిటోపేజీ, ఆంధ్రజ్యోతి, ప్లాట్–76, అశ్వినీ లే ఔట్, హుడా హైట్స్, రోడ్ నంబరు–70, జూబ్లీహిల్స్, హైదరాబాద్–500033. మెయిల్:editpage@andhrajyothy.com

ప్రభంజనం
ఏపీ తీర్పు @ 2024


'వరద' జోరులో 'కొట్టుకు పోయిన 'రాచమల్లు'

ఎన్డీయే కూటమి విజయంతో ఆనందోత్సాహాలు

- ఆది, సీఎం రమేష్ గెలుపుతో టపాసులు పేల్చిన అభిమానులు
- పెద్దమ్మ గుడివద్ద 101టెంకాయలు కొట్టిన కార్యకర్తలు


పెద్దమ్మ గుడి వద్ద 101 టెంకాయలు కొడుతున్న టీడీపీ, బీజేపీ నేతలు, కార్యకర్తలు

ఎర్రగుంట్ల, జూన్ 4: సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులు గెలుపుపై సర్వత్రా ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి. సీఎం.రమేష్ అనకాపల్లి లోక్‌సభ స్థానంలో 2.85లక్షల ఓట్లకు పైగా మెజార్టీతో గెలుపొందడంపై పోట్లదుర్తిలో కార్యకర్తలు పెద్దమ్మ గుడి వద్ద 101టెంకాయలు కొట్టారు. పెద్దఎత్తున బాణాసంచా పేల్చి అభిమానాన్ని చాటుకున్నారు. స్వీట్లు పంచుకుని పండుగ వాతావరణంలో తేలిపోయారు. ఆదినారాయణరెడ్డి జమ్మలమడుగు ఎమ్మెల్యేగా గెలవడంపై కూడా పెద్దఎత్తున మండలంలో సంతోషం వ్యక్తం చేశారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డికి పోట్లదుర్తిలో 1589ఓట్లు మెజార్టీ రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఎర్రగుంట్ల మండలంలో 1140ఓట్లు ఎన్డీయే కూటమి అభ్యర్థి సి.ఆదినారాయణరెడ్డికి మెజార్టీ రావడం విశేషం. ఎర్రగుంట్లలో నేతలు, కార్యకర్తలు బాణసంచాపేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు.


సీఎం రమేష్ ఇంటి ముందు టపాసులు కాలుస్తున్న అభిమానులు కార్యకర్తలు



ప్రొద్దుటూరు, జూన్ 4: రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ సృష్టించిన ప్రభంజనంతో ప్రొద్దుటూరులో 'వరద రాజులరెడ్డి' ధాటికి రాచమల్లు ప్రసాద్ రెడ్డి కొట్టుకు పోయాడు. దశాబ్ధకాలం తరువాత ప్రొద్దు టూరులో మళ్లీ టీడీపీ జెండా ఎగిరింది. వైసీపీ అభ్యర్థి రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని రెండు సార్లు గెలిపించిన ప్రొద్దుటూరు ప్రజలు మూడో సారి మాత్రం వైసీపీని మట్టికరిపించి టీడీపీ అభ్యర్థి నంద్యాల వరద రాజులరెడ్డిని 22,744 ఓట్ల మెజారిటీతో గెలిపించారు. వరదకు ఈవీఎంలలో 1,04,272 ఓట్లు రాగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 2414, 26 ఈటీపీబీఎస్ ఓట్లు రాగా మొత్తం 106712 ఓట్లు వచ్చాయి. రాచమల్లుకు ఈవీఎంలలో 82,919, పోస్టల్ బ్యాలెట్ 1034 ఓట్లు, ఈటీపీబీఎస్ ఓట్లు 15 రాగా, మొత్తం 83,968 ఓట్లు వచ్చాయి. ఈ గెలుపు ప్రజా విజయమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి వారికే అంకితం చేశారు

ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందు నుంచే ప్రొద్దుటూరులో టీడీపీ టిక్కెట్ వరదరాజులరెడ్డికి ఇస్తే ఆయన గెలుపు ఖాయమని పెద్దఎత్తున ప్రజల్లో అభిప్రాయం వ్యక్తమైంది. సర్వేల ఆధారంగా చంద్రబాబు కూడా నంద్యాల వరదరాజులరెడ్డికి టిక్కెట్టు కేటాయించారు. ప్రొద్దుటూరు టీడీపీ టిక్కెట్టు కోసం సురేష్‌నాయుడు, లింగారెడ్డి, ప్రవీణ్ రెడ్డి గట్టిగా ప్రయత్నించారు. వరదరాజులరెడ్డి గెలుపు గుర్రంగా సర్వేలు తేల్చడంతో ఆయనకే టిక్కెట్టు దక్కింది. దీంతో సురేష్ నాయుడు తన వర్గం అంతా వరదరాజులరెడ్డికి మద్దతు ఇచ్చి పార్టీ గెలుపుకోసం పాటు పడ్డారు. ఎన్నికలు సమీ పిస్తున్న చివరి రోజుల్లో వరదకు లింగారెడ్డి మద్దతు పలికారు. కానీ ప్రవీణ్ రెడ్డి మాత్రం ప్రొద్దుటూరులో టీడీపీ అభ్యర్థి గెలుపు కోసం ఎక్కడా నోరు విప్పలేదు. పైగా వైసీపీకి వేయమని చెప్పినట్లు ఆయనపై టీడీపీ నేతలు ఆరోపణలు చేశారు.

వైసీపీ అరాచకాలకు బుద్ధిచెప్పిన ప్రజలు

రాష్ట్రంలో వైసీపీ అరాచకాలకు ఈ ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధిచెప్పారు. ముఖ్యంగా ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు సాగించిన భూదందా, ఇసుక దందాలు, హత్యా, దౌర్జన్య రాజకీయాలపై ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పారు. .



- దశాబ్ది తర్వాత ప్రొద్దుటూరులో టీడీపీ జెండా రెపరెపలు
- రాచమల్లు పై 22,744 మెజార్టీ సాధింపు
- జోరువానలోనూ 'వరద'కు నీరాజనం
- వాడవాడలా టీడీపీ కార్యకర్తల సంబరాలు

టీడీపీ జెండా ఎగురవేయనీయనన్న రాచమల్లుకు షాక్

తాను బతికున్నంత వరకు ప్రొద్దుటూరులో టీడీపీ జెండా ఎగురనీయనని వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి శపథం చేశారు. అంతేకాకుండా టీడీపీ గెలిస్తే తాను ఊరు విడిచి పోతానని రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకొంటానని సవాల్ చేశారు. ప్రొద్దుటూరులో ప్రజలు టీడీపీ జెండాను ఎగిరేలా ఓట్లేసి రాచమల్లా ఇక ఇంటిదారి పట్టు అంటూ తీర్పునిచ్చారు. ఈ తీర్పు రాచమల్లు పెద్ద షాక్ గురిచేసింది. 6వ రౌండ్ కౌటింగ్ సాగుతుండగానే ఆయన ఇంటి బాట పట్టారు. రాచమల్లు శపథం ప్రకారం ఊరు విడిచి పోతారా, రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటారా వేచిచూడాలి.

పార్టీ కార్యాలయాల వద్ద బందోబస్తు

టీడీపీ వైసీపీ కార్యాలయాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పార్టీ కార్యకర్తలు ఎవరినీ పార్టీ కార్యాలయాల వద్దకు పోలీసులు అనుమతించలేదు. ఉదయం నుంచి పట్టణంలో ఎక్కడా దుకాణాలు తెరవలేదు. బస్సులు తిరగలేదు. పోలీసులు కర్ఫ్యూను అమలు చేశారు. దీంతో సాయంతం వరకు ప్రజలు రోడ్లపైకి రాకపోవడంతో నిర్మానుష్యంగా మారింది.

జోరు వానలోనూ జనం నీరాజనాలు

టీడీపీ గెలుపుతో ప్రొద్దుటూరులో కార్యకర్తలు విజయగర్వంతో పెద్ద ఎత్తున వాడవాడలా కేక్‌లు కట్ చేసి ప్రజలు పంచి పెట్టారు. సాయంతం 6 గంటలకు టీడీపీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రొద్దుటూరులోని బొజ్జవారి పల్లె సమీపాన చేరుకునే సరికి కార్యకర్తలు ప్రొద్దుటూరు శివాలరుల నుంచే పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికారు. లింగాపురం, ఖాదరబాదర, కొత్తపల్లె సర్కిల్, రిలయన్స్ పెట్రోల్ బంక్, శివాలయం సర్కిల్ రాజీవ్ సర్కిళ్లలో కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున ఆయన వెంట నడిచారు. భారీగా వాహనాల్లో జోరువానలోనూ ఊరేగింపుగా నెహ్రూరోడ్డులోని టీడీపీ పార్టీ కార్యాలయం వరకు వెళ్లారు.

వరద గెలిచె... వాన తెచ్చే

కొద్ది రోజులుగా జిల్లాలో అంతటా వర్షాలు కురుస్తున్నా ప్రొద్దుటూరులో మాత్రం వర్షం కురవలేదు. కానీ వరదరాజుల రెడ్డి గెలిచి ప్రొద్దుటూరు శివారులో అడుగు పెట్టగానే పెద్దఎత్తున వర్షం కురిసింది. ఈ వరద విజయం వానను సైతం వెంట బెట్టుకుని రావడంతో మరింత శుభసూచకంగా టీడీపీ కార్యకర్తలు భావిస్తున్నారు.

ఆంక్షల నడుమ విజయోత్సవ సంబరాలు

రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలన అంతం కావడంతో ప్రజలు వాడవాడలా టీడీపీ విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ప్రొద్దుటూరులో టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి గెలవడంతో పోలీసుల ఆంక్షల నడుమ వాడవాడలా టీడీపీ కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. కేక్‌కులు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. గ్రామాల్లో, పట్టణ వార్డుల్లో ఎక్కడికక్కడ బాణా సంచాలు పేల్చి సంతోషాన్ని పంచుకున్నారు. దేవాంగ పేటలో 34 వవార్డు టీడీపీ ఇన్‌చార్జ్ చిట్టెప్రతాప్ ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. టీడీపీ యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు.




విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్న దేవాంగ పేట టీడీపీ కార్యకర్తలు - కొత్త పల్లెక్రాస్ వద్ద వరద రాకకోసం ఎదురు చూస్తున్న కార్యకర్తలు - జోరువానలోనూ బైక్‌లో ర్యాలీ చేపట్టిన అభిమానులు

కడప చరిత్రను మార్చిన రెడ్డమ్మ

తొలిప్రయత్నంలోనే సఫలీకృతం

డిప్యూటీ సీఎం అంజద్‌బాషాపై 18,860 ఓట్ల మెజార్టీతో విజయం



కడప (ఎర్రముక్కపల్లె), జూన్ 4: కడప నియోజకవర్గంలో రెడ్డెప్పగారి మాధవి చరిత్ర సృష్టించింది. తొలి ప్రయత్నంలోనే మహిళా ఎమ్మెల్యేగా సఫలీకృతమైంది. డిప్యూటీ సీఎం అంజద్‌బాషాపై 18860ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించింది. కడప శాసన సభ నియోజక వర్గంలో తొలిసారి మహిళ అభ్యర్థిగా టీడీపీ నుంచి బరిలో నిలిచిన ఈమె ఎన్నికల ప్రచారంలో వైసీపీకి ఏ మాత్రం తగ్గకుండా తనదైన శైలిలో దూసుకుపోయారు. నియోజకవర్గంలో అనతికాలంలోనే ప్రతి ఒక్కరితో పరిచయాలు పెంచుకున్నారు. ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో తొలిరౌండ్ నుంచి మెజార్టీ కొనసాగించారు. నాలుగో రౌండ్‌లో అంజద్ బాషకు కొంత ఆధిక్యం సాధించినా ఐదో రౌండ్ నుంచి ఏడో రౌండ్ వరకు మళ్లీ మాధవి ఆధిక్యత కొనసాగించారు. అయితే 8 నుంచి 13వ రౌండ్ వరకు అంజద్‌బాషా స్వల్ప ఆధిక్యంతో కొనసాగారు. మళ్లీ 14వ రౌండ్ నుంచి చివరి 21వ రౌండ్ వరకు ఆమె ఆధిక్యంలో కొనసాగారు. మాధవి 90988 ఓట్లు సాధించారు. అంజద్‌బాషాకు 72,128 ఓట్లు వచ్చాయి, దీంతో మాధవికి 18860 ఓట్లు ఆధిక్యంతో విజయం పొందారు.

రాష్ట్రంలో టీడీపీ ప్రభంజనం

- అరాచక వైసీపీ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పారు
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), జూన్ 4: రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో టీడీపీ ప్రభంజనం సృష్టించిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అరాచక వైసీపీ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పారని స్పష్టం చేశారు. మంగళవారం కడప నగరం ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ ప్రభంజనం సృష్టించిందన్నారు. అరాచకం, అవినీతి పాలన చేస్తే ప్రజలు బుద్ధి చెప్పక మానరన్నారు. ప్రజాస్వామ్యంలో అంతిమ విజయం ఇచ్చేది ప్రజలు మాత్రమేనన్నారు. 40 ఏళ్ల టీడీపీ చరిత్రలో ఇంతటి ఘన విజయం ఎప్పుడూ సాధించలేదని ఇది ప్రజలు ఇచ్చిన తీర్పుగా తెలిపారు. ఈ ప్రజా తీర్పు సంతృప్తినిచ్చిందన్నారు. జిల్లాలో చాలా ఏళ్ల తరువాత టీడీపీ ఐదు స్థానాలు కైవశం చేసుకోవడం చరిత్ర తిరగరాయడమేనని స్పష్టం చేశారు.

నీట్ పోటీ పరీక్షలో నారాయణ విద్యార్థులు హవా


సాయిమేఘన - జి.సుప్రీత - ఎం హర్షిత - కె.ఎస్.ఖానం - గడి నిఖిత - సాయివైష్ణవి

కడప (ఎర్రముక్కపల్లె), జూన్ 4: మంగళవారం విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో కడప నారాయణ విద్యార్థులు జాతీయ స్థాయిలో హవా కొనసాగించారని ప్రిన్సిపాల్ మురళీమోహన్, వెంకటస్వామి, రాఘవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సౌజన్య సుమన్ తెలిపారు. ఎన్‌సాయిమేఘనరెడ్డి 12780, సుప్రియ 15302, ఎం.హర్షిత 21366, కెతారాఖానం 22928, నిఖిత 28997, ఎన్‌సాయి వైష్ణవి 29060, భవిత 29588, కె.ఉషశ్రీ 31,332, ఎస్.సంజయ్ 43863, ఆర్.సోఫియాసలోమి 49847, కె.విద్యామాధురి 51183 ర్యాంకులు సాధించారన్నారు. విద్యార్థులను డీజీఎం రామ్మోహన్‌రెడ్డి, కోర్‌టీం, చంద్రకిషోర్‌రెడ్డి, ఏజీఎం చెన్నక్రిష్ణారెడ్డి వెంకటరామిరెడ్డి, కేశవరెడ్డి అభినందించారు.


దయ్యాల భవిత - కల్లూరు ఉషశ్రీ - ఎస్. సంజయ్ - భువనేశ్వరి - సోఫియా సలోమి - విద్యా మాధురి

ఓటమి జీర్ణించుకోలేక రోశన్న పిన్నమ్మ మృతి


బాలమ్మ (ఫైల్ ఫొటో)


పోరుమామిళ్ల, జూన్ 4: సార్వత్రిక ఎన్నికల్లో బద్వేలు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన బొజ్జా రోశన్న పిన్నమ్మ బొజ్జా బాలమ్మ(65) మృతి చెందింది. మంగళవారం కడపలో ఓట్ల లెక్కింపు జరిగింది. ఫలితాల విషయంలో పోరుమామిళ్ల గిరినగర్ కాలనీలో ఉన్న బాలమ్మ ఆందోళనతో వత్తిడికి గురైంది. ఆయన వెనుకంజలో ఉండడాన్ని జీర్ణించుకోలేక వత్తిడికి గురైంది. ఆమెను చికిత్స నిమిత్తం కడపకు తీసుకెళ్లేలోపే మృతి చెందింది.

'వేధింపుల ప్రభుత్వం మూల్యం చెల్లించుకుంది'

కడప (ఎర్రముక్కపల్లె), జూన్ 4: ఉద్యోగులను వేధించిన వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుందని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా తెలిపారు. మంగళవారం యూటీఎఫ్ కార్యాలయంలో ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడే ప్రభుత్వం విద్యారంగం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేశ్‌బాబు, నరసింహారావు, సుజాతారాణి, రమణ, మురళీక్రిష్ణ,చంద్ర ఓబుల్‌రెడ్డి, ప్రభాకర్, రూత్ ఆరోగ్యమేరీ పాల్గొన్నారు.

కూటమిదే ఘన విజయం

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి ఘన విజయం



జమ్మలమడుగు, జూన్ 4: రాక్షస పాలన అందించిన జగన్‌మోహన్‌రెడ్డికి 2024 ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పి, కూటమికి ఘన విజయం సొంతం చేశారని జమ్మలమడుగు కూటమి ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కడపలో జరిగిన కౌంటింగ్‌లో జమ్మలమడుగు ప్రజలు ఆదినారాయణరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి నిరూపించారు. 2004లో కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసి అప్పట్లో 22,693 ఓట్లతో విజయం సాధించారు. 2009లో 7,384 ఓట్లతో గెలుపొందారు. 2014లో 12,167 ఓట్లతో విజయం సాధించారు. ప్రస్తుతం 2024లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్‌రెడ్డిపై 17,191 ఓట్లతో గెలుపొందారు. జమ్మలమడుగులో మొత్తం ఓట్లు 2,42,556 ఓట్లు ఉండగా 2,10,241 ఓట్లు పోలయ్యాయి. 86.68 శాతం పోల్ జరిగింది. ఇందులో సి.ఆదినారాయణరెడ్డికి 1,09,640, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డికి 92,449 ఓట్లు వచ్చాయి. మిగతా ఓట్లు ఇతరులకు వచ్చాయి. అయితే కౌంటింగ్ ప్రక్రియ 23 రౌండ్లకు ఓట్ల లెక్కింపులో సాయంత్రం 17,191 ఓట్లతో ఆదినారాయణరెడ్డి వైసీపీ అభ్యర్థి సుధీర్‌రెడ్డిపై అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. జమ్మలమడుగులో వైసీపీ ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డికి 96,996 ఓట్లు రాగా టీడీపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డికి 1,02,318, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వైఎస్.షర్మిలకు 5,687 ఓట్లు వచ్చాయి. ఏదేమైనా ప్రజలు మార్పు కోరుకున్నారు.

సత్తా చాటిన 'పుత్తా'

- 24,942 ఓట్ల మెజార్టీ
- 15 ఏళ్ల తరువాత పచ్చజెండా రెపరెపలు

కడప (ఎన్టీఆర్ సర్కిల్), జూన్ 4: అంతా అనుకున్నదే జరిగింది. కమలాపురం నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి సత్తా చాటుకున్నారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్యర్థి ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ మేనమామ పోచంరెడ్డి రవీంద్రనాథరెడ్డిపై 24,942 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నియోజకవర్గస్థాయిలో 18 రౌండ్లు ఎన్నికల కౌంటింగ్ జరగ్గా ప్రతి రౌండులోనూ కృష్ణచైతన్యరెడ్డి మెజార్టీ సాధించారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో టీడీపీ ఓట్ల సునామీని సృష్టించింది. మొదటిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేసిన పుత్తా చైతన్య రెడ్డి ఘన విజయం సాధించారు. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోచంరెడ్డి రవీంద్రనాథరెడ్డి 26,160 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అప్పటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా నరసింహారెడ్డికి 58950 ఓట్లు వచ్చాయి. ప్రస్తుత ఎన్నికలను పరిశీలిస్తే దాదాపు పుత్తా చైతన్యరెడ్డి అదే మెజార్టీతో విజయాన్ని చేజిక్కించుకోవడం టీడీపీ శ్రేణుల్లో జోష్ నింపుతోంది.


పుత్తా క్రిష్ణచైతన్యకు శుభాకాంక్షలు అందజేస్తున్న అభిమానులు

15 ఏళ్ల తరువాత పచ్చజెండా రెపరెపలు

దివంగత నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించిన తరువాత టీడీపీ తరఫున కమలాపురం నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేల్లో అతి చిన్న వయసున్న క్రిష్ణచైతన్యరెడ్డి రికార్డు సృష్టించారు. పార్టీ ఆవిర్భావం నుంచి పది దఫాలుగా అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. మొట్టమొదట ఎర్రగుంట్ల మండలం తిప్పలూరుకు చెందిన వడ్డెమాను వెంకటరెడ్డి టీడీపీ నుంచి విజయం సాధించారు. ఆ తరువాత 1994 - 2004లో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున పోటీ చేసి గండ్లూరు వీరశివారెడ్డి విజయం సాధించారు. తిరిగి 2024లో జరిగిన ఎన్నికల్లో కమలాపురం అసెంబ్లీ స్థానానికి టీడీపీ తరఫున పోటీ చేసిన క్రిష్ణచైతన్యరెడ్డి తన విజయాన్ని పార్టీకి బహుమతిగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో 15 ఏళ్ల తరువాత కమలాపురం నియోజకవర్గంలో తిరిగి టీడీపీ జెండా రెపరెపలాడుతోంది.

టీడీపీ కార్యాలయం వద్ద సంబరాలు

నియోజకవర్గం పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన క్రిష్ణ చైతన్యరెడ్డి 25వేల ఓట్లతో ఘన విజయం సాధించారు. మొదటి ప్రయత్నంలోనే ఘన విజయం సాధించడంతో టీడీపీ శ్రేణులు మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ విజయం ప్రజలందరిదీ అని ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

ఊహించని మెజార్టీతో పుట్టా గెలుపు

- చాపాడు మినహా అంతటా టీడీపీ ఆధిక్యమే

మైదుకూరు, జూన్ 4: మైదుకూరు నియోజకవర్గం మార్పు కోరింది. ప్రధాన సామాజిక వర్గం నుంచి బీసీ వర్గానికి నియోజకవర్గం ప్రజలు తీర్పు చెప్పారు. ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా అంటూ టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర యాదవ్ ఓటర్లను ప్రాధేయపడడం, అధికారి పార్టీ ఎమ్మెల్యే దౌర్జన్యాలు, ఇసుక దోపిడీ, ఆక్రమణలు తదితర వాటితో ప్రజల్లో వ్యతిరేకత కూడా పుట్టా విజయానికి దోహద పడిందనే అభిప్రాయం వ్యక్త మవుతోంది. టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌కు 94,428 ఓట్లు రాగా, ఎమ్మెల్యే రఘురామి రెడ్డికి 74519 ఓట్లు వచ్చాయి. 19909 ఓట్లతో పుట్టా గెలుపొందారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సొంత మండలం చాపాడులో 84 ఓట్లు రావడం, ఖాజీపేట మండలంలో టీడీపీకి మెజార్టీ ఇవ్వడం గమనార్హం.

పోస్టల్ బ్యాలెట్లలోనూ టీడీపీ ఆధిక్యం

నియోజకవర్గంలో 2520 మంది పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకోగా టీడీపీకి 1755, వైసీపీకి 712మంది ఓట్లు ఇతరులకు 53 మంది ఓట్లు వేశారు.

తేల్చని నీలాపురం ఓట్లు

మైదుకూరు, జూన్ 4: పోలింగ్ అధికారుల నిర్లక్ష్యంతో దువ్వూరు మండలం నీలాపురం (పోలింగ్ కేంద్రం 10) ఓట్లను అధికారులు లెక్కించకుండా పక్కన పెట్టారు. మే 13న నీలాపురం పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సమయానికన్నా ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్‌ను అధికారులు నిర్వహించారు. కానీ ఈవీఎంలో వాటిని తొలగించాల్సిన ఓటింగ్‌ను తొలగించకుండా అలాగే పెట్టారు. దీంతో మొత్తం పోల్ అయిన 735 ఓట్లతో ఎక్కువగా చూపించింది. దీంతో ఎక్కువ ఎలా వచ్చాయని ఆ కేంద్రంలో ఓట్లను లెక్కించకుండా పక్కన పెట్టారు.

అంబరాన్నంటిన సంబరాలు



నూలివీడులో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు



చిట్వేలిలో...



లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలిలో..

లక్కిరెడ్డిపల్లె జూన్ 4: రాష్ట్రంలో తెలు గుదేశం పార్టీ అధికారంలోకి రావడం తో లక్కిరెడ్డిపల్లెలో ఆ పార్టీ కార్య కర్తలు, నాయకులు మంగళవారం స్థానిక మూడు రోడ్ల కూడలిలో మండల తెలుగు యువత అధ్యక్షుడు ఆరీష్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చు తూ తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. మూడు రోడ్ల కూడలి నుంచి మిస్పా చర్చి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరీష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాలకు ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని, కనీసం అసెంబ్లీ గేటు కూడ తొక్కకుండా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు డాక్టర్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ షఫీనాయక్, పక్కీరయ్య, భాస్కర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి నసీరుద్దీన్ ,అమీర్, మసూర్, వెంకటరామరాజు, ప్రసాదు, వెంకటేసు, చెల్లు శ్రీనివాసులు, అమీర్, ఏ టూ జడ్ విశ్వనాథ, మల్లికార్జున, మండ రామాంజనేయులు, ఓమేష్‌రెడ్డి, సుదర్శన్ బాబు, చేపలబాషా యువకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చిన్నమండెం: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, రాయచోటి నియోజకవర్గం నుంచి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గెలవడంతో గాలివీడు మండలంలో తెలుగు తమ్ముళ్లు సంబరాల్లో మునిగితేలారు. సాధారణ ఎన్నికల్లో కష్టపడిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో బాణసంచా పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు.

చిట్వేలి : జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ గెలుపొందడంతో చిట్వేలి మండల వ్యాప్తంగా కూటమి నేతలు సంబరాలు జరుపుకున్నారు. ప్రధాన కూడళ్లలో టపాసులు కాలుస్తూ, మిఠాయిలు పంచిపెట్టారు. జెండాలు చేతబట్టి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు.

వీరబల్లి: తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలు సాధించి అధికారంలోకి రావడంతో తెలుగు తమ్ముళ్ల సంబరాలు మిన్నంటాయి. ఈ సంద ర్భంగా మండల కేంద్రంలో టీడీపీ సీనియర్ నాయకుడు తాటిగుట్ల శ్రీధర్‌రెడ్డి ఇంట్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యకర్త లకు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ సీనియర్ నాయకులు సురేంద్ర్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, రాంమోహన్ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సంబేపల్లె: సంబేపల్లెలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు అంబరాన్ని తాకాయి. మండల వ్యాప్తంగా ప్రతిచోట కార్యకర్తలు, నాయకులు పటాసులు కాలుస్తూ స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. టీడీపీ జెండాలు ఎగురవేస్తూ కేరింతలు కొట్టారు. జై చంద్రబాబు జై రాముడు అంటూ నినాదాలు చేశారు. అడవికమ్మపల్లి, పెద్దజంగం పల్లె, సంబేపల్లె, శెట్టిపల్లె, గుట్టపల్లి, దేవపట్లలో యువత కేరింతలు కొడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. రాయచోటి నియోజకవర్గం లో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విజయం సాధించడంపై పలువురు హ ర్షం వ్యక్తం చేశార. స్థానిక నాయకులు మాజీ జెడ్పీటీసీ మల్లు నసారెడ్డి, మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌నాయుడు, ప్రభాకర్ నాయుడు, టీడీపీ నాయకులు వేణుగోపాల్‌నాయుడు, భాస్కర్‌రెడ్డి, భయ్యారెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, సుబ్బరాజుయాదవ్, చిన్నవీరస్వామి, శివప్రసాద్, శశి దర్‌రెడ్డి, కొండమర్ల రామచంద్ర, అడవి కమ్మపల్లె దినేశ్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, బాబు, శివప్రసాద్‌రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నమండెం: టీడీపీ విజయదుందుభి మోగించడంతో ఊరువాడ తేడా లేకుండా తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకుంటున్నారు. మధ్యాహ్నం మండల కేంద్రంలోని బస్టాండులో బాణసంచా పేలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం వేలాది మంది రాయచోటిలోని మండిపల్లి కార్యాలయానికి తరలి వెళ్లారు. రాయచోటి రాముని అడ్డా అంటూ నినాదాలు చేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

రామాపురం: మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డికి టీడీపీ కార్యకర్తలు, నాయకులు శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది ప్రజా విజయం అన్నారు. రాయచోటి నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు శుభాకాంక్షలు తెలియజేశారు.

రాజంపేట: కూటమి భారీ విజయంతో అధికారాన్ని చేజిక్కిచ్చుకోవడంతో రాజంపేటలో నేతలు సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మల్లెల శ్రీవాణి, ఆధ్వర్యంలో మహిళలు కేక్ కట్ చేశారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. పట్టణంలో బాణసంచా పేలుస్తూ సంబరాలు జరుపుకున్నా రు. జనసేన నాయకులు కూడా సంబరాలు చేసుకున్నారు.

రైల్వేకోడూరు: జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ విజయం సాధించడంతో ఎన్డీఏ నేతలు సంబరాల్లో మునిగిపోయారు. రాయచోటి నుంచి రైల్వేకోడూరు దాకా నినాదాలు చేశారు. టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి, అరవ శ్రీధర్‌ను అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ముంచెత్తారు.

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి బాలకృష్ణ, నియోజక వర్గ కార్య నిర్వా హక కార్యదర్శి ధనయ్య, ఎస్.మురళీ, ఇండ్లూరులో కమ్మ సంఘం నేత నరేష్‌బాబు , నల్లపురెడ్డిపల్లెలో లేబాక శ్రీనివాసులరెడ్డి, , కొప్పోలు విజయభాస్కర్‌రెడ్డి, సిద్దవరంలో న్యాయవాది రెడ్డయ్య, క ట్టావారిపల్లెలో మాజీసర్పంచు నాగేశ్వర్‌నాయుడు, ఈటిమార్పురంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ రవికుమార్ , సుబ్రమణ్యం, నారాయణనెల్లూరులో కార్యదర్శి కళాచంద్ర, సింగనమలలో బిసి సంఘం అధ్యక్షులు యానాయయ్య, కంబాలకుంటలో మాజీ సరపంచు లక్ష్మీనరసయ్య, సింగనమలలో యువ నాయకులు మహేంద్ర, శివకుమార్‌ల అధ్యక్షతన విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి.

సిద్దవటం: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి పూర్తి మెజార్టీ రావడం ప్రజా విజయమని కడప జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షుడు కుప్పా ల వెంకటసుబ్బయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేయడంతోపాటు, నిత్యావసరాల ధరలు పెంచి పేద బలహీన వర్గాల కుటుంబాలు సర్వనాశనం చేశారని, దీంతో ప్రజలు అన్ని రకాలుగా దెబ్బతిన్నార న్నారు. ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని ఆయన అన్నారు.

ఒంటిమిట్ట: ఎన్‌డీఏ విజయం సాధించడంపై టీడీపీ నాయకులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడటంతో టపాసులు కాల్చి సంబరాలు చేసు కున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు కొమరా వెంకటన రసయ్య, అడ్వకేట్ రామదాసు, ఓబినేని సుబ్బమ్మ, డాక్టర్ శివ, అడ్వకేట్ ఆది నారాయణ, మావిళ్ల ఈశ్వరయ్య, పసుపులేటిరమణ, పత్తికృష్ణ, రామ కృష్ణారెడ్డి, కరెంటు రమణ, బొబ్బిలి రాయుడు, రమణలు స్వీట్లుపంచి పెట్టారు.



కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు తినిపిస్తున్న గడికోట ద్వారకనాథరెడ్డి



రాజంపేటలో కేక్ కట్ చేస్తున్న మల్లెల శ్రీవాణి



అరవ శ్రీధర్ ను అభినందిస్తున్న నాయకులు

సిద్దవటం: సిద్దవటంలో మాజీ మార్కెట్ చైర్మన్ జవహర్ బాషా మండల టీడీపీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ ఘన విజయం సాధించడం చాలా సంతోషంగా వుందన్నారు. టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి దశరథరామనాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ సయ్యద్‌ఖాజాపీర్, సిద్దయ్య, వెంకటయ్య, రాజేష్, మస్తాన్, అయ్యవారయ్య, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

పుల్లంపేట : నాలుగురోడ్ల కూడలిలో బాణసంచా పేల్చారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అరవశ్రీధర్,పార్టీ ఇన్‌ఛార్జ్ రూపానంద రెడ్డిలకు పుల్లంపేటలో కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల నాయకులకు, కార్యకర్తలకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రనాయుడు అభినందనలు తెలిపారు. రెడ్డిపల్లెలో టీడీపీ నాయకులు రొంపిచెర్ల మురళీ ఆధ్వర్యంలోరామాలయంలో 101 టెంకాయలు కొట్టారు. కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.



చిన్నమండెం: బాణసంచా పేలుస్తున్న అభిమానులు



టీడీపీ జెండా ఎగరేస్తున్న అడవికమ్మపల్లె యువత



వీరబల్లి: మిఠాయిలు తినిపించుకుంటున్న కార్యకర్తలు



పెండలూరులో నేతల సంబరాలు

పెరిగిన ఓటు శాతం.. వైసీపీకి గుణపాఠం

రైల్వేకోడూరు, జూన్ 4: గత ఎన్నికలతో పోల్చితే ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో ఓటు శాతం గణనీయంగా పెరిగింది. 2019లో జరిగిన ఎన్నికల్లో 1,82,665 ఓట్లు ఉండగా 1,37,3646 ఓట్లు పోలయ్యాయి. వైసీపీ ఎమ్మె ల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులుకు 78,312 ఓట్లు రాగా టీడీపీ అభ్యర్థి పంతగాని నరసిం హప్రసాద్‌కు 43,433 ఓట్లు వచ్చాయి. దీంతో వైసీపీకి 34,433 ఓట్లు ,జనసేనకు 9,964, కాంగ్రెస్‌కు 1333, బీజేపీ కి 1049 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం 2,04,466 ఓట్లు ఉండగా, 1,52,366 ఓట్లు పోలయ్యాయి. ఇందులో జన సేనకు 77,701 ఓట్లు రాగా వైసీపీకి 67,002 ఓ ట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 2,113 ఓట్లు వచ్చాయి. జనసేన పార్టీకి 10,699 ఓట్ల మెజా ర్టీ లభించింది. ఈ నేపథ్యంలో ప్రజలు కూటమికి అనుకూలంగా వైసీపీకి వ్యతిరేకంగా తీర్పు నిచ్చారు. రైల్వేకోడూరులో జనసేనకు మె జార్టీ తక్కువగా ఉన్నా సమష్టి కృషికి ఫలితం దక్కింది. ఈ ఎన్నికల్లో వైసీపీ డబ్బు ప్రభావం పెద్దగా కనిపించ లేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. కోడూరులో 5వ సారి గెలుస్తా మన్న ధీమాతో ఉన్న వైసీపీ అభ్యర్థి చివరకు ఓటమి పాలు కాక తప్ప లేదు.

సర్పంచు నుంచి శాసనసభ్యుడి దాకా...

● అంచలంచెలుగా ఎదిగిన అరవ శ్రీధర్ ● అండదండలందించిన ముక్కా రూపానందరెడ్డి



జనసేన అభ్యర్థి విజయంతో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి



ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్

ఓబులవారిపల్లె, జూన్4 : రైల్వేకోడూరు నియోజక వర్గం ఎమ్మెల్యేగా వరుసగా నాలుగు సార్లు గెలిచిన కొరముట్ల శ్రీనివా సులును 26 ఏళ్ల యువకుడు అరవ శ్రీధర్ చిత్తుగా ఓడించాడు. నియోజకవర్గంలో వైసీపీ వరుస విజయాలు సాధించేందుకు ఆర్థికంగా, రాజకీయంగా, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా సేవలు అందించిన ముక్కావారిపల్లె వాసి, పారిశ్రామికవేత్త ముక్కా రూపానందరెడ్డి సేవలను ఈ సారి పరిగణనలోకి తీసు కోవడంతో మనస్తాపానికి గురయ్యారు. అనుచరులు, అభిమాను లు ఒత్తిడి చేయడంతో టీడీపీ అధినేత నారాచంద్రబాబుతో చ ర్చించి పార్టీలో చేరారు. కొద్ది రోజులకే టీడీపీ నియోజక వర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. నాటి నుంచి తనకున్న పరిచయాలు, సంబంధాలతో కుటుంబం మొత్తం నియోజక వర్గంలో ప్రచారం చేశారు. ముక్కావారిపల్లె సర్పంచు అరవ శ్రీధర్‌తో పోటీ చేయించి విజయ తీరాలవైపు నడిపించారు.

నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి ఘనస్వాగతం

కలకడ, జూన్ 4:పీలేరు ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలు పొందిన నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి కలకడలో దారి పొడువున నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భం గా పార్టీ విజయానికి కష్టపడి పని చేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నాయకుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను కట్ చేశారు. తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లారపు రవిప్రకాశ్‌నాయుడు, బరకం శ్రీనివాసులరెడ్డి, తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు

ఐదేళ్ల శ్రమకు ఫలితం దక్కింది : పంతగాని



సంబరాలు చేసుకుంటున్న పంతగాని నరసింహప్రసాద్

రైల్వేకోడూరు, జూన్ 4: ఐదేళ్ల శ్రమకు ఫలితం దక్కిందని టీడీపీ రాష్ట్ర సాం స్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్ తెలిపారు. మంగళ వారం రైల్వేకోడూరులోని తన నివాసం లో ఆయన సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదేళ్ల పాటు ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టిన వైఎస్ జగన్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. ప్రజల మార్పులో భాగంగా టీడీపీ, బీజేపీ, జనసేన అభ్యర్థులు విజయం సాధించారన్నారు. కలలో కూడా ఊహించని విధంగా రాష్ట్రంలో మంచి ఫలితం వచ్చిందన్నారు. వైసీపీ హయాంలో ప్రజలు నరకం చవి చూశారన్నారు. ప్రతిపక్ష నేత లపై కేసులు పెట్టి జైలు పంపారన్నారు. అసెంబ్లీలో కూడా ప్రతిపక్షాల గొంతు నొక్కి పట్టారన్నారు. ప్రజా తీర్పుతో వైసీపీ కి కోలుకోలేని దెబ్బపడిందన్నారు.

సమష్టి కృషితో విజయం : కస్తూరి



విజయోత్సవాల్లో టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు

రైల్వేకోడూరు, జూన్ 4: సమష్టి కృషితో జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ విజ యం సాధించాడని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు తెలిపారు. మంగళవారం రైల్వేకోడూరులోని తన కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరులో కూటమి నాయకులు, కార్య కర్తలు, పార్టీ అభిమానులు చక్కగా పని చేశారన్నారు. రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు మండలాల్లో ఎక్కడా మెజార్టీ తగ్గలేదన్నారు. వైసీపీ అరాచకాలు, భూ దందాలు, ప్రతిపక్ష నేతలపై, అన్యాయంగా కేసులు పెట్టారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలతో వైసీపీ కంగు తినిందన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చరిత్రాత్మక విజయం



కేకులు తినిపించి విజయోత్సవాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

సుండుపల్లె, జూన్ 4: సార్వత్రిక ఎన్నిక ల్లో కూటమి విజయం చరిత్రాత్మకమని పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ ఉపా ధ్యక్షుడు భగవాన్ సహాయరెడ్డి తెలిపా రు. మంగళవారం జరిగిన కౌంటింగ్‌లో జగన్‌మోహన్‌రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడిం చి, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఫలితాలు సాధించడం సంతోషదాయక మన్నారు. అరాచకాలు, అక్రమాలు మితి మీరిపోతే ప్రజలు చూస్తూ ఊరుకోరు అనే దానికి నిదర్శనంగా తీర్పు వచ్చిందన్నారు. చంద్రబాబు నాయుడు అయితేనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని నమ్మి ప్రజలు ఓటు వేశారని, రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులు వస్తాయన్నారు. అమరావతి రాజధానిగా జీవం పోసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహారావు, మల్లికార్జున, బాలకృష్ణనాయుడు, ఆంజనేయులు, రవిశంకర్ నాయుడు, జనసేన మండల అధ్యక్షులు ఒంటేరు రాజా తదితరులు పాల్గొన్నారు.

మండిపల్లి విజయంపై రామాపురం ప్రజల హర్షం

రామాపురం, జూన్4: రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించినందుకు రామాపురం మండల ప్రజలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. అయనకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు సారథ్యంలో ఎక్కువ సంఖ్యలో టీడీపీ అభ్యర్థులు గెలుపొందినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

రేపు ద్విచక్ర వాహనాల వేలం

లక్కిరెడ్డిపల్లె జూన్ 4: లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ నాలుగు ద్విచక్ర వాహనాలను ఈ నెల 6వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ కార్యాలయంలో వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ముందుగా ఎక్సైజ్ కార్యాలయంలో రూ. 5వేరు నగదు చెల్లించాలని, వేలంలో వాహనాలు దక్కనివారికి ఆ మొత్తం వాపసు చేస్తామని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఉదయం 9 గంటలకే కార్యాలయానికి చేరుకోవాలన్నారు.

'అరెస్టులతో విజయాన్ని ఆపలేరు '

చిట్వేలి, జూన్ 4 : అరెస్టులతో విజయాన్ని ఆపలేరని మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు కాకర్ల సుబ్బరాయుడు అన్నారు. కౌంటింగ్ నేపథ్యంలో సి.కందులవారిపల్లె పం చాయతీ తుమ్మ చెట్లపల్లెలో సుబ్బరాయుడు, బుంగటా వుల నాగార్జునను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయిదేళ్ల వైసీపీ పాలనకు ప్రజలు చర మగీతం పాడాన్నారు. కూటమి విజయాన్ని ఎవరూ ఆపలేక పోయారన్నారు.

మదనపల్లెలో అవకాశం చేజార్చుకున్న నిసార్

మదనపల్లె, జూన్ 4: మదనపల్లె వైసీపీ అభ్యర్థి ఎస్.నిసార్ అహమ్మద్ ఓటమిని ఆపార్టీ నేతలు, కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారు. ఎన్నికలు వచ్చిన అయిదేళ్లకోసారి ఫైనార్టీల్లో మొదటిగా వినిపించేది ఆయన పేరే. ఇలా 2014 నుంచి 2024 వరకూ వైసీపీ అభ్యర్థిగా ఆయన పేరే వినిపించగా, అనూహ్యంగా తెరపైకి వేరే వ్యక్తులు తెరపైకి వచ్చారు. ఇదే పెద్దిరెడ్డి రాజకీయమని చెబుతుంటారు. ఎమ్మెల్యేగా ఒకరికి ఒకసారి అవకాశం ఇస్తే.. రెండోసారి మరొకరిని అందలమెక్కిస్తుంటారు. 2014లో వైసీపీ నుంచి డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. 2019లో వైసీపీ నుంచి ఎం.నవాజ్‌బాషాకు టికెట్ ఇచ్చారు. ఆయనకు అయిదేళ్ల పదవీకాలానికి ఆరునెలలు గడువు ఉండగానే పవర్ కట్ చేశారు. ఈక్రమంలో ఎప్పుడూ ఎన్నికల వేళ తరచుగా వినిపించే పేరైన ఎస్.నిసార్ అహమ్మద్‌కు టికెట్ కేటాయించారు. చివరి వరకూ వైసీపీలో గతరెండు పర్యాయాలు ఆయన పేరే ప్రముఖంగా వినిపించినా..చివరకు 2024లో చోటు దక్కినా ఫలితం దక్కలేదు. అప్పట్లో పార్టీ గెలిచే అవకాశం ఉన్నా..ఆయన సీటు దక్కలేదు. మదనపల్లెలోనే కాదు..రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ఓడిపోయే సమయంలో టికెట్ ఇచ్చారని చెబుతున్నారు. పట్టణంలోని ముస్లిం సామా జిక వర్గంలోని పెద్ద కుటుంబమే కాదు..మంచి కుటుంబంగా పేరుంది. పంచాయతీ రాజ్ శాఖలో ఏఈగా పనిచేస్తూ వాలెంటరీ రిటైర్‌మెంట్ ఇచ్చిన నిసార్ అహమ్మద్..సౌమ్యునిగా, వివాద రహితునిగా పేరుంది. అదే గతరెండు ఎన్నికల్లోనూ ఆయన పేరు ప్రముఖంగా వినిపిస్తూ..సామాజిక వర్గసమీకరణలో భాగంగా వైసీపీ నుంచి టికెట్ దక్కింది. ఆయనకున్న నలుగురి సంతానంలో ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తె లు..వీరంతా వైద్యులే కావడం విశేషం. నియోజకవర్గంలోని 2.77లక్షల ఓటర్లు ఉండగా, సుమారు 2లక్షల మందికి రూ.2వేల చొప్పున రూ.40కోట్లు పంపిణీ చేసినట్లు అంచనా. ఇలా మొత్తం నిసార్ అమహ్మద్ గెలుపునకే రూ.50 కోట్ల నుంచి రూ.60కోట్లు ఖర్చు చేసినట్లు లెక్కలు చెబుతున్నారు. అయినా ఓడిపోవడం వెనుక ఉన్న రహస్యమే అంతుపట్టడం లేదు. ఈయనకు పోటీగా కుటమి అభ్యర్థులు ఆస్థాయిలో డబ్బులు పంపిణీ చేయలేదు. అయితే ఈయన వెనుక ఉన్న కోటరీనే కొంపముంచిందా? లేక ఆ ప్రచారమే ఓడించిందా? అనే దానిపై చర్చ జరుగుతోంది. నిసార్ గెలిస్తే..పెద్దిరెడ్డి కుటుంబంలో కీలుబొమ్మగా ఉంటారని, పవర్ అంతా మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి చేతిలో ఉం టుందనే ప్రచారాన్ని కూటమి అభ్యర్థులు బాగా ప్రచారంలోకి తీసుకెళ్లారు. ఈయన ఓటమికి అది కూడా కారణం అయివుండొచ్చనే చర్చ కూడా సాగుతోంది.

భారీ బందోబస్తుతో నిర్మానుష్యంగా గ్రామాలు



రైల్వేకోడూరులో మూతపడిన దుకాణాలు



నందలూరు:నిర్మానుష్యంగా మారిన వీధులు

రైల్వేకోడూరు, జూన్ 4: ఓట్ల లెక్కింపుతో రైల్వే కోడూరు నియోజకవర్గ కేంద్రం మంగళవారం నిర్మానుష్యంగా మారింది. సమస్యాత్మక గ్రామా ల్లో పికెట్లు, పార్టీ కార్యాలయాలకు కంచెలు వేసి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. టోల్‌గేట్, రైల్వేస్టేషన్ రూటు, తిరుపతి- కోడూరు, కడప-కోడూరు ప్రధానదారిలో బందోబస్తు ఏర్పాటు చేశా రు. డీఎస్పీ బాబూజీ, సీఐ టి. బాబు పర్యవేక్షించారు. ఓట్ల లెక్కింపు సజావుగా సాగడం, రైల్వే కోడూరులో ఎలాంటి గొడవలు లేకపోవడంతో పోలీ సులు ఊపిరి పీల్చుకున్నారు. వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేశారు.

నందలూరు: ఎన్నికల ఫలితాల సందర్భంగా మండల కేంద్రం మంగళవారం నిర్మానుష్యంగా మారింది. ఎస్ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్ ఆధ్వర్యంలో పోలీసులు దుకాణాలన్నింటినీ మూయించారు. దీంతో నిత్యావసర సరుకుల కోసం ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కొంతమంది రాజకీయ నాయకులను వారి ఇళ్లలోనే నిర్బంధం చేశారు. ప్రజలు ఎన్నికల ఫలితాలను చూస్తూ దాదాపు ఇళ్లలోనే ఉండిపోయారు.

రాజంపేట: కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజంపేటలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో రాజంపేటలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి.

భక్తిశ్రద్ధలతో రౌద్రాల అంకాళమ్మ జాతర



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు


పీలేరు టౌన్, జూన్ 4: పీలేరు గ్రామ దేవత అయిన రౌద్రాల అంకాళమ్మ జాతర మంగళవారం అత్యంత భక్తిశ్ర ద్ధలతో జరిగింది. ఐదు వారాల జాతరలో భాగంగా మంగళవారం రెండో వారం కావడంతో స్థానికులు పెద్దఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నా రు. జాతర సందర్భంగా మంగళవారం ఉదయాత్పూర్వమే అమ్మవారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించారు. జాతర సంద ర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు నాగయ్య, వెంకటరమణ, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



బుధవారం | 5-6-2024 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 50 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, వైశాఖమాసం, బహుళపక్షం; తిథి: చతుర్దశి రా. 7.55 తదుపరి అమావాస్య నక్షత్రం: కృత్తిక రా. 9.16 తదుపరి రోహిణి; వర్జ్యం: ఉ. 9.55-11.26; దుర్ముహూర్తం: ఉ. 11.47-12.39; అమృతఘడియలు: రా. 6.59-8.30; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 5.43; సూర్యాస్తమయం: 6.43 | తిరుపతి సిటీ

Tirupathi | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



టీడీపీ విజయం.. శ్రేణుల సంబరాలు


మదనపల్లెలో స్వీట్లు పంచుతున్న టీడీపీ నాయకులు


బి.కొత్తకోటలో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ-జనసేన శ్రేణులు


రామసముద్రంలో బాణసంచా పేల్చి నేతల సంబరాలు

మదనపల్లె అర్బన్ జూన్4: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయ కేతనంపై టీడీపీతోపాటు కూటమి శ్రేణులు సంబరాలు జరుపుకు న్నారు. సందర్భంగా మదనపల్లె పట్టణంలోని కొత్తయిండ్లలో హర్షత ట్రేడర్స్ యజమాని మేస్త్రీ చంద్ర ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ చెం గారెడ్డి, నవీన్‌చౌదరి, వియకుమార్‌నాయుడు, రెడ్డెప్ప, తిపురసుందరి వెంకటరమణ, రామమూర్తి, రాంబాబు, హరినాథ్‌నాయుడు, మాజీ సర్పంచ్ ఆర్‌కే శ్రీనివాసులు, గంగులప్ప, సాంబశివరావు, రామిరెడ్డి నాయకులు కార్యకర్తలకు, నాయకులకు స్వీట్లు పంచిపెట్టారు. కోర్టులో గంగమ్మ ఆలయంలో మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి, రాధమ్మ ఆధ్వరంలో టెంకాలయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. రాష్ట్రంలో కూటమి, మదనపల్లె లో కూటమి టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి షాజహాన్ బాషా గెలిచిన సందర్భంగా గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అలాగే మోతీనగర్‌లో సాహినా ఆధ్వర్యంలో నగీనా, తాజ్, ముంతాజ్, ముభారక్, షహీనా, శీనాతో కలిసి మహిళలు సంబరాలు నిర్వహించారు. స్థానిక బెంగళూరు బస్టాండ్‌లో మైనార్టీ నాయకుడు ఎస్‌ఏ మస్తాన్ ఆధ్వర్యంలో పఠాన్ ఖాదర్‌ఖాన్, దొరస్వామినాయుడు, ఎస్‌ఎం రఫీ, ఎర్రబలి వెంకటరమణారెడ్డి, శ్రీనివాసులు, మునెప్ప, చెంగప్ప, నారాయణరెడ్డి, అమానుల్లా, ఇసుకనూతనపల్లె జయరాం, రమణ, తదితరులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మైనార్టీ నేత ఎస్‌ఏ మస్తాన్ మా ట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ కూటమితోపాటు మదనపల్లె కూటమి అభ్యర్థి సాజహాన్‌బాషాకు ఇంత ఘన విజయాన్ని తెచ్చిపెట్టిన ప్రజల కు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. నీరుట్టువా రిపల్లెలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాంచినబాబు ఆధ్వర్యం లో టీడీపీ నాయకులు రాష్ట్రంలోను, మదనపల్లెలో పార్టీ విజ యకేతనం ఎగురవేసిన సందర్భంగా పెద్దఎత్తున్న బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామసముద్రంలో: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో రాష్టంలో టీడీపీ, మదనపల్లె నియోజకవర్గంలో షాజహాన్‌బాషా గెలుపొందిన సం దర్భంగా మండల పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మండ ల కేంద్రంలో పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల నిరంకుశ పాలన నుంచి ప్రజలు విముక్తి పొందారని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తారని చెప్పారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాం త్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడు, ప్రతీప్‌రెడ్డి, వేణుగోపాల్, మాజీ సర్పంచ్ రెడ్డిశే ఖర్, శివప్ప, కృష్ణంరాజు, చిన్నస్వామి, స్థానికం రాజేష్, బోయ రమ ణ, శ్రీకాంత్, శ్రీనాథ్, పాల్యం బాలాజి, చాను, జావీద్, మొహ్మద్, శివ, ఎల్.శివ, జంగాలపల్లె శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిమ్మనపల్లిలో: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలుపొందడమే కాకుండా కనీసం వైసీపీకి ప్రతిపక్షహోదా కూడా దక్కక పోవడంతో టీడీపీ అధ్యక్షుడు రమణ, జనసేన అధ్య క్షుడు ప్రదీప్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకొన్నారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండు కూడ లిలో ఆంజనేయస్వామికి టెంకాయలు కొట్టి అనంతరం కేకు కట్ చేసి కార్యకర్తలు పంచిపెట్టారు. వారు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాల ననుంచి ప్రజలకు విముక్తి కలిగిందని సంతోషాన్ని వెలబుచ్చారు. కార్యక్రమంలో నాయకులు సుదాకర్‌రావు, మునిరత్నం, లక్ష్మన్న, చెం డ్రాయుడు, రామచంద్ర, చంద్రశేఖర్, నరేంద్ర, సూర్యప్రకాష్, మల్లప్ప, శంకర, మురళి, సత్యనారాయణ, చినబాబు, విజయ్, గోపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూట మి ఘనవిజయం సాదించిన సందర్భంగా మంగళవారం సాయంత్రం పీటీఎంలో భారీ కేక్ కట్ చేసి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకు లు, కార్యకర్తలు అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ ఘన విజయానికి కారణమైన కూటమి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అభిమానులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఒకరికొకరు శుభాకాం క్షలు తెలుపుకున్నారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో మాజీ ఎంపీ టీసీ చంద్రశేఖర్(చిన్నా), జనసేన మండల అధ్యక్షుడు శంకర, చింతకా యల వినోద్, రాము,పాలగిరి రామాంజులు, గంగాదర్, మల్లెం శివయ్య, ముద్దసాని నాగరాజు, సాయి, డొరిగుండ్ల శీనా, కత్తి ఆదినారాయణ, కొట్టి విశ్వనాథ్, కొట్టి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమండ్యంలో: పెద్దమండ్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకు లు ఎన్‌డీఏ కూటమి విజయ కేతనం ఎగరవేయడంతో విజయోత్స వాలు జరుపుకున్నారు. బాణసంచా పేల్చిరు. కేక్‌లు కట్‌చేసి సంబరా లు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడు తూ రాష్ట్రంలో వైసీపీ నియంత పాలనకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని తెలిపారు. పీఎం నరేంద్రమోదీ, మాజీ ముఖ్యమంతి, టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు, రాష్ట్ర జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ కలయికతో వైసీపీకి బీటలు పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటరమణ, జనసేన అధ్యక్షుడు శంకర, మండల బీజేపీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ కూటమి నాయకులు గంగాధర, వేంపల్లి రఫీ, నారా శ్రీనివాసులు, అస్రఫ్, సీతాపతిరెడ్డి, డాక్టర్ రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించడంపై తంబళ్లపల్లెలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మంగళవారం టీడీపీ మండలాధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి టీడీపీ, జనసేన జెండాలు ఎగురవేశారు. భారీ కేకు కట్ చేసి ప్రజలకు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. కార్యక్ర మంలో టీడీపీ మహిళా నాయకురాలు సిద్ధమ్మ,. టీడీపీ గ్రామాధ్య క్షుడు సాంబశివ, ప్రధాన కార్యదర్శి మ్యూజికల్స్ శివ, తెలుగుయువత నాయకులు మధుసూధన్, గంగరాజు, రేవనబాబు, యూనిట్ ఇన్‌చార్జి కాలానారాయణ, సుధాకర్‌రెడ్డి, బోయపల్లె శివ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు చలపతినాయుడు, మాజీ ఉపసర్పంచ్ సుబ్రమణ్యం, వీరాం జినేయులు, పురుషోత్తం, మల్లేష్, టైల్స్‌శీన, శంకర్‌రెడ్డి, పీర్లమాబు, నాగిరెడ్డి, మల్లి, అంజి తదితరులు పాల్గొన్నారు.

ములకలచెరువులో: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో రావడంతో మండలంలో సంబరాలు అంబరాన్నంటాయి. టీడీపీ, జన సేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కేక్‌లు కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు. నాయనిచెరువుపల్లెలో తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పోతుల సాయినాథ్ కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. బురకాయలకోటలో టీడీపీ నేతలు ముత్తుకూరు మౌళా, జేసీబీ సుధాకర్‌నాయుడు, విజయ్‌కుమార్, మురళీస్వామి, నాయకులు రసూల్‌సాబ్, షమీవుల్లా, నవాజ్‌షరీఫ్, సాధిక్‌బాషా, రెడ్డిబాష, నిజాం, మమమ్మద్ తదితరులు బాణా సంచా పేల్చి కేక్‌ను కట్ చేశారు. అలాగే ములకలచెరువు, పెద్దపాళ్యం, వేపూరికోట తది తర గ్రామాల్లో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో నాయ కులు మూగి రవిచంద్ర, భాస్కర్‌రెడ్డి, రమణమూర్తి, రెడ్డెప్ప, శ్రీనివాసులు, ఆదెన్న తదితరులు పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో: అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో తెలుగుదేశం-జనసేన కూటమి విజయదుందుభి మోగించడంతో మంగళవారం బి.కొత్తకోట మండల వ్యాప్తంగా ఆ పార్టీల నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. బి. కొత్తకోట పట్టణంలో బీసీ కాలనీలోని వేంటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి జ్యోతి సర్కిల్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. పీటీయం రోడ్డులో బాణసంచా పేల్చారు. మండలంలోని గట్టు, బీరంగి, శంకరాపురం, తదితర గ్రామాలలో కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్‌తాజ్, నియోజకవర్గ పోల్ కన్వీ నర్ కుడుం శ్రీనివాసులు, జనసేన నాయకుడు చింతల కిరణ్ తదిత రుల ఆధ్వర్యంలో యువకులు, టీడీపీ- జనసేన పార్టీల కార్యకర్తలు విజయోత్సవాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ కూట మికి అంచనాలకు మించిన విజయాన్ని అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

కురబలకోటలో:కురబలకోట మండలంలో రాష్ట్రంలో టీడీపీ కూటమి విజయంతో టీడీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఈ నెల 13న ఎన్నికల జరిగిన అనంతరం ఫలితాల మంగళవారం విడుదల నేప థ్యంలో టీడీపీ అత్యధిక స్థానాలు స్థానాలు సాధించింది ఈ తరు ణంలో అంగళ్ళు, ముదివేడు తదితర గ్రామాల్లో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.

షాజహాన్‌బాషాకు ఘనస్వాగతం

వాల్మీకిపురం, జూన్ 4: మదనపల్లె కూటమి ఎమ్మెల్యేగా విజయం సాధించిన షాజహాన్‌బాషాకు వాల్మీకిపురంలో ఘనస్వాగతం లభిం చింది. మంగళవారం కౌంటింగ్ అనంతరం గెలుపు డిక్లరేషన్‌తో మద నపల్లెకు బయలుదేరిన షాజహాన్‌బాషా కోసం వాల్మీకిపురం పట్టణం లో సాయంత్రం 7.45గంటల నుంచి కూటమి నాయకులు, కార్య కర్తలు, మైనార్టీలు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్దకు షాజహాన్‌బాషా చేరుకోగానే కరతాల ధ్వనులతో పూలమాలలు వేసి ఘనస్వాగతం పలుకుతూ జేజేలతో హోరెత్తించారు. ఈకార్యక్రమంలో పీలేరు టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్‌బాషా, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


ములకలచెరువులో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకుంటున్న జనసేన ఇన్‌చార్జి పోతుల సాయినాథ్


తంబళ్లపల్లెలో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు


నిమ్మనపల్లిలో సంబరాలు చేసుకొంటున్న టీడీపీ, జనసేన నాయకులు

నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపుపై సంబరాలు


తనూజా రెడ్డి కుటుంబీకులతో కలిసి విజయకేతనం తెలుపుతున్న మహిళలు

కలికిరి, జూన్ 4:పీలేరు నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి భారీ విజ యాన్ని చేజిక్కించుకోవడంతో మండలంలో టీడీపీ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలుతు న్నారు. రాయచోటి కౌంటింగ్ కేంద్రం నుంచి స్వస్థలం కలికిరి చేరుకోవలసి వుండగా దారి పొడవున్నా భారీగా పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. పదేళ్ళ తరువాత ఎన్నికల్లో కిశోర్ కుమార్ రెడ్డి విజయం సాధించడంతో మండలంలోని అన్ని గ్రామాల్లోనూ బాణసంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చి న వారితో గ్రామం కిటకిటలాడింది. పీలేరు, కేవీ పల్లె, కలికిరి, వాల్మీకిపురం మండలాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు కూడా నగరిపల్లె చేరుకుని సంబరాల్లో పాలుపంచుకు న్నారు. కిశోర్‌కుమార్ రెడ్డి సతీమణి తనూజా రెడ్డి, కుమార్తె డాక్టర్ వైష్ణవి, కోడలు డాక్టర్ షమా రెడ్డిలతో కలిసి విజయ సంకేతాలు తెలుపుతూ పరస్పరం అభినందించుకున్నారు.

వాల్మీకిపురంలో: వాల్మీకిపురం మండల వ్యాప్తంగా మంగళవారం టీడీపీ ఎమ్మెల్యేగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి గెలుపుపై టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక గాంధీ బస్టాండ్ వద్దకు భారీగా చేరుకున్న కార్యకర్తలు కేక్ కట్ చేసి కేరింతలు కొడుతూ నినాదాలతో హోరెత్తించారు. అలాగే బాణాసంచా కాల్చుతూ జరుపుకున్న సంబరాలు అం బరాన్నంటాయి. మండలంలోని గండబోయనపల్లె, చింతపర్తి, మంచూరు, తదితర గ్రామా ల్లో సైతం కూటమినాయకులు, కార్యకర్తలు కేక్‌లు కట్ చేసి విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈకార్యక్రమాలలో నాయకులు రాజేంద్రాచారి, కోసూరి చంద్రమౌళి, కువైట్ సయ్యద్‌బాషా, బొక్కసం బ్రదర్స్, టమోటా రామచంద్ర, పులి సత్యారెడ్డి, శేషాద్రి రెడ్డి, సర్పంచ్ మహిత, చాను, సాదిక్,ఫణి, విజయ్, ఖాదర్‌వల్లి, సైదు, జావీద్, తుంబూరి రమణ, సుధాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, మహ్మద్‌హుస్సేన్, మెకానిక్ చాను, అమీర్‌జాన్, గాంధీ పేట రెడ్డి, రామాంజులురెడ్డి, ఎస్‌ఎండీ యూసుఫ్, కూరగాయల జాఫర్, జంషీద్, షబ్బీర్ ఆలీఖాన్, జావీద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న నాయకులు

కిరణ్‌కుమార్ రెడ్డి శిబిరంలో నిరాశ

కాగా రాజంపేట పార్లమెంటు అభ్యర్థిగా బీజేపీ తరపున పోటీ చేసిన కిశోర్‌కుమార్ రెడ్డి సోదరుడు, మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ఓడిపోవడం ఆ పార్టీ శ్రేణులను తీవ్ర నిరాశకు గురిచేసింది. స్థానిక బీజేపీ కార్యాలయంలో ఎలాంటి సందడి లేకుండా ఓటమికి గల కారణాలను వెలికితీయడంలో ఆయన వర్గీయులు మల్లగుల్లాలు పడుతున్నారు.

టీడీపీ సంబరాలు

గుర్రంకొండ, జూన్ 4:అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా బస్టాండు, ప్రతి గ్రామంలో బాణసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. టీడీపీ అధికారం చేపట్టడం ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నెలకొల్పింది.

కలకడలో: సార్వత్రిక ఎన్నికలో కూటమి విజయం సాధించడంతో పార్టీ శ్రేణులు సంబ రాలు జరుపుకున్నారు. సుదీర్ఘ పాలన అనుభవం కలిగిన నారా చంద్రబాబునాయుడు సీఎంగా బాధ్యతలు చేపట్టనుండడం తమకు సంతోషంగా ఉందన్నారు. అలాగే పీలేరు ఎమ్మెల్యేగా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి విజయంతో సంబరాలు జరుపుకున్నారు.

నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి ఘనస్వాగతం

కలకడ, జూన్ 4:పీలేరు ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి కలకడ లో దారి పొడువున నాయకులు, కార్యకర్తలు పూల మాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భం గా ప్రతి ఒక్కరిని పేరు పేరున అప్యాయంతో పలకరించి పార్టీ విజయానికి కష్టపడి పని చేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను కట్ చేసి శాలువతో సన్మానం అందుకున్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లారపు రవిప్రకాశ్‌నాయుడు, బరకం శ్రీనివాసులరెడ్డి, తిరుపతినాయుడు, నాగరాజనాయుడు, లక్ష్మీప్రసన్న, చంద్రమోహన్, త్యాగరాజు, చంద్రప్పనాయుడు, పివినాయుడు పాల్గొన్నారు.


కిశోర్‌కుమార్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న వెంకటేశ్వరరావు, పార్టీ శ్రేణులు

పెద్దమండ్యంలో: సార్వత్రిక ఎన్నికలలో ఘన విజయం సాధించి పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని తంబళ్లపల్లి నియోజక వర్గం నాయకులు పూలమాలలు, దశ్శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్‌ఎం పర్వీన్‌తాజ్, పెద్దమండ్యం మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు సిద్దవరం ప్రసాద్, నాయ కులు రామాంజులునాయుడు, చంద్ర, కిట్టన్న నూరుబాషా తదితరులు ఉన్నారు. ,



రాకరాక వచ్చిన అవకాశం చేజార్చుకున్న నిసార్

మదనపల్లె, జూన్ 4: మదనపల్లె వైసీపీ అభ్యర్థి ఎస్.నిసార్ అమహ్మద్ ఓటమిని ఆపార్టీ నేతలు, కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారు. ఎన్నికలు వచ్చిన అయిదేళ్లకోసారి మైనార్టీల్లో మొదటిగా వినిపించేది ఆయన పేరే. ఇలా 2014 నుంచి 2024 వరకూ వైసీపీలో అభ్యర్థిగా ఆయన పేరే వినిపిస్తుండగా, తర్వాత అనూహ్యంగా తెరపైకి వేరే వ్యక్తులు బరిలోకి వస్తుండటం చూస్తుంటారు. నిజంగా ఇదే పెద్దిరెడ్డి రాజకీయమని చెబుతుంటారు. ఎమ్మెల్యేగా ఒకరికి ఒకసారి అవకాశం ఇస్తే..రెండోసారి వారికి కాకుండా మరొకరిని అంద లమెక్కిస్తుంటారు. ఇందులో భాగంగా మదనపల్లెలో 2014లో వైసీపీ నుంచి డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. 2019లో వైసీపీ నుంచి ఎం.నవాజ్‌బాషాకు టికెట్ ఇచ్చారు. ఆయనకు అయిదేళ్ల పదవీకాలానికి ఆరునెలలు గడువు ఉండగానే పవర్ కట్ చేశారు. ఈక్రమంలో ఎప్పుడూ ఎన్నికల వేళ తరచుగా వినిపించే పేరైన ఎస్.నిసార్ అహమ్మద్‌కు టికెట్ కేటాయించారు. చివరి వరకూ వైసీపీలో గతరెండు పర్యాయాలు ఆయన పేరే ప్రముఖంగా వినిపించినా..చివరకు 2024లో చోటు దక్కినా ఫలితం దక్కలేదు. అప్పట్లో పార్టీ గెలిచే అవకాశం ఉన్నా..ఆయన సీటు దక్కలేదు. మదనపల్లెలోనే కాదు..రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ఓడిపోయే సమయంలో టికెట్ ఇచ్చారని చెబుతున్నారు. పట్టణంలోని ముస్లిం సామాజిక వర్గంలోని పెద్ద కుటుంబమే కాదు..మంచి కుటుంబంగా పేరుంది. పంచాయతీ రాజ్ శాఖలో ఏఈగా పనిచేస్తూ వాలెంటరీ రిటైర్‌మెంట్ ఇచ్చిన నిసార్ అహమ్మద్..సౌమ్యునిగా, వివాద రహితునిగా పేరుంది. అదే గతరెండు ఎన్నికల్లోనూ ఆయన పేరు ప్రముఖంగా వినిపిస్తూ..సామాజిక వర్గసమీకరణలో భాగంగా వైసీపీ నుంచి టికెట్ దక్కింది. ఆయనకున్న నలుగురి సంతానంలో ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తె లు..వీరంతా వైద్యులే కావడం విశేషం. నియోజకవర్గంలోని 2.77లక్షల ఓటర్లు ఉండగా, సుమారు 2లక్షల మందికి రూ.2వేల చొప్పున రూ.40కోట్లు పంపిణీ చేసినట్లు అంచనా. ఇలా మొత్తం నిసార్ అమహ్మద్ గెలుపునకే రూ.50 కోట్ల నుంచి రూ.60కోట్లు ఖర్చు చేసినట్లు లెక్కలు చెబుతున్నారు. అయినా ఓడిపోవడం వెనుక ఉన్న రహస్యమే అంతుపట్టడం లేదు. ఈయనకు పోటీగా కుటమి అభ్యర్థులు ఆస్థాయిలో డబ్బులు పంపిణీ చేయలేదు. అయితే ఈయన వెనుక ఉన్న కోటరీనే కొంపముంచిందా? లేక ఆ ప్రచారమే ఓడించిందా? అనే దానిపై చర్చ జరుగుతోంది. నిసార్ గెలిస్తే..పెద్దిరెడ్డి కుటుంబంలో కీలుబొమ్మగా ఉంటారని, పవర్ అంతా మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి చేతిలో ఉం టుందనే ప్రచారాన్ని కూటమి అభ్యర్థులు బాగా ప్రచారంలోకి తీసుకెళ్లారు. ఈయన ఓటమికి అది కూడా కారణం అయివుండొచ్చనే చర్చ కూడా సాగుతోంది.

భక్తిశ్రద్ధలతో రౌద్రాల అంకాళమ్మ జాతర

పీలేరు టౌన్, జూన్ 4: పీలేరు గ్రామ దేవత అయిన రౌద్రాల అంకాళమ్మ జాతర మంగళవారం అత్యంత భక్తిశ్ర ద్ధలతో జరిగింది. ఐదు వారాల జాతరలో భాగంగా మంగళవారం రెండో వారం కావడంతో స్థానికులు పెద్దఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నా రు. జాతర సందర్భంగా మంగళవారం ఉదయాత్పూర్వమే అమ్మవారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించారు. జాతర సంద ర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు నాగయ్య, వెంకటరమణ, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

భారీ బందోబస్తుతో నిర్మానుష్యంగా గ్రామాలు


రైల్వేకోడూరులో మూతపడిన దుకాణాలు


నందలూరులో నిర్మానుష్యంగా మారిన వీధులు

రైల్వేకోడూరు, జూన్ 4: ఓట్ల లెక్కింపుతో రైల్వే కోడూరు నియోజకవర్గ కేంద్రం మంగళవారం నిర్మానుష్యంగా మారింది. సమస్యాత్మక గ్రామా ల్లో పికెట్లు, పార్టీ కార్యాలయాలకు కంచెలు వేసి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. టోల్‌గేట్, రైల్వేస్టేషన్ రూటు, తిరుపతి- కోడూరు, కడప-కోడూరు ప్రధానదారిలో బందోబస్తు ఏర్పాటు చేశా రు. డీఎస్పీ బాబూజీ, సీఐ టి. బాబు పర్యక్షించారు. ఓట్ల లెక్కింపు సజావుగా సాగడం, రైల్వే కోడూరులో ఎలాంటి గొడవలు లేకపోవడంతో పోలీ సులు ఊపిరి పీల్చుకున్నారు. వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేశారు.

నందలూరు: ఎన్నికల ఫలితాల సందర్భంగా మండల కేంద్రం మంగళవారం నిర్మానుష్యంగా మారింది. ఎస్‌ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్ ఆధ్వర్యంలో పోలీసులు దుకాణాలన్నింటినీ మూయించారు. దీంతో నిత్యావసర సరుకుల కోసం ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కొంతమంది రాజకీయ నాయకులను వారి ఇళ్లలోనే నిర్బంధం చేశారు. ప్రజలు ఎన్నికల ఫలితాలను చూస్తూ దాదాపు ఇళ్లలోనే ఉండిపోయారు.

రాజంపేట: కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజంపేటలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో రాజంపేటలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి.

పెరిగిన ఓటు శాతం.. వైసీపీకి గుణపాఠం

రైల్వేకోడూరు, జూన్ 4: గత ఎన్నికలతో పోల్చితే ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో ఓటు శాతం గణనీయంగా పెరిగింది. 2019లో జరిగిన ఎన్నికల్లో 1,82,665 ఓట్లు ఉండగా 1,37,3646 ఓట్లు పోలయ్యాయి. వైసీపీ ఎమ్మె ల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులుకు 78,312 ఓట్లు రాగా టీడీపీ అభ్యర్థి పంతగాని నరసిం హప్రసాద్‌కు 43,433 ఓట్లు వచ్చాయి. దీంతో వైసీపీకి 34,433 ఓట్లు ,జనసేనకు 9,964, కాంగ్రెస్‌కు 1333, బీజేపీ కి 1049 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం 2,04,466 ఓట్లు ఉండగా, 1,52,366 ఓట్లు పోలయ్యాయి. ఇందులో జన సేనకు 77,701 ఓట్లు రాగా వైసీపీకి 67,002 ఓ ట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 2,113 ఓట్లు వచ్చాయి. జనసేన పార్టీకి 10,699 ఓట్ల మెజా ర్టీ లభించింది. ఈ నేపథ్యంలో ప్రజలు కూటమికి అనుకూలంగా వైసీపీకి వ్యతిరేకంగా తీర్పు నిచ్చారు. రైల్వేకోడూరులో జనసేనకు మె జార్టీ తక్కువగా ఉన్నా సమష్టి కృషికి ఫలితం దక్కింది. ఈ ఎన్నికల్లో వైసీపీ డబ్బు ప్రభావం పెద్దగా కనిపించ లేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. కోడూరులో 5వ సారి గెలుస్తా మన్న ధీమాతో ఉన్న వైసీపీ అభ్యర్థి చివరకు ఓటమి పాలు కాక తప్ప లేదు.

ఐదేళ్ల శ్రమకు ఫలితం దక్కింది

రైల్వేకోడూరు, జూన్ 4: ఐదేళ్ల శ్రమకు ఫలితం దక్కిందని టీడీపీ రాష్ట్ర సాం స్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్ తెలిపారు. మంగళ వారం రైల్వేకోడూరులోని తన నివాసం లో ఆయన సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదేళ్ల పాటు ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టిన వైఎస్ జగన్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. ప్రజల మార్పు లో భాగంగా టీడీపీ, బీజేపీ, జనసేన అభ్యర్థులు విజయం సాధించారన్నారు. కలలో కూడా ఊహించని విధంగా రాష్టంలో మంచి ఫలితం వచ్చిందన్నారు. వైసీపీ హయాంలో ప్రజలు నరకం చవి చూశారన్నారు.

'అరెస్టులతో విజయాన్ని ఆపలేరు '

చిట్వేలి, జూన్ 4 : అరెస్టులతో విజ యాన్ని ఆపలేరని మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు కాకర్ల సుబ్బరా యుడు అన్నారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయిదేళ్ళ వైసీపీ పాలనకు ప్రజలు చర మ గీతం పాడారన్నారు. కూటమి విజయాన్ని ఎవరూ ఆపలేక పోయారన్నారు.

తంబళ్లపల్లె నియోజకవర్గంలో భిన్న పరిస్థితి

- 10 రౌండ్లలో వైసీపీ...ఎనిమిది రౌండ్లలో టీడీపీ అధిక్యం
- వైసీపీకి 10,103 ఓట్లు మెజార్టీ
- గతంలో కంటే 36,835 తగ్గిన వైనం

ములకలచెరువు, జూన్ 4: తంబళ్లపల్లె నియోజకవర్గంలో భిన్న పరిస్థితి నెలకొంది. రాష్ట్ర మంతా టీడీపీ గాలి వీస్తే ఇక్కడ మాత్రం వైసీపీ విజయం సాధించింది. జిల్లా కేంద్రమైన రాయచోటిలో మంగళవారం జరిగిన తంబళ్లపల్లె నియోజకవర్గ పరిధిలో మొత్తం 18 రౌండ్లలో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. అందులో 10 రౌండ్లలో వైసీపీ, ఎనిమిది రౌండ్లలో టీడీపీ అధిక్యం సాధించింది. తంబళ్లపల్లె నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనా థరెడ్డి సమీప ప్రత్యర్థి అయిన టీడీపీ అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డిపై 10,103 ఓట్లతో గెలుపొందినట్లు రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర ప్రకటించారు. 2019 ఎన్నికలతో పోలిస్తే వైసీపీ అభ్యర్థి ద్వారకనాధరెడ్డికి 36,835 మెజార్టీ తగ్గింది. ఓట్లు లెక్కింపులో మొద టి రౌండ్‌లో టీడీపీ అభ్యర్థికి 5276 ఓట్లు రాగా వైసీపీకి 5140 ఓట్లు, రెండవ రౌండ్‌లో టీడీపీకి 5426, వైసీపీకి 5098, మూడవ రౌండ్‌లో టీడీపీకి 6564, వైసీపీకి 5284, నాల్గవ రౌండ్‌లో టీడీపీకి 4549, వైసీపీకి 4546, ఐదవ రౌండ్‌లో టీడీపీకి 4270, వైసీపీకి 5435, ఆరవ రౌండ్‌లో టీడీపీకి 3646, వైసీపీకి 6307, ఏడవ రౌండ్‌లో టీడీపీకి 2485, వైసీపీకి 6595, ఎనిమిదోవ రౌండ్‌లో టీడీపీకి 3817, వైసీపీకి 6453, తొమ్మిదోవ రౌండ్‌లో టీడీపీకి 4980, వైసీపీకి 5777, పదో రౌండ్‌లో టీడీపీకి 6645, వైసీపీకి 4966, 11వ రౌండ్‌లో టీడీపీకి 4771, వైసీపీకి 5471, 12వరౌండ్‌లో టీడీపీకి 4008, వైసీపీకి 4702, 13వ రౌండ్‌లో టీడీపీకి 6060, వైసీపీకి 4822, 14వ రౌండ్‌లో టీడీపీకి 5157, వైసీపీకి 5647, 15వ రౌండ్‌లో టీడీపీకి 5556, వైసీపీకి 5818, 16వ రౌండ్‌లో టీడీపీకి 4267, వైసీపీకి 5927, 17వ రౌండ్‌లో టీడీపీకి 4640, వైసీపీకి 4439, 18వ రౌండ్‌లో టీడీపీకి 830, వైసీపీకి 789 ఓట్లు వచ్చాయి. అలాగే పోస్టల్ బ్యాలెట్‌లో టీడీపీకి 1086, వైసీపీకి 720, కాంగ్రెస్‌కు 26, ఇతరులకు 13, నోటాకు 11 ఓట్లు రాగా చెల్లని ఓట్లు 26 వచ్చాయి. మొత్తం టీడీపీ అభ్యర్థికి 84,033 ఓట్లు, వైసీపీ అభ్యర్థికి 94,136 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 3444, ఇతరులకు 3869, నోటాకు 2384 ఓట్లు వచ్చాయి. గత నెల 13వతేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో తంబళ్లపల్లె నియోజకవర్గంలోని 236 పోలింగ్ కేంద్రాల్లో 2,24,802 ఓట్లకు గానూ1,86,798 ఓట్లు పోలయ్యాయి.

తంబళ్లపల్లెలో కూటమి అభ్యర్థి ఓటమికి కారణాలెన్నో..?

మదనపల్లె, జూన్ 4: తంబళ్లపల్లె కూటమి అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి ఓటమికి కారణాలు ఎన్నో..? రాజకీయాల్లో కొత్తగా ప్రవేశించిన దాసరిపల్లె జయచంద్రారెడ్డి . రాష్ట్రవ్యాప్తంగా కూటమి సునామీ సృష్టించగా, తంబళ్లపల్లెలో మాత్రం విజయం సాధించ లేకపోయారు. తాలిబన్ రాజ్యంగా పేరుగాంచిన తంబళ్లపల్లెలో వైసీపీకి, ముఖ్యంగా సిట్టింగ్ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. వైసీపీ అరాచకాలను ఎదురించిన ప్రతిపక్షంపై దాడులు, ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలు, నిలదీసిన వారిపై అక్రమ కేసులు బనాయించారు. ప్రాజెక్టుల పరిశీలన నిమిత్తం జిల్లాకు వచ్చిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుపైనే గతేడాది ఆగస్టు 4వతేదీన దాడులు చేసిన విషయం తెలిసిందే. నియోజకవర్గంలో పెద్దఎత్తున భూకబ్జాలు, ప్రకృతి సంపద దోపిడీతో ప్రజలు విసిగిపోయారు. అయితే వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కూటమి అభ్యర్థి వైఫల్యం చెందారు. కొత్తగా రాజకీయాల్లోకి ప్రవేశించిన జయచంద్రారెడ్డి..ఆస్థాయిలో ప్రజల్లోకి వెళ్లలేకపోయారు. పైగా చివరి వరకూ టికెట్ మారుస్తారనే ప్రచారం, టికెట్ కేటాయింపులో గందరగోళం, బీ-ఫారం ఆలస్యంగా చేతికందడం, పార్టీ నాయకులు, కార్య కర్తలను పూర్తి స్థాయిలో కలవలేక పోవడమే కాదు..అసంతృప్తి నేతలను కలుపుకుని ముందుకెళ్లలేకపోయినట్లు చెబుతున్నారు. అలాగే టీడీపీ నేతలు, శ్రేణులు గ్రూపులుగా విడిపోవడం, టికెట్ దక్కక దూరంగా ఉంటున్న మాజీ ఎమ్మెల్యే జి.శంకర్, మాజీ ఎమ్మెల్యే ఎ.వి.లక్ష్మీదేవమ్మలు కూడా సహకరించలేదనే అపవాదు లేకపోలేదు. వీరితోపాటు కూట మి టికెట్‌కు విశ్వప్రయత్నాలు చేసిన కొండా నరేంద్ర లాంటి బలమైన నేతలను జయచం ద్రారెడ్డి కనీసం కలసి పనిచేద్దామని అడగలేదని పార్టీశ్రేణులు చెబుతున్నారు. కర్ణుడి చావునకు సవాలక్ష కారణాలు అన్నట్లు..తంబళ్లపల్లె కూటమి అభ్యర్థి ఓటమికి కూడా దాదాపు అవే కారణాలుగా చెబుతున్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకత, కూటమికి ఉన్న సానుకూలతను ఆయన ఓట్ల రూపంలో మలుచుకోలేక పోయారు. పోలింగ్ రోజున చాలా కేంద్రాల్లో ఏజెంట్లు కూడా లేని పరిస్థితి నెలకొంది. మరోవైపు జయచంద్రారెడ్డికి అనుకూలంగా ఉన్న కొందరు పార్టీనేతలు కూడా ఓటర్లకు సకాలంలో డబ్బులు చేర్చలేదని, అది కూడా ఓటమికి కారణంగా చెబుతున్నారు.